ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 21-12- 2024 | సంపుటి: 15 , సంచిక: 262, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## ఫార్ములా-ఈ స్కాం

# 600 కోట్లు

## కేసీఆర్, కేటీఆర్‌ను శిక్షించాలంటే దేశ చట్టాలన్నీ చదవాలి



### ధరణితో వేలాది ఎకరాలు బదిలీ చేశారు
### ధరణి అంతా కేటీఆర్ మిత్రుడు శ్రీధర్‌రాజుకే
### కిషన్‌రెడ్డి ఊర్లో భూదాన్ భూములకూ పట్టా
### లొసుగులు తెలిశాయనే సభ నుంచి పరారీ
### అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్, డిసెంబరు 19 (ప్రజాకలం ప్రతినిధి): గత కేసీఆర్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చింది ప్రజల భూ సమస్యలు తీర్చడం కోసం కాదని, వేలాది ఎకరాలను కబ్జా చేసేందుకని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ధరణి పేరుతో కేసీఆర్, కేటీఆర్ రాష్ట్రంలోని రైతుల సమాచారాన్నంతా విదేశీయులకు అమ్ముకున్నారని తెలిపారు. ఒడిసా ప్రభుత్వంలో క్రిమినల్ కేసులు నమోదై, జైలు జీవితం గడిపిన ఆర్థిక నేరగాళ్లకు ధరణి బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు. దీంతో ఎవరి భూమినైనా ఎవరి పేరుపైనైనా బదలాయించే అధికారం వారికి లభించిందని అన్నారు. ఇందులో కేటీఆర్ మిత్రుడు గాదె శ్రీధర్‌రాజుదే కీలకపాత్ర అని చెప్పారు. తండ్రీకొడుకులు నేరగాళ్లని, వారు చేసిన నేరాలకు శిక్షించాలంటే.. దేశంలో ఉన్న చట్టాలన్నీ అధ్యయనం చేయాలని అన్నారు. శుక్రవారం శాసనసభలో భూ భారతి బిల్లును ప్రవేశపెట్టిన తర్వాత ధరణి గురించి ముఖ్యమంత్రి సుదీర్ఘంగా మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ల పాత్ర గురించి వివరించారు. "తన మేధస్సునంతా రంగరించి ఎంతో శ్రమించి ధరణిని ప్రవేశపెట్టానని 80 వేల పుస్తకాలు చదివిన మేధావి, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అనేవారు. ఆయన మాటలు, ఆత్మవిశ్వాసం చూసి ఎంపీగా ఉన్నప్పుడు నాక్కూడా

తరువాయి 2వ పేజీలో...

## 30 వరకు కేటీఆర్‌ను
# అరెస్ట్ చేయొద్దు

### ఫార్ములా-ఈ రేసు కేసులో హైకోర్టు ఆదేశం
### క్వాష్ పిటిషన్‌పై విచారణ 27కు వాయిదా

హైదరాబాద్, డిసెంబరు 19 (ప్రజాకలం ప్రతినిధి): ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో ఏ1గా ఉన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. కేటీఆర్‌ను ఈ నెల 30 వరకు అరెస్ట్ చేయరాదంది. కేసును యథావిధిగా దర్యాప్తు చేసుకోవచ్చంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. కౌంటర్ దాఖలు చేయాలంటూ ఏసీబీకి, మునిసిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.దాన కిశోర్‌కు నోటీసులు ఇచ్చింది. తదుపరి విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. తమది రెగ్యులర్ బెంచ్ కానందున.. రెగ్యులర్ రోస్టర్ కలిగిన ధర్మాసనం ఎదుట లిస్ట్ చేయాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీచేసింది. ప్రజాప్రతినిధుల క్రిమినల్ కేసుల విచారణ రోస్టర్ కలిగిన జస్టిస్ కె.లక్ష్మణ్ సెలవులో ఉండడంతో ఈ పిటిషన్ జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం ఎదుట శుక్రవారం విచారణకు వచ్చింది. క్వాష్ పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని ఉదయం 10.30 గంటలకు కేటీఆర్ తరపు న్యాయవాదులు ప్రభాకర్‌రావు, గండ్ర మోహన్‌రావు కోరారు. లంచ్ మోషన్ రూపంలో అత్యవసర విచారణకు ధర్మాసనం అనుమతించింది. మధ్యాహ్నం 3.30 గంటలకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం కేటీఆర్ తరపున వాదనలు ప్రారంభించారు.




తరువాయి 2వ పేజీలో...

## అప్పులపై రాష్ట్రాలకు కేంద్రం స్వేచ్ఛనివ్వాలి

- మూలధన వ్యయంలో రాష్ట్రాలకు ఏటా రూ.2.5 లక్షల కోట్లు ఇవ్వాలి
- జైసల్మేర్‌లో జరిగిన కేంద్ర ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి


హైదరాబాద్, డిసెంబరు 20: అప్పులు తీసుకునే విషయంలో రాష్ట్రాలకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని, షరతులు, ఆంక్షలను తొలగించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్తు శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన శుక్రవారం రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో జరిగిన కేంద్ర బడ్జెట్ ముందస్తు సమావేశం(ప్రీ బడ్జెట్)లో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ అభివృద్ధి లక్ష్యాలను సాధించాలంటే అప్పులు తీసుకోవడంలో రాష్ట్రాలకు స్వేచ్ఛ, ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాలని భట్టి అన్నారు. రాష్ట్రాల అప్పులపై ఆంక్షలు, షరతులను తొలగించాలని, అప్పుడే అవి ఆర్థిక పరిపుష్టిని సాధిస్తాయన్నారు. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, దేశీయ ఆర్థిక మందగమనం వంటి పరిస్థితుల్లో మూలధన



వ్యయం విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దృష్ట్యా... మూలధన వ్యయం కింద రాష్ట్రాలకు ప్రత్యేక సహాయంగా ఏటా రూ.2.5 లక్షల కోట్లను విడుదల చేయాలని కోరారు. రాష్ట్రానికి జనాభా ఆధారంగా సీఎసఎసల నిధులను కేటాయించాలని, ఎలాంటి వివక్ష లేకుండా వెంటనే నిధులను విడుదల చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని సెక్షన్ 94(2) ప్రకారం.. వెనుకబడిన జిల్లాల అభివృద్ధి నిధి కింద రాష్ట్రానికి రావాల్సిన రూ.1800 కోట్లను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ పథకాన్ని మరో ఐదేళ్ల పాటు కొనసాగించాలని కోరారు. దేశ పన్నుల వ్యవస్థను సరళీకృతం చేయాలని, ముఖ్యంగా ఆదాయ పన్నులో సంస్కరణలు చేపట్టాలని అన్నారు. జీఎసటీ, ఐటీ రిటర్నుల దాఖలు ప్రక్రియను సులభతరం చేయాలని, పారిశ్రామిక శిక్షణ సంస్థల(ఐటీఐ) ద్వారా కృత్రిమ మేధ(ఏఐ), ఎలక్ట్రానిక్స్ వంటి ఆధునిక కోర్సులను అందిస్తూ, యువతలో నైపుణ్యాన్ని పెంచాలని అన్నారు. గిగ్ వర్కర్ల సామాజిక భద్రతకు జాతీయ స్థాయి విధానాన్ని తీసుకురావాలన్నారు.

## మసీదు-మందిరాల
# రగడ వద్దు

### ఆర్ఎస్ఎస్ చీఫ్ భగవత్ వ్యాఖ్యలు



పుణే, డిసెంబరు 20: 'సామరస్యంతో కూడిన సమ్మిళిత సమాజమే ముద్దు. మసీదు-ఆలయాల రగడ వద్దు' అని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఆలయాలు, మసీదుల వ్యవహారంపై జరుగుతున్న వివాదాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అయితే.. ఏ వివాదాన్నీ నేరుగా ఆయన ప్రస్తావించలేదు. 'అయోధ్యలో రామమందిర నిర్మాణం తర్వాత.. పలు ప్రాంతాల్లో కొందరు ఇలాంటి వివాదాలనే తెరమీదికి తెస్తూ.. హిందువులకు నాయకులుగా ఎదగాలని భావిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలోని పుణెలో జరిగిన ఓ కార్యక్రమంలో 'భారత్ విశ్వగురు' అనే అంశంపై భగవత్ ప్రసంగించారు. సమ్మిత సమాజం దేశానికి అవసరమని పేర్కొన్నారు. 'దేశం సామరస్యంతో కలిసి జీవించగలదని ఈ ప్రపంచానికి చూపించాల్సిన అవసరం ఉంది. రామకృష్ణ మఠంలో క్రిస్మసను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. హిందువులుగా ఇలాంటివి మనకే సాధ్యం. చాలా కాలంగా ఈ దేశ ప్రజలు సామరస్యంగా జీవిస్తున్నారు. ఈ సామరస్యాన్ని ప్రపంచానికి చూపేందుకు.. మనం ఒక నమూనాగా మారాల్సి ఉంది' అని వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం తర్వాత చాలా మంది కొత్త కొత్త ప్రదేశాల్లో ఇలాంటి అంశాలనే తెరమీదికి తెస్తున్నారని, కానీ.. ఇది ఆమోదయోగ్యం కాదని తెలిపారు. 'ఎవరు మైనారిటీ.. ఎవరు మెజారిటీ? ఇక్కడ ప్రతి ఒక్కరూ సమానులే. ఎవరి విశ్వాసాలను వారు అనుసరించవచ్చు' అని భగవత్ అన్నారు. భగవత్ వ్యాఖ్యలపై అఖిలేశ్ యాదవ్ మండిపడ్డారు. పెట్టాల్సిన చిచ్చు పెట్టి.. ఇప్పుడు ఏమీ తెలియనట్టు ముచ్చట్లు చెబుతున్నారని, ఇకపై తవ్వకాలు వద్దని పిలుపునిస్తున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## కాళేశ్వరం డిజైన్లకు సీడబ్ల్యూసీ ఆమోదం లేదు

### పరీక్షలు చేయకుండానే బ్యారేజీ నిర్మాణం
### కాళేశ్వరం కమిషన్ ఎదుట వెదిరె శ్రీరామ్
### అఫిడవిట్ దాఖలు చేసే విధానం ఇదేనా?
### కోదండరామ్‌కు కమిషన్ చురకలు



హైదరాబాద్, డిసెంబరు 20: కాళేశ్వరం ఎత్తిపోతల పథకం డిజైన్లకు కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) ఆమోదం లేదని కేంద్ర జలశక్తి శాఖ సలహాదారుడు వెదిరె శ్రీరామ్ స్పష్టం చేశారు. ఏ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలన్నా తొలుత సరైన ఇన్వెస్టిగేషన్లు జరగాలని, ఆ ఫలితాల ఆధారంగా డిజైన్లు/డ్రాయింగ్‌లు పూర్తయ్యాక నిర్మాణం జరగాల్సి ఉంటుందని తెలిపారు. కానీ, కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో ఇవేమీ జరగలేదని గుర్తు చేశారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట శుక్రవారం ఆయన మరోసారి విచారణకు హాజరయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం కేంద్ర జల వనరుల సంఘాని(సీడబ్ల్యూసీ)కి సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్(సీడీవో) రాసిన లేఖను సాక్ష్యంగా గతంలో వెదిరె శ్రీరామ్ సమర్పించగా... ఆ లేఖలో వ్యత్యాసాలు ఉన్నట్లు కమిషన్ గుర్తు చేసింది. ఏ అధికారంతో అధికారిక పత్రాలను సంపాదించారని ప్రశ్నించగా... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాల్లో భాగంగా సంపాదించానని, అవన్నీ పబ్లిక్ డాక్యుమెంట్లేనని ఆయన చెప్పారు. డిజైన్లకు అవరమైన వివరాలను అప్పటి ప్రభుత్వం సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో)కు ఇవ్వలేదని, సరైన వివరాలు లేకుండా డిజైన్లు రూపొందించారని ఆరోపించారు.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్




## అసహనంతోనే బీజేపీ
# ఎంపీలపై దాడులు

- కాంగ్రెస్‌పై కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపణ
- తోపులాటలో గాయపడిన బీజేపీ ఎంపీలకు పరామర్శ



న్యూఢిల్లీ, డిసెంబరు 20: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్‌ను తీవ్రంగా అవమానించిన కాంగ్రెస్, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. వివిధ రాష్ట్రాల ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలలో వరుసగా ఓటములు ఎదురవడంతో కాంగ్రెస్ నాయకుల్లో అసహనం పెరిగిపోయిందన్నారు. శుక్రవారం పార్లమెంటులో జరిగిన తోపులాటలో గాయపడి రామ్‌మనోహర్ లోహియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎంపీలు చంద్రప్రతాప్ సారంగి, ముఖేష్ రాజ్‌పుత్‌ను కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీ కె.లక్ష్మణ్‌తో కలిసి కిషన్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. పార్లమెంటు ఆవరణలో జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరమని కిషన్‌రెడ్డి చెప్పారు. ఘటనకు బాధ్యత వహిస్తూ ఎంపీలకు, దేశ ప్రజలకు రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో అంబేడ్కర్‌ను అవమానించి, కేంద్ర మంత్రివర్గం నుంచి అవమానకరరీతిలో బయటకు పంపించిందంటూ ఆయన కాంగ్రెసపై ఆరోపణలు చేశారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం అంబేడ్కర్ ఆలోచనలను సాకారం చేసే దిశగా కృషి చేస్తోందన్నారు. రాహుల్ గాంధీ వైఖరిని ఖండిస్తూ పార్లమెంట్ ముందున్న గాంధీ, అంబేడ్కర్ విగ్రహాల వద్ద శుక్రవారం రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, కె.లక్ష్మణ్, గొడం నగేష్ ప్లకార్డులతో నిరసన తెలిపారు.

## ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌పై పునరాలోచన చేస్తాం

### కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ

చౌటుప్పల్ టౌన్, డిసెంబరు 20: జాతీయ రహదారి 65కి ఉత్తర భాగంలోని ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌పై పునరాలోచన చేస్తామని కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు శుక్రవారం ?ఢిల్లీలో గడ్కరీని కలిసి వినతిపత్రం అందజేశారు. అలైన్‌మెంట్ మార్చాలని రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు చేసిన సిఫారసు లేఖలను కేంద్రమంత్రికి సమర్పించారు. ఓఆర్ఆర్‌కు 40 కిలోమీటర్ల దూరంలో నిర్మించాల్సిన ట్రిపుల్ ఆర్‌ను రెండు, మూడు పరిశ్రమల యజమానుల ఒత్తిడి మేరకు 28 కిలోమీటర్లకు కుదించారని, దీంతో చౌటుప్పల్, భువనగిరి, గజ్వేల్ మునిసిపాలిటీలను రెండుగా విడిపోతున్నాయని నిర్వాసితులు తెలిపారు. రూ.కోట్ల విలువైన ఆస్తులను కోల్పోవాల్సి వస్తుందని పలు కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని వాపోయారు. భూ నిర్వాసితుల ఆవేదన తనకు అర్థమైందని, న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తానని గడ్కరీ హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌లకూ నిర్వాసితులు వినతిపత్రాలు అందజేశారు.

# ఫార్ములా-ఈ స్కాం 600 కోట్లు

మొదటి పేజీ తరువాయి...

నిజమేనేమో అనిపించింది. భూ సమస్యలను పరిష్కరించేందుకు కొత్త విధానం ఉపకరిస్తుందేమో అనిపించింది. అధికారంలోకి వచ్చాక ధరణిని అధ్యయనం చేస్తుంటే అసలు లోగుట్టంతా బయటపడింది" అని రేవంత్ అన్నారు. ధరణి పోర్టల్ కేసీఆర్ సొంతంగా కనిపెట్టింది కాదని, 2010లోనే ఒడిసాలో ఈ-ధరణి పేరుతో 'ఐఎల్ అండ్ ఎఫ్ఎస్' కంపెనీకి అప్పగించారని సీఎం రేవంత్ తెలిపారు. అనుభవం, నైపుణ్యం లేని సంస్థకు ఒడిసా ప్రభుత్వం ఈ-ధరణి పోర్టల్‌ను ఇవ్వడాన్ని 2014లో కాగ్ తప్పుబట్టిందని పేర్కొన్నారు. అక్కడ దీనిని ప్రవేశపెట్టిన తర్వాత భూ సమస్యలు మరింతగా పెరిగాయని కాగ్ చెప్పినట్లు వెల్లడించారు. "2018లో ఐఎల్ అండ్ ఎఫ్ఎసతోపాటు కేటీఆర్ మిత్రుడు గాదె శ్రీధర్‌కు చెందిన ఈ-సెంట్రిక్, విసెన్ ఇన్ఫోటెక్ సంయుక్తంగా ధరణి కాంట్రాక్టు సాధించుకున్నాయి. భూ రిజిస్ట్రేషన్లకు సంబంధించి అన్ని రకాల బాధ్యతలు ఆ కంపెనీకి అప్పగించారు. ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కంపెనీపై గతంలోనే క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. కంపెనీ యజమానులు రమేశ్, హరి, రాంచంద్ రూ.వేల కోట్ల కుంభకోణంలో జైలుకు వెళ్లివచ్చారు. అలాంటి నేర నేపథ్యం ఉన్న కంపెనీలను టెండర్లలోనే అనుమతించకూడదు. అయినా కేసీఆర్ వారికే కట్టబెట్టారు. ధరణి కాంట్రాక్టును దక్కించుకున్నాక ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కంపెనీ టెరాసిస్ టెక్నాలజీసగా పేరు మార్చుకుంది. ఇందులో 99 శాతం షేర్లు ఫిలిప్పైన్స్ దేశానికి చెందిన ఫాల్కన్ ఎస్‌జీ అనే సంస్థ 2021లో రెండు దఫాలుగా కొనుగోలు చేసింది. మిగిలిన ఒక్క శాతం వాటా మాత్రం కేటీఆర్ మిత్రుడు గాదె శ్రీధర్‌రాజు కొనుగోలు చేశారు. ఆ ఒక్క శాతం షేర్‌తో శ్రీధర్‌రాజు టెరాసిసకు సీఈవోగా అవతారం ఎత్తారు" అని సీఎం వివరించారు.

**కంపెనీ మూలాలు కేమాన్స్ ఐలాండ్‌లో..**

మళ్లీ ఫాల్కన్ ఎస్‌జీ (ఫిలిప్పైన్స్) సంస్థలోని 100 శాతం షేర్లను సింగపూర్‌కు చెందిన ఫాల్కన్ ఇన్వెస్టమెంట్స్ అనే మరో సంస్థ కొనుగోలు చేసిందని రేవంత్ తెలిపారు. ఆ తర్వాత ఈ సింగపూర్‌కు చెందిన కంపెనీలో 100 శాతం వాటాను ఐదు కంపెనీలు కొనుగోలు చేశాయన్నారు. ఇందులో స్పారో ఇన్వెస్టమెంట్స్, జీడబ్ల్యూ స్కై, హిల్ బ్రూక్స్ ఇన్వెస్టమెంట్స్, పారాడిగ్మే ఇన్నొవేషన్స్, క్వాంటెలా ఐఎన్‌సీ, ఫాల్కన్ ఇన్వెస్టమెంట్స్ (సింగపూర్) ఉన్నాయని వివరించారు. మళ్లీ ఇందులో స్పారో ఇన్వెస్టమెంట్స్ అనే సంస్థలో 100 శాతం వాటాలను గేట్‌వే ఫండ్-2 అనేక కంపెనీ చేతుల్లోకి వెళ్లాయన్నారు. ఆ కంపెనీ మూలాలు.. పన్ను ఎగవేతలకు, ఆర్థిక నేరాలకు స్వర్గధామంగా పేరుగాంచిన కేమాన్స్ ఐలాండ్ అనే దీవిలో ఉన్నాయని పేర్కొన్నారు. "ఐదింటిలో మరో కంపెనీ అయిన హిల్ బ్రూక్స్ ఇన్వెస్టమెంట్స్ మూలాలు కూడా పన్ను ఎగవేత, ఆర్థిక నేరాలకు స్వర్గధామంగా భావించే బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్‌లో ఉన్నాయి. ధరణి పోర్టల్ నిర్వహిస్తున్న వారిలో ఎవరూ ఈ దేశానికి చెందిన వ్యక్తులు కాదు. అలాంటి వ్యక్తుల చేతుల్లోకి తెలంగాణ రైతుల భూముల వివరాలు పెట్టారు. రెవెన్యూ శాఖ, భూ యజమానికి మధ్య ఉండాల్సిన డేటాను డిజిటల్ పోర్టల్ నెపంతో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టారు. ఇతర దేశాల్లో ఆర్థిక నేరాల్లో ఇరుక్కుపోయిన సంస్థలకు అప్పగించారు. పౌరుల ఆధార్ సమాచారాన్ని అడగటాన్నే సుప్రీంకోర్టు తీవ్రమైన నేరంగా పరిగణిస్తుంది. అలాంటిది రైతులు, వారి భూములకు సంబంధించిన సమాచారాన్నంతా విదేశీయులకు అప్పగించారు. ఇది చాలా తీవ్రమైన నేరం. ప్రజలకు ద్రోహం చేసి సమస్త సమాచారాన్ని విదేశీ కంపెనీలకు అప్పగించారంటే.. దీనిపై ఎలాంటి విచారణ చేయాలో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి" ముఖ్యమంత్రి అన్నారు.

**సీసీఎల్ఏలో ఉండాల్సిన కార్యాలయం విదేశాల్లో**

ధరణి బాధ్యతలు అప్పగించే సమయంలో ప్రైవేటు సంస్థకు ప్రత్యేక నిబంధన పెట్టారని సీఎం తెలిపారు. భూ సంబంధిత కార్యకలాపాలన్నీ సీసీఎల్ఏ లేదా ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండి నిర్వహించాలని, కానీ.. విదేశీ సంస్థ తన కార్యాలయాలను విజయవాడ, బెంగళూరు, గుర్గావ్‌తోపాటు ఈశాన్య రాష్ట్రాల్లో పెట్టిందని వెల్లడించారు. ఇది నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని గత ప్రభుత్వానికి తెలిసినా కిమ్మనలేదని ఆరోపించారు. "అగ్రిమెంట్ ప్రకారం కంపెనీ పేరు, యజమానిని మార్చాలంటే ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. ఇవేమీ తీసుకోకుండా అనేక కంపెనీలు చేతులు మారాయి. విదేశీ కంపెనీకి ప్రభుత్వం నగదును ఆర్బీఐ అనుమతి లేకుండా పౌండ్ల రూపంలో చెల్లించింది. నిబంధనలు ఉల్లంఘించారంటూ ఆర్బీఐ రూ.8 కోట్లు జరిమానా విధించింది. అడుగడుగునా ఉల్లంఘనలు జరిగినా ప్రభుత్వం పట్టించుకోలేదు. యువరాజు (కేటీఆర్) వెనక ఉండి అంతా తన మిత్రుడితో నడిపించాడు. ఎంసీహెచ్ఆర్డీలో అద్భుతమైన సాంకేతికత ఉంది, జాతీయస్థాయిలో ఎన్ఐసీ ఉంది. అత్యంత కీలకమైన ధరణిని రాష్ట్ర, జాతీయ సంస్థలకు అప్పగించకుండా విదేశీ కంపెనీలకు అప్పగించారు. ఈ లోపాలను మేం గుర్తించి ?ధరణి బాధ్యతలను నేషనల్ ఇన్ఫర్మటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ)కి అప్పగించాం. అయినా తన గుప్పిట్లో ఉన్న సమాచారాన్ని ఎన్ఐసీకి ఇచ్చేందుకు యువరాజు మిత్రుడు ఇప్పటికీ సిద్ధంగా లేడు. రాష్ట్రంలోని రైతులందరి సమాచారాన్ని మార్చే, ధ్వంసం చేసే అధికారం యువరాజు మిత్రుడి వద్ద ఉంది. ధరణిలో ఎన్నో ఎకరాల భూదాన్ భూములు, ప్రైవేటు భూముల యజమానుల పేర్లు మారాయి. రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల్లో వేల ఎకరాల భూములను బదిలీ చేశారు. ధరణిలో పగలు జరగాల్సిన రిజిస్ట్రేషన్‌లు అర్ధరాత్రి కూడా జరిగాయి. కిషన్‌రెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నప్పుడే ఆయన స్వగ్రామం తిమ్మాపూర్‌లో 100 ఎకరాల భూదాన్ భూములనూ ధరణిలో మార్చి ప్రైవేటుకు రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా నాకు చెప్పడంతో విచారణ జరిపించి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయించాను. కేంద్రమంత్రికే ఇలాంటి పరిస్థితి నేను నమ్మలేకపోయాను" అని ముఖ్యమంత్రి తెలిపారు. ఇలా ధరణి పేరుతో గత ప్రభుత్వం చేసిన బండారమంతా బయటపడుతుందనే ఇవాళ చర్చ జరగకుండా ప్రయత్నించి బయటికి వెళ్లిపోయారన్నారు.

**కేటీఆర్‌తో చీకటి ఒప్పందం జరిగిందన్నాడు..**

ఫార్ములా-ఈ రేస్‌కు చెందిన వ్యక్తితో తన ఫొటోలను చూపిస్తున్నారని సీఎం రేవంత్ తెలిపారు. తాను ఇంటి వద్ద, సచివాలయంలో రోజూ వందల మందిని కలుస్తానని చెప్పారు. అపాయింట్‌మెంట్ అడిగితే తానే ఇచ్చానన్నారు. "రూ.600 కోట్లకు కేటీఆర్‌తో చీకటి ఒప్పందం కుదిరిందని, మీరు ఊ.. అంటే మిగతా సొమ్ము వచ్చేస్తుందని అతడు చెప్పాడు. ఆయన చెప్పాకే వ్యవహారం ఏంటనేది అధికారులతో తెలుసుకున్నా. ముందు అనుకున్నట్టుగా ఇది రూ.55 కోట్ల కుంభకోణం కాదు.. రూ.600 కోట్ల కుంభకోణం. నేను తెలుసుకున్నాను కాబట్టే దీనిని ఆపగలిగా. లేకుంటే ఈ సొమ్మంతా పోయేది. ఏసీబీ విచారణ నడుస్తున్నందున ఇంతకంటే ఎక్కువ చెప్పలేను. 2023 డిసెంబరు నుంచి 2024 డిసెంబరు వరకు జరిగిన అన్ని వివరాలను త్వరలో ప్రజలకు అందిస్తా. ఫార్ములా ఈ రేస్‌కు సంబంధించి ఎప్పుడు పిలిచినా ఎక్కడికైనా వెళ్తా.. అసెంబ్లీలో కష్టం అనిపిస్తే బీఆర్ఎస్ పార్టీ ఆఫీసుకు వెళ్లి వివరించేందుకూ నేను సిద్ధం. డ్రగ్స్‌తో పట్టుబడితే.. దీపావళికి ఇంట్లో పార్టీ చేసుకోవద్దా అని కేటీఆర్ దబాయిస్తున్నాడు. ఇంట్లో ఫంక్షన్ ఉంటే కొకైన్ కూడా వాడొద్దా? అని ప్రశ్నిస్తున్నారు. దీపావళి ఉంటే చిచ్చుబుడ్లు కాల్చాలి.. కొకైన్ వాడుతామా? ఔటర్ రింగ్ రోడ్డు అమ్ముకున్నా మాట్లాడొద్దంటున్నారు. హెచ్ఎండీఏ ఖాతాల నుంచి రూ.కోట్లు బదిలీ చేసినా ఏమీ అనొద్దన్నట్లుగా, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తామన్నట్లుగా బీఆర్ఎస్ తీరు ఉంది. దీనిని ప్రభుత్వం ఏ మాత్రం సహించదు" అని సీఎం స్పష్టం చేశారు.

**రైతు భరోసాపై నేడు అసెంబ్లీలో చర్చ**

రైతు భరోసా విధివిధానాలకు సంబంధించిన అంశంపై శాసనసభలో శుక్రవారం చర్చ జరగనుంది. రోజంతా ఈ అంశంపైనే చర్చకు కేటాయించారు. రైతు భరోసాను ఆదాయపు పన్ను చెల్లించే రైతులకు, సాగుకు యోగ్యం కాని గుట్టలు, రాళ్లు రప్పలున్న భూములకు, లేఅవుట్లుగా మారిన భూములకు, సాగు చేయకుండా బీడుగా వదిలేసిన భూములకూ ఇవ్వకూడదని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై ఇప్పటికే గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో అభిప్రాయ సేకరణ పూర్తిచేశారు. ఇప్పుడు అసెంబ్లీలో కూడా అన్ని రాజకీయపక్షాల వైఖరిని తెలుసుకోనున్నారు. అనంతరం అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఒక విధానాన్ని రూపొందించనుంది. గరిష్ఠ సీలింగ్ పెట్టాలన్న అంశంపైనా చర్చ జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విపక్ష నేతలు ఈ చర్చలో పాల్గొనే అవకాశాలున్నాయి. మరోవైపు సంక్రాంతి అనంతరం రైతు భరోసా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు.

**కొరడా ఝుళిపించాల్సిన సమయం వచ్చింది**

అర్హులైన ప్రతి భూ యజమాని హక్కులను కాపాడేందుకు చట్టాన్ని సభలో ప్రవేశపెట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చర్చ జరగడం ద్వారా తెలంగాణ రైతులకు ఉపయోగపడే చట్టాన్ని తీసుకురావాలని భావించామన్నారు. "ప్రతిపక్ష పార్టీ అహంభావం, అహంకారంతో చర్చను అడ్డుకోవాలని ప్రయత్నించింది. సహనం కోల్పోయేలా రెచ్చగొట్టి చర్చను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసినా మీరు (స్పీకర్) ఆ అవకాశం వారికి ఇవ్వలేదు. ఓపిక నశించి వాళ్లే వెళ్లిపోయినా చర్చకు అవకాశం కల్పించిన మీకు అభినందనలు. ఇలాంటి వారిపై మీరు సభలో మరింత కఠినంగా వ్యవహరించాలి. కొరడా ఝుళిపించాల్సిన సమయం వచ్చింది అధ్యక్షా! హరీశ్‌రావు పరిస్థితి మాకు అర్థమైంది. అసెంబ్లీలో చొక్కాలు చించుకోకపోతే ఇంటి దగ్గర కొరడా దెబ్బలు ఉంటాయి. ప్రజల కోసం కొన్ని కొరడా దెబ్బలు తినాలి. మరీ మామకు అంత విశ్వాసం చూపాల్సిన అవసరం లేదు" అని రేవంత్ వ్యాఖ్యానించారు. పేదల భూ హక్కులను కాపాడేందుకే భూ భారతి-2024 తీసుకువచ్చామని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్లేందుకు చాలా సమావేశాలు నిర్వహించి భూ భారతి చట్టాన్ని సభ ముందుకు తీసుకొచ్చిందని తెలిపారు. అనంతరం భూ భారతి బిల్లును సభ ఆమోదించింది.

# 30 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

మొదటి పేజీ తరువాయి...

కేవలం రాజకీయ, వ్యక్తిగత కుట్ర కారణంగానే ఈ కేసు పెట్టారని ఆరోపించారు. 'హైదరాబాద్ ఖ్యాతిని పెంచేందుకు, దేశంలోనే ఫార్ములా-ఈ రేస్ నిర్వహించిన తొలి నగరంగా నిలిపేందుకు అప్పటి ప్రభుత్వం కృషి చేసింది. అందులో భాగంగానే మూడు పక్షాల మధ్య మొదటి ఒప్పందం జరిగింది. ఈ రేసుకు ప్రజల్లో ఆసక్తి ఉంది. రూ.వందల కోట్ల వ్యాపారం జరిగింది. 9వ సీజన్ తర్వాత 10వ సీజన్ నిర్వహించే నాటికి స్పాన్సర్ వెనక్కి తగ్గడంతో రూ.కోట్లు వెచ్చించి చేసిన ఏర్పాట్లు వృథా కారాదని, ఈవెంట్ కుప్పకూలిపోకూడదని, హైదరాబాద్ ఖ్యాతి నిలబడాలని, ఫార్ములా రేస్ నిర్వహించిన అంతర్జాతీయ నగరంగా గుర్తింపు పొందాలనే ఉద్దేశంతో ప్రభుత్వమే స్పాన్సర్‌గా ముందుకొచ్చి రెండో ఒప్పందం చేసుకుంది. పిటిషనర్ వ్యక్తిగతంగా లబ్ధి పొందినట్లు, నిధులు దుర్వినియోగం చేసినట్లు ఎక్కడా లేదు. ఏవైనా విభేదాలు ఉంటే ఒప్పందంలో ఆర్బిట్రేషన్ క్లాజ్ ఉంది. కాబట్టి ఏసీబీ నమోదు చేసిన సెక్షన్లకు కావాల్సిన ముడిసరుకు ఎఫ్ఐఆర్‌లో లేదు. మరోవైపు 14 నెలల కింద జరిగిన వ్యవహారానికి ఇప్పుడు కేసు పెట్టడం ఏంటి? 'లలిత కుమారి' 'చరణ్‌సింగ్' తీర్పుల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం తీవ్రమైన కేసు నమోదులో జాప్యం ఉంటే ప్రాథమిక దర్యాప్తు చేయాలి. ఫిర్యాదు చేసిన మరుసటి రోజే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇందులో ప్రాథమిక దర్యాప్తు ఎక్కడ ఉంది. కేసు నమోదు చేసిన అధికారే ప్రాథమిక దర్యాప్తు చేయాలి. కానీ, ఫిర్యాదుదారైన ప్రభుత్వం ప్రాథమిక దర్యాప్తు ముందే పూర్తి చేసిన తర్వాత ఫిర్యాదు చేస్తుందా? ఇదెక్కడి విడ్డూరం? ప్రభుత్వానికి అంత చిత్తశుద్ధి ఉంటే ఫార్ములా-ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈవో) సంస్థను ఎందుకు నిందితుల జాబితాలో చేర్చలేదు? అంత దమ్ము ప్రభుత్వానికి ఉందా? ఆ సంస్థ అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ కోర్టులో కేసు వేసింది. అక్కడ పరువుపోతుందని ప్రభుత్వానికి తెలుసు. ఇది ఒక చట్టబద్ధమైన ఒప్పందం. దీనికి సంబంధించి వ్యక్తులకు క్రిమినల్ లయబిలిటీ అంటగట్టడం సరికాదు. ఈ-రేసపై ప్రజల్లో ఆసక్తి ఉంది. భారీగా వ్యాపారం జరిగింది. రూ.110 కోట్ల లాభం వచ్చింది. లాభం వచ్చిన వ్యాపారాన్ని ఎవరైనా కాదనుకుంటారా? ప్రస్తుత ప్రభుత్వం అత్యంత చెత్త నిర్ణయం తీసుకుంది. డబ్బులు చెల్లించకుండా ఒప్పందాన్ని ఉల్లంఘించింది. కేవలం రాజకీయ కుట్రతో నమోదైన కేసు కాబట్టి ఇది న్యాయసమీక్షకు నిలవదు. కేసును కొట్టేయాలి. అప్పటివరకు కేసులో పిటిషనర్ అరెస్ట్ సహా అన్ని ప్రొసీడింగ్స్‌పై స్టే ఇవ్వాలి' అని పేర్కొన్నారు.

**కేటీఆర్ పాత్ర ఏంటనేది దర్యాప్తులో తేల్చుతాం: ఏజీ..** అసలు జరగని ఒప్పందానికి ముందే చెల్లింపులు చేశారని.. ప్రజాధనాన్ని ఇష్టానుసారంగా, బిజినెస్ రూల్స్‌కు విరుద్ధంగా, రెగ్యులేటరీ అనుమతులు లేకుండా చెల్లింపులు చేశారన్న ఆరోపణలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం, ఏసీబీ తరఫున హాజరైన అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. 'ప్రాథమిక దర్యాప్తు జరగలేదని పిటిషనర్ చేస్తున్న ఆరోపణ తప్పు. పిటిషనర్‌కు వ్యతిరేకంగా కేసు నమోదుకు గవర్నర్ అనుమతి పొందాం. అక్టోబరు 18న ప్రభుత్వం ఫిర్యాదు చేస్తే, దర్యాప్తు అధికారి ప్రాథమిక దర్యాప్తు చేసిన తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదైంది. ప్రాథమిక కేసు లేదని ఆరోపిస్తున్నారు. అదీ నిజం కాదు. విదేశీ సంస్థకు చెల్లింపులు చేయడంలో తీవ్రమైన ఉల్లంఘనలు జరిగాయి. స్పాన్సర్ వెళ్లిపోయిన తర్వాత రెండో ఒప్పందం జరగడానికి ముందే చెల్లింపులు చేశారు. దీన్నిబట్టి పిటిషనర్‌కు దురుద్దేశం ఉన్నట్లే. రూ.55 కోట్ల ప్రజాధనం దుర్వినియోగమైంది. డబ్బును విదేశీ మారకంలో చెల్లించారు. అది కూడా ఎన్నికల నియమావళి అమలులో ఉన్నప్పుడు చెల్లింపులు చేశారు. రెగ్యులేటరీ అనుమతులు లేకుండా, విదేశీ మారకంలో చెల్లించడం వల్ల హెచ్ఎండీఏకు అదనంగా జరిమానాలు పడ్డాయి. దీనికి తోడు మౌలిక సదుపాయాలకు అదనంగా ఖర్చుపెట్టారు. 110 కోట్లు లాభం వచ్చిందని చెబుతున్నారు. అలా వస్తే స్పాన్సర్ సంస్థ ఎందుకు డీఫాల్ట్ చేసి వెళ్లిపోయింది? ఎఫ్ఐఆర్ ఇప్పుడే నమోదైంది. ఎవరు నిందితులు? కేటీఆర్ పాత్ర ఏంటి? ఎవరు లబ్ధిదారులు? అనేది దర్యాప్తులో తేలుతుంది. ఎఫ్ఐఆర్ అనేది ప్రాథమిక రిపోర్ట్ మాత్రమే. అది ఎన్‌సైక్లోపీడియా కాదు. అన్ని విషయాలు చార్జిషీట్‌లో ఉంటాయి. చెల్లింపుల్లో తీవ్రమైన ఉల్లంఘనలు, బిజినెస్ రూల్స్‌కు విరుద్ధంగా జరిగినట్లు ఎఫ్ఐఆర్ నిరూపిస్తోంది. గవర్నర్ అనుమతి సైతం ఉంది. ఈ దశలో జోక్యం చేసుకోవడం వల్ల దర్యాప్తుకు తీవ్ర విఘాతం కలుగుతుంది' అని ఏజీ పేర్కొన్నారు.

# కమలానికి కొత్త ఏడాది కొత్త అధ్యక్షుడు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షుడు ఎవరన్న దానిపై పార్టీ వర్గాల్లో నెలకొన్న ఉత్కంఠకు త్వరలోనే తెరపడనుంది. పార్టీ జాతీయ నాయ కత్వం.. సంక్రాంతి కల్లా రాష్ట్రానికి అధ్యక్షుడిని నియమించనున్నట్లు తెలుస్తోంది. అయితే అంతర్గత చర్చల్లో రోజుకో సీనియర్ నేత పేరు తెరపైకి వస్తున్నా.. ఎంపీగా ఉన్న బీసీ నేతకు ఎక్కువ అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ సమీకరణాలు మారితే మాత్రం అనూహ్యంగా కొత్త నేతకూ అవకాశం దక్కవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి. తెలంగాణలో ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో ఉన్న బీజేపీ జాతీయ నాయకత్వం మదిలో ఏముందో రాష్ట్రంలోని కీలక నేతలకు సైతం అంతు చిక్కడంలేదు. అధికార పీఠమే అంతిమ లక్ష్యమని, ఇందుకోసం అనుసరించే వ్యూహంలో వేసే ఎత్తుగడలు మాత్రం అనూహ్యంగా ఉండబోతున్నాయని బీజేపీ ముఖ్యనేత ఒకరు తెలిపారు. పార్టీలో కొంతమంది సీనియర్ నేతల మధ్య అంతర్గత విభేదాలున్నాయి. పాత, కొత్త నేతల పంచాయతీలతో రాష్ట్ర పార్టీ వ్యవహా రాలు నాలుగు స్తంభాలాటగా మారాయ న్న విషయం అధినాయకత్వం దృష్టికి కూడా వెళ్లిందట. తాము అధికార ంలోకి రావాలంటే ముందు పార్టీలో సమన్వయం అవసరమని భావిస్తున్న పార్టీ పెద్దలు.. ఆ దిశగా కొత్త అధ్యక్షు డికి బాధ్యతలు కట్టబెట్టాలని భావిస్తు న్నారంట. అన్ని సవాళ్లను ఎదుర్కొని పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగే నేతకే ఢిల్లీ పెద్దలు పట్టం కట్టబోతో తున్నారంట.. పోరాట పటిమ, సమన్వయం చేసుకునే సమర్థతతోపాటు వయసును కూడా ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఎక్కువగా ఉందంటున్నారు.



ఇందుకోసం ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు పలువురు సీనియర్ నేతల నుంచి అభిప్రాయాలు తీసుకున్న పార్టీ అధిష్ఠానం.. తాజాగా మరోసారి కొంతమంది ముఖ్యుల నుంచి అభిప్రాయాలు తీసుకుందని పార్టీవర్గాలు వెల్లడించాయి. మరోవైపు సంస్థాగత ఎన్నికలకు సంబంధించి బీజేపీ ఇప్పటికే కసరత్తు ముమ్మరం చేసింది. గత నెల 25 నుంచి ఈ ప్రక్రియను మొదలు పెట్టింది. కాగా ఈనెల 15 లోపు బూత్ కమిటీ ఎన్నికలు పూర్తి చేయాలని చూస్తోంది.

అందుకు పార్టీ హైకమాండ్ ఇప్పటికే దిశానిర్దేశం చేసింది. 15 నుంచి 20 వరకు మండల కమిటీలు కంప్లీట్ చేయాలని చూస్తోంది. ఈ ప్రక్రియ అనంతరం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు వెళ్లేందుకు నాయకత్వం సిద్ధం అవుతో ంది. ఇప్పటికే పార్టీ బూత్ ల వారీగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి వరుసగా వర్క్‌షాప్‌లు నిర్వహించింది. గ్రౌండ్ నుంచి పార్టీని స్ట్రాంగ్ చేయదా ంతో పాటు,. సంస్థాగత ఎన్నికల నిర్వహణ, సభ్యత్వాలు, యాక్టివ్ మెంబర్ షిప్ అంశాలపైనా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసింది. ఇక సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఇప్పటికే జాతీయ, రాష్ట్ర సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారులను, జిల్లాల వారీగా ఇంచార్జీలను హైకమాండ్ నియమిం చింది. జాతీయ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా తెలంగాణకు చెందిన రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ను, రాష్ట్ర సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయ ణను నియమించింది. వారు ఇప్పటికే సంస్థాగతం గా ఎన్నికలకు కసరత్తు ముమ్మరంగా కొనసాగిస్తు న్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడితో పాటు జాతీయ అధ్యక్షుడు ఎవరవుతారనే ఉత్కంఠ కాషాయ శ్రేణుల్లో నెలకొంది. స్టేట్ ప్రెసిడెంట్ కోసం చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు రేసులో ఉన్నారు. ఎంపీల్లో రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్, డీకే అరుణ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అలాగే ఎమ్మెల్యేల్లో రాజాసింగ్, పాయల్ శంకర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఇప్పటికే కొంతమంది నేతలు పార్టీ హైకమాండ్ ఆశీస్సులు పొందాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్టుగా తెలుస్తోం ది. అయితే పార్టీ అధ్యక్షుడు ఎవరనే దానిపై అధిష్ఠానం ఇప్పటికే ఒక నిర్ణయా నికి వచ్చినట్టు తెలుస్తోంది. దీంతో హైకమాండ్ నిర్ణయానికి అనుగుణంగానే సంస్థాగత ఎన్నికలు జరిగుతున్నాయనే చర్చ ఆ పార్టీలో జరుగుతోంది.

పార్టీ డిసైడ్ చేసిన నేతకే మద్దతు తెలిపి లాంఛనంగా ఎన్నుకుంటారనే టాక్ సైతం వినిపిస్తోంది. అధ్యక్షుడు ఎవరనే నిర్ణయం జరిగిపోవడంతో.. ఇక ఆ పేరు చుట్టూనే ఎన్నిక హడావుడి కొనసాగ నుంది. అభ్యర్థి ఈటల రాజేందరే అంటున్నారు. అయితే పార్టీ డిసైడ్ చేసింది ఎవరిని అనేది కాషాయశ్రేణుల్లో సస్పెన్స్‌గా మారిందంట.

# కాళేశ్వరం డిజైన్లకు సీడబ్ల్యూసీ ఆమోదం లేదు

మొదటి పేజీ తరువాయి...

"బ్యారేజీల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించిన దాఖలాలు కనిపించడం లేదు. నిర్మాణం తర్వాత ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్(ఓఅండ్ఎం) పనులు జరగలేదు. 2019లో వరదలు తగ్గుముఖం పట్టాక మేడిగడ్డ బ్యారేజీ దిగువ భాగంలో సీసీ బ్లాకులు చెల్లాచెదురైనట్టు గుర్తించారు. వాటిని అప్పుడే సరిచేయాల్సి ఉండ గా.. చేయలేదు. ఈ విషయమై నిర్మాణ సంస్థ, అధికారుల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినా.. పనులు చేపట్టలేదు. జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ నివేదిక ప్రకారం 3 బ్యారేజీల్లోనూ ఓ అండ్ ఎం నిధులు వెచ్చించిన దాఖలాల్లేవు. పునాదుల నుంచి ఇసుకంతా జారి... మేడిగడ్డ కుంగింది. అన్నారం, సుందిళ్లలో సీపేజీలు ఏర్పడ్డాయి. ప్రతిపాదిత ప్రదేశాలకు 2.2కిలోమీటర్ల దూరంలో సుందిళ్ల, 5.4 కి.మీ దూరంలో అన్నారం బ్యారేజీని కట్టారు. పరీక్షలు ఒకచోట జరిగితే... బ్యారేజీలు ఒక చోట కట్టారు. తుమ్మిడిహెట్టి వద్ద 165 టీఎంసీల నీటి లభ్యత ఉందని సీడబ్ల్యూసీ చెప్పినా.. అప్పటి సీఎం నిర్ణయం మేరకే తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపట్టలేదు. హడావుడిగా కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణం చేపట్టారు. ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణంలో తొందరపాటు చర్యలకు పాల్పడ్డారు. డీపీఆర్‌ను సీడబ్ల్యూసీ ఆమోదించడానికి ముందే నిర్మాణం ప్రారంభించారు" అని శ్రీరామ్ తెలిపారు.

**అఫిడవిట్.. ఇలాగేనా దాఖలు చేసేది?**

"అఫిడవిట్ దాఖలు చేసే విధానం ఇదే నా? సమగ్ర సమాచారం తోపాటు అఫిడవిట్‌లో పేర్కొన్న అంశాలకు సాక్ష్యాలు సమర్పించాల్సి ఉండగా.. ఆ పని చేయలేదు. మీరు పేర్కొంటున్న పత్రాలు గతంలోనే సేకరించామని, మళ్లీ ఇచ్చే పత్రాలు చెత్తబుట్టలో పడేయడానికి తప్ప, దేనికీ పనికి రావు" అని ఎమ్మెల్సీ కోదండరామ్‌కు కాళేశ్వరం కమిషన్ చురకలు అంటించింది. విచారణ అనంతరం కోదండరామ్ మాట్లాడుతూ తొందరపాటుతో కాళేశ్వరం కట్టారని, ఇది తెలంగాణకు గుదిబండగా మారిందని దుయ్యబట్టారు. కాగా, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో తన పాత్ర లేదని, కొంత కాలం మాత్రమే నీటిపారుదల శాఖ బాధ్యతలు చూశానని రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ వెల్లడించారు. కమిషన్ ముందు హాజరైన ఆయన.. అప్పట్లో మైనర్ ఇరిగేషన్, భూసేకరణ, పునరావాసం, పునర్నిర్మాణ బాధ్యతలు చూశానని వివరించారు.

# బీజేపీ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేసింది

## - కాంగ్రెస్ ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మల్లు రవి



ఢిల్లీ: ఎన్డీయే ప్రభుత్వం, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై కాంగ్రెస్ ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మల్లు రవి మండిపడ్డారు. పార్లమెంట్ నడిపిన తీరు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఎంపీలు ధ్వజమెత్తారు. చర్చలు లేకుండానే పార్లమెంట్ సమావేశాలు ముగించారంటూ మండిపడ్డారు. అంబేడ్కర్ పేరు ఉచ్ఛరించడమే తప్పన్నట్లుగా అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కుట్రలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఎన్డీయే ఎంపీలు ప్రవర్తిస్తున్నారంటూ ఆగ్రహించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ మాట్లాడుతూ.."ఎన్డీయే ప్రభుత్వం చర్చలు లేకుండా శీతాకాల సమావేశాలను ముగించింది. పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ, సంబల్, మణిపూర్ సహా ప్రజా సమస్యలపై చర్చ జరపాలని మేము డిమాండ్ చేస్తే కేంద్రం పట్టించుకోలేదు. అంబేడ్కర్ పేరు ప్రస్తావించడమే తప్పన్నట్లుగా అమిత్ షా మాట్లాడి దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీశారు. ఆయన మాటలను ఎడిటింగ్ చేశామని మా మీదే నిందలు వేసే ప్రయత్నం చేసి విఫలమయ్యారు. గురువారం ఎన్డీయే ఎంపీలపై దాడికి పాల్పడి ఆ దాడి ఘటనను రాహుల్ గాంధీ మీద నెట్టే కుట్ర చేశారు. బీజేపీ రాజ్యాంగాన్ని సైతం మార్చే కుట్ర పన్నింది. అది నిజమే అన్నట్లు బీజేపీ వ్యవహారశైలి ఉంది. వారికి 400 సీట్లు వచ్చి ఉంటే కొత్త రాజ్యాంగాన్ని తెచ్చేవారు. 2/3 మెజారిటీ లేనిదే జమిలి బిల్లు పాస్ కాదని తెలిసినా చిత్తశుద్ధి లేకుండా తూతూ మంత్రంగా బిల్లు ప్రవేశపెట్టి చేతులు దులుపుకున్నారని" అన్నారు. మరో కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.."బీజేపీ ప్రజాస్వామ్యాన్ని కూనిచేసింది. అదానీపై పెద్దఎత్తున్న అవినీతి ఆరోపణలు వచ్చాయి. దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని కాంగ్రెస్, ఇండియా కూటమి పట్టు పట్టింది. కానీ స్పీకర్, ప్యానెల్ స్పీకర్ మాత్రం వారికి కావాల్సిన బిల్లులను పాస్ చేశారు. బీజేపీ వాళ్లకు ప్రజాస్వామ్యాన్ని గౌరవించే విధానం తెలియదు. పార్లమెంట్ నడపాలనే ఆలోచనా లేదు. అదానీని రక్షించేందుకు భారత రాజ్యాంగం ఉందన్నట్లు బీజేపీ వ్యవహరించింది. శుభాషితాలు చెప్పడం తప్ప సభను నడిపేందుకు స్పీకర్ చేసిందేమీ లేదు. అంబేడ్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు సరైనవి కావు. దీనికి ఆయన వెంటనే రాజీనామా చేయాలి. అంబేడ్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని" అన్నారు.

### విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్స్

## పంపిని చేసిన మజ్లిస్ అధ్యక్షుడు రఫీ



కోరుట్ల, డిసెంబర్ 20( ప్రజా కలం ప్రతినిధి)కోరుట్ల పట్టణ అధ్యక్షులు మజ్లిస్ ముహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో జనరల్ సెక్రెటరీ అబ్దుల్ వాజిద్ ప్రైమరీ ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు కొత్త నోట్ బుక్స్ స్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మజ్లిస్ అధ్యక్షుడికి, మజ్లిస్ పార్టీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పిల్లల కోసం చురుగ్గా పాల్గొనాలని అన్నారు నేటి బాలలే రేపటి భారత దేశం అభివృద్ధి కి చిహ్నం ఈ దేశం విద్యార్థుల చేతిలో ఉంది అన్ని ,విద్యార్థులు చదువు తో పాటు స్కిల్స్ నైపుణ్యం తో పాటు సేవలో కూడ ముందు ఉండాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నిజాం లైక్ సమీర్ ఫయాజ్ హాజీ సల్మాన్ నహీద్ పాల్గొన్నారు

## కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకోవాలి



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 20 (ప్రజా కలం)కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకోవాలని మెట్పల్లి టిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.మెట్ పల్లి పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై పెట్టిన ఈ ఫార్ములా అక్రమ కేసును ఖండిస్తూ కక్ష సాధింపు చర్యలను మానుకోవాలన్నారు.ముందుగా ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, వృద్ధులకు పింఛన్ 2000 నుండి 4 వేలకు పెంచాలని, గురుకుల పాఠశాలలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర రావు, మెట్ పల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మారు సాయి రెడ్డి, కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, మొరపు తేజ, ఆకుల ప్రవీణ్, శ్యాం ప్రసాద్, బండ రాజేందర్ భీమనాతి సత్యనారాయణ, మెండే రమేశ్, పట్టణ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో కృష్ణారావు ప్రత్యేక పూజలు

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 20( ప్రజా కలం ప్రతినిధి )

మండలంలోని తిమ్మాపూర్ తాండ లో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఎర్దండి గ్రామంలో జరిగిన



గంగ గౌరీదేవిల కళ్యాణం శ్రీ కైలాసాధిపతి లోకేశ్వరుడు శంకర్లతో జరిగిన కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూదిగాం గంగాధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచులు లక్కం నర్సక్క, లింగంపల్లి గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ రాజేష్, రాజ్ కుమార్, మాజీ ఎంపిటిసి జలేష్, బండి రాజేష్, తదితరులు పాల్గొన్నారు

### ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని

# అమలు చేస్తున్నాం

### - కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు

మెట్ పల్లి : ప్రతినిధి డిసెంబర్ 20 (ప్రజా కలం) ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్క హామీని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఆయన పత్రిక ప్రకటనను విడుదల చేశారు. విద్య ఉపాధి రంగాలను అభివృద్ధి చేయడానికి తమ ప్రజా ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి ఉద్యోగాల నియామకాల్లో పారదర్శకతను ప్రదర్శిస్తున్నామని తెలిపారు. ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్లను రూపొందించామని తెలిపారు. విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే మహిళా సంక్షేమానికి మహాలక్ష్మి పథకం ద్వారా కొత్త పాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందని, ఏడాది ప్రజా ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, అర్హులైన వారికి ఉచిత విద్యుత్తు, సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్ ను అందించడం జరిగి



ందని గుర్తు చేశారు. అంతేకాకుండా గూడులేని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్ళను అందించడానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నామన్నారు. కచ్చితంగా అర్హులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తామని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం ఇప్పటికే ప్రతిష్టాత్మకమైన పథకాలను అమలు చేసి కొత్త చరిత్రను తిరిగి రాసిందని, రైతు భరోసా విధివి ధానాలను సైతం రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి తర్వాత రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో నగదును జమ చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం తరఫున ఏడాదికి రూ. 12,000 ప్రభుత్వం అందించనుందన్నారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలను నిర్లక్ష్యం చేసి విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిం దని, కానీ తమ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను సైతం ప్రక్షాళన చేస్తుం దని, విద్యార్థులకు పౌష్టికాహారం అం దించడానికి ఇటీవల ప్రభుత్వం కొత్త మెనూ ప్రకటించిందని గుర్తు చేశారు. వచ్చే ఏడాది సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయ డానికి ఇప్పటికే ప్రభుత్వం కసరత్తులు ప్రారంభించిందని తెలిపారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడంలో తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని గుర్తు చేశారు. అలాంటి పొరపాట్లు తమ ప్రభుత్వం పునరావృతం చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటోందని తెలిపారు చిప్ ఆధారితంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను త్వరలోనే ఇవ్వనుందని, వచ్చే ఏడాది సంక్రాంతి నుండి రేషన్ కార్డు పైన సన్న రకం బియ్యం కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు తమ ప్రభుత్వంపై ఎంతో విశ్వాసంతో ఉన్నారని, అవిశ్వాసాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మంచి పాలనను అందిస్తామని తెలిపారు.

## నిరుపయోగంగా 'చెత్త' వాహనాలు







మెట్ పల్లి ప్రతినిధి, డిసెంబర్ 20 (ప్రజాకలం) : మెట్ పల్లి మున్సిపాల్టీలో కొన్ని కొత్త, పాత చెత్త వాహనాలు మూలకు చేరాయి. చిన్నచిన్న రిపేర్లు ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అవి మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో ఎండకు ఎండి, వానకు తడిచి తుప్పు పడుతున్నాయి. కొన్ని వాహనాలు కొని సంవత్సరం కూడ కాకనే మైనర్ రిపేరీలు చేయించేవారు లేక వాహనాలు మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. మెట్ పల్లి మున్సిపాల్టీలో కొన్ని నెలల క్రితం లక్షల రూపాయలు వెచ్చించి పారిశుధ్య నిర్వహణ కోసం కొన్ని వాహనాలు కొనుగోలు చేశారు. కొన్ని రోజులు బాగానే నడిచినప్పటికీ, అవి రిపేర్ కు గురికాగా వాటికి సర్వీసింగ్ చేయించేందుకు మున్సిపాల్టీలో బిల్లులు పెట్టకపోవడంతో పారిశుధ్య కార్మికులు అవస్థలు పడుతున్నారు. ఈ వాహనాలు ఉంటే పారిశుధ్య కార్మికులకు సైతం పనిభారం తగ్గుతుంది. గతంలో ఇక్కడ పనిచేసిన, ప్రస్తుతం పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్, పాలకవర్గ సభ్యుల నిర్లక్ష్యం వల్లే చెత్త తరలించే వాహనాలు నిరుపయోగంగా మారాయన్న విమర్శలు ఉన్నాయి. మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో సుమారు రూ. 6.5 లక్షలు విలువ చేసే మినీ ఆటో, రూ. 13 లక్షలు విలువ చేసే మినీ ట్రక్, రూ. 50 లక్షలు విలువ చేసే రోడ్లు ఊడ్చివేసే ఆటోమేటిక్ యంత్రం, ఇతర కొన్ని వాహనాలు మరమ్మతులకు నోచుకోకపోవడంతో మూలనపడ్డాయి. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపించి వాహనాలకు మరమ్మతు చేయించకపోతే వాహనాలు తుప్పుపట్టడం ఖాయమని, ప్రజాధనం దుర్వినియోగం అవ్వడం తథ్యమని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వాహనాలకు సర్వీసింగ్ చేయించి వినియోగంలోకి తీసుకురావాలని మెట్ పల్లి పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## గురుకుల పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలి

### - జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



మెట్ పల్లి ప్రతినిధి డిసెంబర్ 20 (ప్రజా కలం) పెద్దాపూర్ గురుకుల పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రాంగణం లో జరుగుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఆవరణలో ఎల్లప్పుడు పరిసరాలను పరిశుభ్రం చేస్తూ, గుంతలు గాని పిచ్చి మొక్కలను గాని పూర్తిస్థాయిలో తొలగించాలని ఆదేశించారు. మున్సిపాలిటి సిబ్బందిని పాఠశాలలోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోబడును అధికారులకు తెలిపారు. అలాగే విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. కలెక్టర్ వెంట, ఆర్డిఓ, శ్రీనివాస్, డిపిఓ, రఘువరన్, ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కుంగ్ ఫూ అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలు

### - పథకాలు సాధించిన ధర్మారం బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు




ఎండపల్లి, ధర్మారం డిసెంబర్ 20 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం లో బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు కుంగ్ ఫూ అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల లో బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు పథకాలు సాధించారు. కటాస్ మరియు స్పారి గ్రా విభాగాల లో బి అనూష్ గోల్డ్ విశ్వతేజ గోల్డ్ రిషి గోల్డ్ ప్రగాణన్ బ్రౌన్జ్ వర్షిత్ గోల్డ్ పి వర్షిత్ బ్రౌన్జ్ విశ్వతేజాస్ గోల్డ్ కార్తీక్ గోల్డ్ అక్షిత గోల్డ్ అవని శ్రీ గోల్డ్ సిద్ధార్థ గోల్డ్ గౌతమ్ బ్రౌన్జ్ అరుణ్ గోల్డ్ బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు పథకాలు సాధించినారు స్కూల్ కుంగ్ ఫూ కరాటే మాస్టర్ ఇంచార్జ్ బ్రిలియంట్ పాఠశాల సంస్థ చైర్మన్ పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## జానపద గేయాన్ని విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే

మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 20 ( ప్రజా కలం) మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు నివాసంలో శుక్రవారం జి ఎన్ క్రియేషన్ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో మొదటిసారిగా డీజే ఫోక్ సాంగ్ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



చేతుల మీదుగా విడుదల చేశారు.మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ మెట్పల్లి ప్రాంతానికి గుజ్జేటి నరేష్ డాన్స్ మాస్టర్ వారి సోదరులు నిర్వహణ బాధ్యతలు చేపట్టి యూట్యూబ్ ఛానల్ లో డీజే ఫోక్ సాంగ్ చేయడం చాలా సంతోషకరమని మరిన్ని ఇటువంటి కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, కౌన్సిలర్స్ అంగడి పురుషోత్తం, బంగారి కాళ్ళ కిషోర్, లంక గంగాధర్, సాయిరెడ్డి, ఆకుల ప్రవీణ్, ఉజ్జల శ్రీనివాస్, గుజ్జేటి నరేశ్, మౌనిక డింపుల్, గుజ్జేటి నవీన్, గుజ్జేటి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అండగా ప్రభుత్వం మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 20 (ప్రజా కలం)గురుకుల విద్యార్థులకు అండగా ప్రభుత్వం ఉంటుందని. గురుకులాల్లో అన్ని వసతులు కల్పిస్తామని మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. టిపిసిసి డెలిగేట్ మెంబర్



కల్వకుంట్ల సుజీత్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం పెద్ధపూర్ గురుకుల పాఠశాలను మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా తో కలిసి సందర్శించారు. పాఠశాల లో సౌకర్యాల గురించి విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం గురుకుల పాఠశాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నదని వసతుల కల్పన కు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవ దళ్ అధ్యక్షుడు అందే మారుతి, కల్లెడ గంగాధర్, గద్దల భారత్, అమ్ముల పవన్ లు పాల్గొన్నారు

## ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన లక్నో బృందం

కాల్వ(శ్రీరాంపూర్,డిసెంబర్ 20:(ప్రజాకలం ప్రతినిధి)మండలం గంగారం గ్రామపంచాయతీలోని ఇంగ్లీష్ మీడియం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఉత్తరప్రదేశ్ లోని లక్నోకు చెందిన దేవి సంస్థాన్ పెడగాజి విభాగానికి చెందిన బృందం సభ్యులు శుక్రవారం సందర్శించారు. శుక్రవారం వారు ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఫౌండేషనల్ లిటరసీ న్యూమరెసి (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. యూకేజీ నుంచి 5వ తరగతి వరకు మొత్తం ఆరు తరగతుల పిల్లల్లో భాషాంశాలతో పాటు గణిత ప్రక్రియలను పరీక్షించారు. పిల్లల చేత తెలుగు,ఇంగ్లీష్ పాఠ్యపుస్తకాలను చదివించారు. గణితంలో చతుర్విధ ప్రక్రియలోని వివిధ అంశాలను పరీక్షించారు. ఊషన్నపల్లి పాఠశాల పిల్లలు తెలుగు,ఇంగ్లీష్ పాఠాలను చక్కగా



చదవడంతోపాటు గణిత సమస్యలను అలవోకగా సాధించడంతో లక్నో బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. వారు పాఠశాల పిల్లల్ని, పాఠశాల సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ఉషన్నపల్లి పాఠశాల పిల్లలు తెలుగు,ఇంగ్లీష్ పాఠాలను బాగుగా,చక్కగా చదువుతున్నారని,గణిత సమస్యలు చక్కగా చేస్తున్నారని కానీ లక్నోలో మాత్రం ఫలితాలు ఇందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ఊషన్నపల్లి పాఠశాల పిల్లల్ని,ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్ లను వారు అభినందించారు. వారి వెంట వచ్చిన పెద్దపల్లి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం షైక్,డిఆర్పి సంది సంపత్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో కలెక్టర్,డీఈఓ ఆధ్వర్యంలో ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం విజయవంతంగా ముందుకు వెళ్తుందని,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయాలని కోరారు. ఊషన్నపల్లి పాఠశాలలో ప్రధానోపా ధ్యాయుడు,ఉపాధ్యాయులు కమిట్మెంట్తో పని చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నా రన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్,బండారి స్రవంతిలు మహారాష్ట్ర లక్నోకు చెందిన దేవీ సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ సంస్థ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం షైక్,డిఆర్పి సంధి సంపత్ రెడ్డి,లక్నోకు చెందిన దేవీ సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు సయ్యద్ మహమ్మద్ సలీం,ప్రవీణ్ యాదవ్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్,బండారి స్రవంతి,పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

ప్రజాకలం

శనివారం, డిసెంబర్ 21, 2024

# కరిగిపోతున్న అంబానీ, ఆదానీల ఆదాయం...

భారత కుబేరుల సంపద సన్నగిల్లుతోంది. అంబానీ, అదానీల నికర సంపదలో డౌన్‌ఫాల్ మొదలయ్యింది. కొంతకాలంగా భారత స్టాక్ మార్కెట్ సూచీలు పతనం అవుతుండగా దిగ్గజ కంపెనీలైన రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ గ్రూప్ స్టాక్స్ పెద్ద మొత్తంలో పడిపోతున్నాయి. ఈ క్రమంలో దిగ్గజ పారిశ్రామిక వేత్తల నికర సంపద భారీగా తగ్గుతోంది. భారతదేశంలో అత్యంత సంపన్నుల జాబితాలో అగ్ర స్థానంలో నిలవడమే గాక, ఆసియాలోనే ధనికులుగా గుర్తింపు పొందినవారు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ. కొద్ది నెలల క్రితం నికర ఆదాయం భారీగా పెరిగిన వీరు, ఇప్పుడు మాత్రం బ్లూమ్ బర్గ్ 100 బిలియన్ డాలర్ల క్లబ్ లో చోటు దక్కించుకోలేకపోయారు. వారి వ్యాపారాలతోపాటు వ్యక్తిగత సంపద విషయంలోనూ ఇద్దరూ సవాళ్లు ఎదుర్కోవడం వల్లే ఈ క్లబ్ నుంచి బయటకు రావాల్సి వచ్చిందని తాజాగా విడుదలైన 'బ్లూమ్‌బర్గ్' నివేదిక పేర్కొంది. అంబానీ ఎనర్జీ, రిటైల్ వ్యాపారాల ప్రదర్శన అనుకున్నంతగా లేకపోవడం కూడా ఈ క్లబ్ నుంచి బయటకు రావడానికి ఒక కారణమని బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. ఇప్పుడు, ప్రపంచ కుబేరుల జాబితాలో టాప్-10లో ఇద్దరిలో ఏ ఒక్కరూ లేకపోవడం గమనార్హం. సెప్టెంబరు 2022లో గౌతమ్ అదానీ.. ప్రపంచంలోనే రెండవ అత్యంత సంపన్న వ్యక్తిగా ఉండగా.. ఇప్పుడు 19వ స్థానానికి పడిపోయారు. ముఖేష్ అంబానీ 17వ స్థానానికి పరిమితమయ్యారు. తాజాగా.. ఇద్దరి సంపద 100 బిలియన్ డాలర్ల మార్క్ దిగువకు చేరినట్లు బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ నివేదిక వెల్లడించింది. జులైలో, తన కుమారుడు అనంత్ అంబానీ పెళ్లి సమయంలో అంబానీ సంపద దాదాపు 120.8 బిలియన్ డాలర్లకు చేరుకుంది. భారత కరెన్సీలో ఇది రూ. 10.25 లక్షల కోట్లు. అదే సమయంలో అంబానీ కుమారుడు వివాహానికి దాదాపుగా 600 మిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. అంబానీ ఇటీవల డిజిటల్ ప్లాట్‌ఫాంలు, రిటైల్ బ్రాండ్లపై దృష్టి సారించారు. రిటైల్ వ్యాపారంలో ఇటీవల వృద్ధి, లాభాలు మందగించాయి. ఇక, కేసులతో కొత్త చిక్కులు ఎదుర్కుంటున్నఅదానీ కూడా డౌన్‌ఫాల్‌ను ఎదుర్కుంటున్నారు. సౌరశక్తి సరఫరా ఒప్పందాలు పొందడం కోసం భారతీయ అధికారులకు ముడుపులు ఇచ్చిన వ్యవహారంలో అమెరికాలో కేసు నమోదైన తర్వాత అదానీ సంపదలో క్షీణత మొదలైంది. జూన్‌లో అదానీ సంపద 122.3 బిలియన్ డాలర్లకు చేరుకోగా.. అమెరికాలో ఆరోపణలు, కేసులు.. అంతకుముందు హిండెన్‌బర్గ్ నివేదిక నేపథ్యంలో అదానీ సామ్రాజ్యానికి సవాళ్లు ఎదురయ్యాయి. ఫలితంగా అదాని సంపద 100 బిలియన్ డాలర్ల కంటే దిగువకు పడిపోయింది. బ్లూమ్ బర్గ్ నివేదిక ప్రకారం, ప్రస్తుతం ముకేశ్ అంబానీ సంపద 96.3 బిలియన్ డాలర్లు కాగా గౌతం అదానీ సంపద 80.8 బిలయన్ డాలర్లుగా ఉంది. ఇక, రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థలోని ప్రధాన వ్యాపారాలైన రిటైల్, ఇంధన రంగాలు ఇటీవల మెరుగైన పనితీరు కనబర్చకపోవడమే ముఖేష్ అంబాని పరిస్థితికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. చమురు, రసాయన విభాగంలో డిమాండ్ తగ్గడం, రిటైల్ వినియోగదారుల వ్యయాలు తగ్గడం, చైనా ఎగుమతుల నుంచి పోటీ వంటివి అంబాని సంపదకు ఎసరు పెట్టాయి. ఈ క్రమంలో, కంపెనీకి పెరుగుతున్న అప్పులపైనా ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తుండగా.. రిలయన్స్ షేర్లు తగ్గుతూ వచ్చింది. అలాగే, ఇటీవల మీడియా, ఏఐ కంప్యూటింగ్‌లో ఆధిపత్యం కోసం అంబానీ పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టడం కూడా సంపద డౌన్‌ఫాల్‌కు కారణమయ్యింది. మరోవైపు, గౌతమ్ అదానీ సంపద గత కొన్నేళ్లుగా తీవ్ర హెచ్చుతగ్గులకు గురవుతోంది. 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ రిపోర్ట్ వెలువడగా.. గరిష్ట స్థాయిల నుంచి సంపద భారీగా తగ్గింది. మధ్యలో మళ్లీ పుంజుకున్నప్పటికీ.. ఇటీవల వరుస ఆరోపణలు, దర్యాప్తులతో మళ్లీ షేర్లపై ప్రభావం పడినట్లు తెలుస్తోంది. అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలు వచ్చే ఏడాది కూడా ఆ సంస్థ మార్కెట్ విలువపై ప్రభావం చూపే అవకాశం ఉందని నివేదికలు అంచనా వేస్తున్నాయి. అయితే, గతంలోలాగా మళ్లీ మదుపరుల విశ్వాసం పొందేతే తప్ప ఈ ఇద్దరు కుబేరులు కష్ట కాలం నుండి బయటపడే అవకాశం ఉంది. గౌతం అదానీ, ముకేశ్ అంబానీ వ్యక్తిగత సంపద నష్టపోయినప్పటికీ భారతదేశంలోని టాప్-20 బిలియనీర్ల సంపద 2024 జనవరి నుంచి 67.3 బిలియన్ డాలర్లు వృద్ధి చెందినట్లు బ్లూమ్‌బర్గ్ నివేదిక వెల్లడించింది. వారిలో ప్రముఖ పారిశ్రామికవేత్త, ఊఅఒ టెక్నాలజీ వ్యవస్థాపకుడు శివ్ నాడార్ 10.8 బిలియన్ డాలర్లు, ఉక్కు పారిశ్రామికవేత్త సావిత్రి జిందాల్ 10.1 బిలియన్ డాలర్ల సంపద పెంచుకున్నారు. మరోవైపు, ఎలన్ మస్క్ కంపెనీ స్టార్ లింక్ భారత్‌లో ఎంట్రీ ఇవ్వడానికి రంగం సిద్ధమైనట్లు కనిపిస్తోంది. దీనితో, స్టార్ లింక్, భారత్‌లో శాటిలైట్ ఆధారిత వాయిస్, డేటా కమ్యూనికేషన్ వంటి సేవలు ప్రారంభిస్తే.. ఎయిర్‌టెల్‌తో పాటు అంబానీ సంస్థ జియో కూడా గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇది, అంబానీ సంపదకు మరో సవాలుగా మారే ఛాన్స్ ఉంది. అంబానీ తిరిగి నిలదొక్కుకోడానికి చేస్తున్న ఈ వ్యూహాలు దీర్ఘకాలిక వృద్ధి సామర్థ్యాన్ని సూచిస్తున్నాయి. తాజా గ్లోబల్, డొమెస్టిక్ సవాళ్లకు కొత్తగా అమెరికా గద్దెనెక్కబోతున్న ట్రంప్ ప్రెసిడెన్సీ కూడా ఒక రకంగా కారణమేనని కొందరు వాదిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ వైట్ హౌస్‌కి తిరిగి ఎన్నికైన తర్వాత భారతీయ ఎగుమతులపై కొత్త ట్యాక్స్‌లను మోపుతున్నారు. దీని వల్ల భారతీయ వ్యాపారాలకు సంభావ్య వాణిజ్య సవాళ్లు ఎదురవుతాయనే భయం కూడా అందరిలో కనిపిస్తోంది. అయితే, దీని ప్రభావం ఇప్పటికే కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక, రాబోయే రోజుల్లో మరిన్ని సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని కూడా నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ట్రంప్ విధించిన సుంకాలతో భారతదేశ ఎగుమతులు పోటీలో నిలదొక్కుకోలేవని అంటున్నారు. ఇన్ని సవాళ్లు ఉన్నప్పటికీ.. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థ దేశంలో అభివృద్ధి చెందుతున్న మధ్యతరగతికి అవకాశాలను అందిస్తూనే ఉండటాన్ని మంచి పరిణామంగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## ఎస్సై కి సన్మానం



మల్లాపూర్ డిసెంబర్ 20 ( ప్రజా కలం ప్రతినిధి) మల్లాపూర్ మండలానికి నూతన ఎస్సైగా వచ్చిన కొసన రాజు ను కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ధామెర రాజా శేఖర్ రెడ్డి సన్మానించడం జరిగింది. వీరితో పాటు యాదవ సంఘం అధ్యక్షుడు రాజేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి పెద్ద రాజారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు పుప్పాల రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# బీర్పూర్ లో సంచలనం సృష్టించిన దోపిడికి సంబంధించిన కేసులో 6 గురు నిందితులను అరెస్ట్

**5,00,000/-లక్షల విలువగల 10 తులల బంగారం, 10,000/- నగదు,రెండు బొమ్మ తుపాకీలు,6 సెల్ ఫోన్ లు స్వాదినం.**

**మీడియా సమావేశం లో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్**




జగిత్యాల క్రైమ్, డిసెంబర్ 20 (ప్రజాకలం ప్రతినిధి) : వివరాల్లోకి వెళ్ళితే మున్నీసుల శ్రీనివాస్, చిప్పబత్తుల తులసయ్య, బక్కెనపల్లి అరుణ్, యశోద శ్రీనివాస్, సైదు సహదేవ్, రత్నం మాణిక్యం ముకునూరి కిరణ్ కుమార్ లు ఒక గ్యాంగ్ గా ఏర్పడి కొన్ని రోజుల నుండి కిరణ్ దగ్గర ఉన్న ఒక యంత్రం తో గుప్తా నిదుల కోసం వెతుకుతూ ఉండేవారు ఎక్కడ కూడా గుప్తా నిధులు దొరకకపోవడంతో పై వారందరూ కలిసి ఎవరన్నా బాగా డబ్బులు ఉన్న వారి ఇంట్లో దోపిడి చేసి వచ్చిన డబ్బులతో జల్సా చేద్దామనుకుని ఒకరోజు తుమ్మెనల ధగ్గర గల సహదేవ్ హొటల్లో కలిసి బీర్పూర్ లో డబ్బులు, బంగారం ఉన్న ఒక సేటు కాసం ఈశ్వరయ్య ఇంట్లో తాను, అతని బార్య మాత్రమే ఉంటారు, వారు ముసలి వాళ్ళని, వాళ్ళ ఇంట్లో చొరబడి దోపిడి చేస్తే మనకు డబ్బు, బంగారు ఆభరణాలు దొరుకుతాయని పథకం వేసుకొని. తేదీ 13.12.2024 రోజున రాత్రి పై అందరూ కలిసి తుమ్మెనల ధగ్గర గల సహదేవ్ హొటల్లో కలుసుకొని మంకీ క్యాప్ లు దరించి బొమ్మ తుపాకీలు పట్టుకొని కిరణ్ కుమార్, అరుణ్, తులసయ్య, మున్నేసుల శ్రీనివాస్ లు ఒక నెంబర్ లేని వైట్ కలర్ యాక్సిస్ 125 స్కూటీ, బ్లాక్ కలర్ ఫ్యాషన్ ప్రో బైక్ ల మీద బీర్పూర్ కి వెళ్ళి అర్ధరాత్రి 2.30 గం. లకు కాసం ఈశ్వరయ్య ఇంటి వెనకాల నుండి గోడ దూకి బాత్రూమ్ దగ్గర జాక్కొని ఉన్నారు. ఉదయం 5.00 గం.లకు ఈశ్వరయ్య బాత్రూమ్ కి వెళ్లడానికి రాగా అతనిని గట్టిగా అధిమి పట్టి బొమ్మ తుపాకితో తల మీద కొట్టి చంపుతామని బెదిరించి , ఇంట్లోకి ఈడుచుకెళ్లి ఈశ్వరయ్య, అతని బార్యను కూడా కొట్టి గుడ్డ పేగులు నోట్లో కుక్కి వారిని కట్టేశారు. వారి వొంటి మీద ఉన్న బంగారు ఆబరణాలు, ఇంట్లో ఉన్న డబ్బులు దోపిడి చేసుకొని అక్కడి నుండి ఫారెస్ట్ మార్గం ద్వారా పారిపోయు తుమ్మెనలకు చేరుకున్నారు. అప్పటికే అక్కడ సహదేవ్, రత్నం మాణిక్యం లు ఉన్నారు. దర్యాప్తు లో బాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ ఆదేశానుసారం, జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యం లో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. పోలీసు విచారణలో కొందరు నిండుతులు దర్మపురి మండలం లోని తుమ్మెనల గుట్ట దగ్గర ఉన్నారని నమ్మకమైన సమాచారం మేరకు శుకరవారం తేదీ. 20.12.2024 ఉదయం 11.00 గం.లకు సహదేవ్ హొటల్ దగ్గర ఆరుగురు నింధితులను అదుపులోకి తీసుకొని పంచుల సమక్షంలో విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. పట్టుబడ్డ నిందితుల వివరాలు 1. మున్నేసుల శ్రీనివాస్ s/o లక్ష్మణ్, 29 సం, 2. చిప్పబత్తులతులసయ్య s/o బద్రయ్య, 3. బక్కెనపల్లి అరుణ్ s/o రమేశ్, 4యశోధా శ్రీనివాస్ s/o నర్సయ్య, 5. సైదు సహదేవ్s/o భీమయ్య, 6. రత్నం మాణిక్యం s/o శంకర్, పరారీ లో ఉన్న నిందితుని వివరాలు : 1. ముకునూరి కిరణ్ కుమార్ s/o బ్రహ్మయ్య ఇట్టి నేరం ను ఛేదించి నేరస్తులను పట్టుకోవడంలో పాల్గొన్న సీఐ వై. కృష్ణారెడ్డి, ఎస్సై లు కుమారస్వామి, సదాకర్, శ్రీదర్ రెడ్డి, దత్తాద్రి, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, కానిస్టేబుల్స్ గంగాధర్, శ్రీనివాస్, వెంకటేష్, ముత్తయ్య, సుమన్, రవి, రమేశ్ నాయక్, లింగారెడ్డి, శివ, పరమేష్, జలంధర్ మరియు టెక్నికల్ టీమ్ మహేశ్, మల్లేశ్ లను అభినందించి జిల్లా ఎస్పి అశోక్ కుమార్, ఐపిఎస్ అభినంధించి నగదు ప్రోత్సాహకం ను అధించినారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ధ్యాన శిక్షణ తరగతులు



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 20 (ప్రజా కలం) పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల్లోని ఒత్తిడి,ఆందోళన తగ్గించి, జ్ఞాపక శక్తి పెంపొందించుటకు, పరీక్షల పట్ల ఆందోళన తొలగించి ఉత్తమ ఫలితాల సాధనకై ఇంటర్ విద్యా సంచాలకుల ఆదేశాల మేరకు మూడు రోజుల ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని జగిత్యాల హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ధ్యాన శిక్షకులు మంచాల కిషన్ నిర్వహించారు. ధ్యాన శిక్షణలో భాగంగా మొదటిరోజు విద్యార్థులకు ధైర్యం ,ఆత్మవిశ్వాసం పెంపొందించుకొనుట,మానసిక ప్రశాంతతకు ధ్యానం,రెండవ రోజు నిర్మిలీకరణ, సమయపాలనా సద్వినియోగం, ధ్యానం- చైతన్యత మూడవ రోజున నిర్ణయాత్మక శక్తి - ధ్యానముతో సరియైన నిర్ణయాలు తీసుకునే విధానంలను వివరించారు. కళాశాల ప్రాంగణంలో సామూహికంగా విద్యార్థులందరిచే ధ్యానం చేయించారు. కళాశాల ప్రిన్సిపల్ రావులపల్లి వెంకటేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నిత్యజీవితంలో ధ్యానం చేయుటకు కొంత సమయాన్ని కేటాయించాలని తద్వారా ఆందోళనలు తొలగించబడి మానసిక ప్రశాంతత పొందుతారని, పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం ముగింపులో ధ్యాన శిక్షకులు మంచాల కిషన్ ను ప్రిన్సిపల్ శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

## మండల మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి

మంగపేట డిసెంబర్ 20(ప్రజా కలం ప్రతినిధి) ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌తో ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ అని రాజకీయ కక్షలతో కేటీఆర్ పై అక్రమ కేసులు బీఆర్ఎస్ పార్టీ ని కేటీఅర్ ను నవ్వుల పాలు చేయాలన్న లక్ష్యంతో, అక్రమ కేసులతో కక్ష సాధింపు లకు రేవంత్ సర్కార్ దిగుతుందని కెటీఆర్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ 420 హామిలు నేరవేర్చాలని ఎన్ని అక్రమ కేసులు పెట్టినా. ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా.. ఇలాంటి ఉడత ఊపులకు బెదిరేది లేదన్నారు. రాష్ట్రంలో నడుస్తోంది ప్రజాపాలన కాదని పోలీసు పాలన అన్నారు. ప్రశ్నిస్తే కేసులు నిలదిస్తే ఆరెస్ట్ లు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామిలను నేరవేర్చకుండా ప్రజలను ప్రక్క తోవా పట్టించేందుకే కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని మండల సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి అన్నారు.




# అమిత్ షా వైఖరికి నిరసనగా కాంగ్రెస్ నిరసన



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 20 (ప్రజా కలం)పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై బిజెపి నేత అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు మెట్పల్లిలో కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇండియా కూటమి సభ్యులు చేపట్టిన నిరసనను అడ్డుకొని ప్రతిపక్ష నేత, జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ పై దాడికి పాల్పడడమే కాక ఉద్దేశపూర్వకంగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసిన బిజెపి ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నిరసన కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి పట్టణంలోని అంబేద్కర్ పార్కులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, టిపిసిసి స్టేట్ కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ ఎండి. అవెజ్, మాజీ సర్పంచ్ నర్సాగౌడ్ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ మార్గం గంగాధర్, యూత్ కాంగ్రెస్ మండల విభాగ అధ్యక్షులు పుల్లూరి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాజా అజీముద్దీన్, ఉల్లెందుల రమేష్, బుర్ర మహేందర్, జాకీర్, ఎల్లేశ్ ఉన్నారు.

**అమిత్ షా దిష్టిబొమ్మ దహనం**

పార్లమెంట్ లో అమిత్ షా అంబేద్కర్ ను అవమానించినందుకు నిరసనగా ఇందిరానగర్ మాల సంఘ భవనం వద్ద మాల సంఘం నాయకులు అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని, అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు పొట్ట రాజేశ్వర్, సోమిడి రాజయ్య, గొరు మంతుల మారుతి, పర్స శ్రీనివాస్, ఇంద్రసేన అధ్యక్షుడు సోమిడి రఘు, గోపు సుధీర్, దిలీప్, దిబ్బ హనుమండ్లు, బత్తుల లక్ష్మణ్, కుల సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

**అమిత్ షాను భర్తరఫ్ చేయాలి**

పార్లమెంట్ లో కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరచడం వల్ల వేంపేట్ మాల సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యులు వేంపేట్ అంబేద్కర్ సర్కిల్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ దేశంలోని అన్ని వర్గాలకు, మహిళలకు హక్కులు కల్పించిన మహనీయుడని, రాజ్యాంగ నిర్మాణం కోసం తన సర్వస్వాన్ని కోల్పోయిన భారతరత్న, ప్రపంచ మేధావి ని అవమానపరచిన అమిత్ షా ను భర్తరఫ్ చెయ్యాలని డిమాండ్ చేసారు.

# మట్టితో శ్రీనివాస రామానుజన్



మంగపేట, డిసెంబర్ 20(ప్రజా కలం ప్రతినిధి) ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట హైస్కూల్ పదో తరగతి చదువుతున్న కర్రీ గౌరీ శంకర్ రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థి తన ప్రతిభతో మట్టితో శ్రీనివాస రామానుజన్ ప్రతిమను అద్భుతంగా రూపొందించారు. విద్యార్థి గౌరీ శంకర్ మాట్లాడుతూ..భారతదేశం గర్వించదగిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ రూపాన్ని మట్టితో రూపొందించే ప్రతిభ నాకున్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను అన్నారు. నా తల్లిదండ్రులు ప్రోత్సాహంతో ఈ ప్రతిభ నేను మెరుగుపరచుకుంటూ శ్రీనివాస రామానుజన్ ప్రతిమను రూపొందించడానికి కారణమైంది. మా తండ్రి చిత్ర కళాకారుడు కావడంతో ఈ కళలో నాకు ఆసక్తి ఏర్పడింది అని అన్నారు. అందరికీ శ్రీనివాస రామానుజన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్రమంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి

## - రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు డిమాండ్..



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 20 (ప్రజా కలం ప్రతినిధి )


కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించే రీతిలో సాక్షాత్తు నిండు సభలో కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించడం పట్ల ప్రతిపక్ష ఇండియా కూటమి పార్లమెంటు సభ్యులు పార్లమెంట్లో తమ నిరసనను తెలుపుచుండగా కాంగ్రెస్ అగ్రనేత విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై అక్రమంగా కేసు నమోదు చేశారని ప్రతిపక్షాల గొంతు నొక్కి రాజ్యాంగ స్వరూపాన్ని సమూలంగా మార్చే ప్రయత్నంలో భాగమే ఈ అక్రమ కేసులని జువ్వాడి కృష్ణారావు అన్నారు రాహుల్ గాంధీ ఇతరులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకొని కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూడా శ్రీకాంత్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంగాధర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బోరిగం రాజు ఉపాధ్యక్షుడు ఎల్లల వెంకటరెడ్డి ముక్కర వేణుగోపాల్ లెక్కన నర్సక్క గంగాధర్ రాజేష్ గుమ్మల రమేష్ రామానుజన్ నెల రమేష్ శ్రీనివాస్ రాజు సాగర్ మహిపాల్ అశోక్ నరేష్ హరీష్ యాదవ్ ఇట్టెడి శ్రీనివాస్ భూష రాజేశ్వర్. బండి రాజేష్. జలేష్. లింగంపల్లి గంగాధర్. తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల నూతన మండల

# కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

## - జిల్లా కోశాధికారి కాసం సంతోష్ జిల్లా కార్యవర్గ సభ్యులు వడకాపురం అశోక్ ఆధ్వర్యంలో

ఎండపల్లి, డిసెంబర్ 20 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్షేత్ర స్థాయి సహాయకుల ( ఫీల్డ్ అసిస్టెంట్ ) ల నూతన మండల కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక ( ఐఎన్టీయూసీ అనుబంధం ) జగిత్యాల జిల్లా కోశాధికారి కాసం సంతోష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్కాపురం అశోక్ ఆధ్వర్యం లో ఎండపల్లి మండల కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గజ్జెల రాజేష్ ( గొడిశెలపేట ) ఉపాధ్యక్షునలుగా జుంజుంపల్లి సురేష్ ( చర్లపల్లి ) ప్రధాన కార్యదర్శిగా దమ్మాల సురేష్ ( మారేడుపల్లి ) కోశాధికారిగా ఆషాడపు సరిత ( సూరారం) లతోపాటు గౌరవ సలహాదారునిగా బొంగాని శ్రీనివాస్ గౌడ్ ( రాజారాంపల్లి ) కార్యవర్గ సభ్యులుగా టి శ్రీనివాస్ ఎస్ రాజ లింగయ్య పొన్నం రాజయ్య కె వెంకన్న కే సరోజ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన మండల కమిటీ అధ్యక్షులు గజ్జెల రాజేష్ తెలిపారు.



ప్రజాకలం
◆ ఉమ్మడి కరీంనగర్ ◆
శనివారం, డిసెంబర్ 21, 2024
కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి


## ఉచిత షుగర్ పరీక్షలు



ఎండపల్లి, ధర్మారం డిసెంబర్ 20 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం లో లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యం లో ఉచిత షుగర్ పరీక్షలు (డయా బెటిస్) టెస్టింగ్ క్యాంప్ శుక్రవారం రోజున ఉడిపి హెూటల్ ఆవరణ లో గల శ్యామల నర్సింగ్ హెూమ్ ధర్మారం లో 265 మందికి ల్యాబ్ టెక్నీషియన్ సతీష్ ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. షుగర్ తో బాధపడుతున్న వారికి పాటించవలసిన ఆహారం అలవాటులతో పాటు 35 మంది కి షుగర్ డిటెక్టివ్ అయిన వారిని హాస్పిటలకు రావాల్సిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి, సెక్రటరీ ఎండి ముజాహిద్ ట్రెజరర్ కట్ట రమేష్, నాడెం శ్రీనివాస్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ చింత పండు నర్సింగం లయన్స్ క్లబ్ సభ్యులు అక్కెనపల్లి చంద్రయ్య, కె మనోహర్ మరియు కాంగ్రెస్ నాయకులు బొల్లి స్వామి, ఒరం చిరంజీవి వ్యాపారవేత్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## వైభవంగా గంగా గౌరీ శంకరుల కళ్యాణం

### లోక కళ్యాణం కోసం శాంతి యజ్ఞం
### ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు
### అన్నప్రసాదం ఏర్పాటు చేసిన అభివృద్ధి కమిటీ

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 20 (ప్రజా కలం ప్రతినిధి )

మండలంలోని ఎర్దండి గ్రామంలో గోదావరి నదిపై ఉన్న గంగా గౌరీ శంకరుల ఆలయంలో 22వ వార్షిక ఉత్సవాలు ఘనంగా జరిగాయి శుక్రవారం అర్చకులు ఓంకార్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారి అలయ మండపంలో లోక కళ్యాణం కోసం శాంతి యజ్ఞం నిర్వహించారు. అనంతరం గంగా గౌరీ శంకరుల ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. కళ్యాణ మండపంలో వేదమంత్రో చరణ మధ్య కళ్యాణం నిర్వహించారు.మహిళలు అమ్మవారి కీ స్వామివారికి ఓడి భియ్యం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించారు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తుల అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది. కాగా తహశీల్దార్ ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు జువ్వాడీ కృష్ణా రావు,ఎఎంసి చైర్మన్ లు కున గోవర్ధన్, భోరిగాం రాజు,ఎంఎంసి వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి లు ప్రత్యేక పుజలు నిర్వహించారు. అనతరం పలువురిని అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈకార్యక్రమంలో దేవదాయశాఖ ఇఓ విక్రమ్ గౌడ్ ,అర్చకులు ఓంకార్ శర్మ,గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సాన గంగారెడ్డి,అభివృద్ధి సభ్యులు బెల్లల నరేష్, గాదె రాజన్న,జిందం గంగాధర్,నిరటి రథన్,అవుట్ల సత్యం, ఉత్సవ కమిటీ సభ్యులు అక్కిన పెళ్ళి శంకర్,కల్లెడ గంగాధర్,దాసరి రాజన్న, భక్తులు దాసరి గంగనర్సయ్య,అవుట్ల లక్ష్మణ్, కున రాకేశ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.







## అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి

మంగపేట డిసెంబర్ 20(ప్రజా కలం ప్రతినిధి) మంగపేట మండల కేంద్రంలోని బి అర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వాక్యాలపై నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మైల జయరాం రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా కేంద్ర హెూం మంత్రి అయినా అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేయడం సిగ్గుచేటని అన్నారు సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతి రంగాల జాతి నిర్మాణం కోసం పాటుబడిన అంబేద్కర్ మత విశ్వాసాలు మీద ఆధారపడిన దైవభావనతో పోల్చి తక్కువ చేయడం మనువాద లక్షణం అని అన్నారు అదేవిధంగా దేశంలోని సుబ్బండ వర్గాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశాజ్యోతి అని అయన జోలికి గాని రాజ్యాంగం జోలికి గాని వస్తే దేశంలోని పీడితులు, దళితులు, బహుజనులు,సమస్త సబ్బండ వర్గాలు ఓటు ద్వారా తగిన సమయంలో బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు భారతదేశ రాష్ట్రపతి హెూం మంత్రి అమిత్ షాను వెంటనే కేంద్ర హెూం మంత్రి పదవి నుంచి తొలగించి



దేశ ప్రజలకు క్షమాపణ చెప్పించాలి లేనియెడల అన్ని కులాల ప్రజా సంఘాలు పార్టీలు అంబేద్కర్ సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి జిల్లా హ్యూమన్ రైట్స్ చైర్మన్ బండా జగన్మోహన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు పగిడిపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాదా మల్లయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ ఎంపెల్లి సమ్మయ్య నర్రా శ్రీధర్ సయ్యద్ హుస్సేన్ టివి హిదాయతుల్లా ఎల్పి రవి, బసారికారి హరికృష్ణ ఎంపెల్లి వీరస్వామి కోడం లక్ష్మీపతి పాల్గొన్నారు.

## మార్చి నాటికి పట్టణ అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
### - మున్సిపాలిటీ పరిధిలో జీతాల చెల్లింపు ఆలస్యం కాకుండా చర్యలు
### - మంథని,సుల్తానాబాద్ మున్సిపాలిటీ పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,డిసెంబర్ 20:(ప్రజాకలం ప్రతినిధి)పట్టణాలలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో మార్చి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని,సుల్తానాబాద్ మున్సిపాలిటీ పని తీరు పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పట్టణాలలో రోడ్ల పై చెత్త లేకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని,రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా చూడాలని అన్నారు.మంథని,సుల్తానాబాద్ పట్టణాలలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద మంజూరైన రోడ్లు,డ్రైయిన్,ఇతర అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో మార్చి నాటికి పూర్తి చేయాలని,రోడ్డు విస్తరణ మొదలగు అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న విద్యుత్ పోల్స్ ను విద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తొలగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పట్టణాలలో ఆస్తి పన్ను,ట్రేడ్ లైసెన్స్ పూర్తి స్థాయిలో వసూలు




చేయాలని,మున్సిపాలిటీలలో పని చేసే సిబ్బందికి జీతాల చెల్లింపు లేట్ కాకుండా చూడాలని అన్నారు.ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అన్నారు.సుల్తానాబాద్ లోని డివైడర్ లలో మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ పట్టణానికి డంప్ యార్డ్ ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని తహసిల్దార్ తో ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.ఈ సమావేశంలో సుల్తానాబాద్ ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా అరికట్టాల్సిందే...

### - జిల్లా టాస్క్ పోర్స్,రెవెన్యూ, పోలీస్, మైనింగ్, ఫారెస్ట్, రవాణా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం - జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్



జగిత్యాల డిసెంబర్ 20 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

శుక్రవారం రోజున కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా టాస్క్ ఫోర్స్ రెవెన్యూ పోలీస్ మైనింగ్ ఫారెస్ట్ మరియు రవాణా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న మండలాల వారిగా వివరాలను తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ లేని ట్రాక్టర్లు ఎన్ని ఉన్నాయి . అక్రమ ఇసుక రవాణా ఏ సమయంలో ఎక్కువ జరుగుతుంది వంటి వివరాలు అధికారులు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇసుక టాక్స్ ప్రకారం ఇంప్రూమెంట్ చేయాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్ధరాత్రి వేళలో అక్రమ ఇసుక జరుగుతున్న మండలాలలో పాయింట్స్ గుర్తించి చెక్ పోస్ట్ ,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ సమన్వయంతో అక్రమ ఇసుకను జరుగుతున్న మండలాలు మైనింగ్ కాకుండా పట్టుకుని వాహనాలను సీజ్ చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ట్రాన్స్పోర్టరు గాని ఎమ్మార్వోలు ఆర్డీవోలు, అక్రమ ఇసుక జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాలసీ ప్రకారం జిల్లాలో ఇసుక లీగల్ మాత్రమే ట్రాన్స్పోర్ట్ కావాలని ఇల్లీగల్ ఇసుకను పూర్తి స్థాయిలో రవాణాన్ని తగ్గించాలని అధికారులకు ఆదేశించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక టాక్స్ ప్రకారం ఇంప్రూమెంట్ చేయాలని ఎక్కడెక్కడ అయితే అవసరం ఉంటుందో అక్కడ పోలీస్ శాఖ సమన్వయంతో చెక్ పోస్టు ఏర్పాటు చేయాలని. అలాగే చలానా కట్టిన వారికి ఇసుక అనుమతి ఇవ్వాలని తెలిపారు. ట్రాక్టర్లు పత్రాలు లేని లైసెన్స్ గాని లేని వాహనాలను వాళ్ళు ఏ వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించిన పత్రాలు లేకుంటే వాహనాలను బయట తిరుగుతే చేక్ చేసి సీజ్ చేయాలని పోలీస్ శాఖకు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ డిమాండ్ సప్లై పరంగా అక్రమ ఇసుక మైనింగ్ జరుగుతున్న మండలాలు పకడ్బందీగా నిగా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.ఇక్కడైతే అక్రమ ఇసుక మైనింగ్ జరుగుతుందో అక్కడ చెక్పోస్ట్ లు ఏర్పాటు చేసి 24/ 7 పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎస్పీ మరియుఅదనపు, కలెక్టర్ బి ఎస్ లత, జిల్లా మైనింగ్ అధికారి ఏ డి జై సింగ్ ఆర్డీవోలు, మధు సుధను,జివాకర్ రెడ్డి , శ్రీనివాస్, డీఎస్పీలు ఫారెస్ట్ మరియు రవాణా శాఖ సంబంధిత జిల్లా పాల్గొన్నారు.

## మహిళా సంఘాల పని తీరు మెరుగు పర్చాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - 3 నెలలో మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలు
### ఎన్.పి.ఏ తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు - స్వశక్తి మహిళా సంఘాల బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యం చేరుకోవాలి
### స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన పాల్గొన్న జిల్లా కలెక్టర్.



పెద్దపల్లి,డిసెంబర్ 20:(ప్రజాకలం ప్రతినిధి)జిల్లాలో ఉన్న మహిళా సంఘాల పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పెద్దపెల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి 9102 మహిళా సంఘాలకు సుమారు 478 కోట్ల రుణాల మంజూరు చేయడం లక్ష్యం కాగా,ఇప్పటి వరకు 3898 సంఘాలకు 322 కోట్ల 68 లక్షలు మంజూరు చేయడం జరిగిందని,నిర్దేశిత లక్ష్యంలో 67.51శాతం రుణాలు మంజూరు చేసామని అన్నారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యంలో పెండింగ్ బ్యాంకు లింకేజీ రుణాలను మార్చి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.పెద్దపెల్లి జిల్లాలో ఉన్న ఎన్.పి.ఏ లను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్.పి.ఏ లు అధికంగా ఉన్న సీసీ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నెల రోజులలో వాటిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల గ్రేడింగ్ 3 నెలల కాలంలో పెంచేందుకు చర్యలు తీసుకోవాలని,గ్రేడింగ్ ఈ ఉన్న స్వశక్తి మహిళా సంఘాల పై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని బి, లేదా ఏ గ్రేడింగ్ వచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని మహిళా సంఘాలలో నూతనంగా మహిళలను జాయిన్ చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.స్త్రీ నిధి రుణాల రికవరీ పై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్,అడిషనల్ డి ఆర్ డి ఓ రవికుమార్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## 42 పడకల ఆసుపత్రిని ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న 42 పడకల ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి,డిసెంబర్ 20:(ప్రజాకలం ప్రతినిధి)నూతనంగా నిర్మాణం చేపట్టిన 42 పడకల ఆసుపత్రి భవనాన్ని ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న 42 పడకల ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలో ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రి ప్రాంగణంలో మరో 42 పడకల ఏర్పాటు చేసేలా భవన నిర్మాణం జరుగుతుందని,వీటి పనులను జనవరి 2025 లోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.ఆసుపత్రి నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని,ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పనులు వేగవంతంగా జరగడంతో పాటు నాణ్యత అంశం లోనూ ఎక్కడ రాజీ పడవద్దు అని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ తనిఖీలలో టీఎన్.ఎమ్.ఐ.డీసీ. ఈఈ ఏ.రవీందర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**- పల్లీలు అమ్ముకునే దివ్యాంగురాలికి రూ.లక్ష రుణం**



ఖమ్మం డిసెంబర్ 20(ప్రజా కలం న్యూస్) ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ జహీర్ పుర చౌరస్తాలో దివ్యాంగురాలు డుంగ్రోత్ కమల నాలుగు చక్రాల బండిపై పల్లీలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఖమ్మం నగరంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యటిస్తున్న సందర్భంలో దివ్యాంగురాలు కమలమ్మ పల్లీ బండి వద్ద కారులో ఆగారు. కలెక్టర్ అంటే ఎవ్వరో తెలియని కమల పల్లీలు కావాలా సార్ అని ఆడగటంతో. ఓ చిరునవ్వు నవ్వారు. దివ్యాంగురాలు కమల కుటుంబ పరిస్థితిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నేను మా అమ్మ మాత్రమే ఉన్నాం సార్ అంటూ తన దుర్భర జీవితాన్ని వివరించింది. స్పందించిన కలెక్టర్.. నీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మాటా ఇచ్చి వెళ్లారు. తర్వాత కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు ఫోన్ చేసిన కలెక్టర్, జమలమ్మకు రుణం అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. దీంతో మెప్మా డీఎంసీ సుజాత, టీఎంసీ సుజాత, సీవో రోజా ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న బ్యాంక్ తో మాట్లాడి కేవలం ఐదురోజుల్లోనే రూ.1లక్ష వ్యాపార రుణం చెక్కును గురువారం అందించారు. త్వరలో కమలతో కూరగాయాల వ్యాపారం ఏర్పాటు చేసేందుకు కార్యచరణ చేశారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి



మధిర డిసెంబర్ 20 (ప్రజా కలం ప్రతినిధి) మధిరలోని కాంగ్రెస్ కార్యాలయం నందు భట్టి కృషితో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీలో భాగంగా ఖాజీపురం గ్రామానికి చెందిన ఆయేషా కు మంజూరు అయిన చెక్కును ఆమె తండ్రి కరీముల్లా అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణు , కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల నాయకులు చిట్టిబాబు హరిబాబు మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఆయేషా కమాల్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కరిముల్లా గ్రామ కాంగ్రెస్ నాయకులు సలీం మొదలగు వారు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన ఎంపీడీవో

డిసెంబర్ 20, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి)
శుక్రవారం పర్వతగిరి మండలంలోని వడ్లకొండ, రావూర్, పెద్దతండ, దూప తండ, అన్నారం షరీఫ్ గ్రామాలను ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ ఎంపీఓపాక శ్రీనివాసులు సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులకు రోజుకు 30 నుండి 50 ఇళ్ల వరకు పూర్తి చేయవలెనని సర్వేను వేగవంతం చేసి పూర్తి స్థాయీ సమాచారం నమోదు చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేయవలెనని తెలిపారు.



## విద్యార్థులలో పఠనం,గణితం సామర్థ్యాలను పెంచేందుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష - ప్రాథమిక విద్య పటిష్టం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**ఓదెల లో శ్రీరాంపూర్ మండలం ఉపాధ్యాయులతో కాఫీ విత్ టీచర్స్ కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి,డిసెంబర్ 20:(ప్రజాకలం ప్రతినిధి)ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు కల్పించాలని,వారిలో పఠనం,గణితం సామర్థ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నాను.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఓదెల ,శ్రీరాంపూర్ మండలాల ఉపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కాఫీ విత్ ఉపాధ్యాయుల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,విద్యార్థులలో పఠనం,గణిత సామర్థ్యాలు పెంచాలని కలెక్టర్ తెలిపారు.పాఠశాలలో బోధన విధానంలో ఉన్న లోపాలను సవరించుకొని మీ పాఠశాలలోని 80 శాతం పిల్లలలో పఠన,గణిత సామర్థ్యాలు పెంచినట్లయితే



జిల్లా స్థాయిలో పాఠశాల ఉపాధ్యాయులకు ప్రోత్సాహక సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలపడం జరిగింది. విద్యార్థులలో సామర్థ్యాలను పెంచుటకై మధ్యాహ్నం షెడ్యూల్ లో ఏడు,ఎనిమిది పీరియడ్స్ ను రిమీడియట్ బోధనను నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంకుగా మార్పు



**- చైర్మన్ ప్రతాపరెడ్డి**

హనుమకొండ డిసెంబర్ 20 ప్రజా కలం ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ జనవరి 1 నుండి తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంకుగా మారబోతుందని బ్యాంకు చైర్మన్ ప్రతాపరెడ్డి తెలిపారు.శుక్రవారం హనుమకొండలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు బ్యాంకు పేరులో మార్పు కారణంగా బ్యాంకులో ఏదైనా సమస్య ఉంటే వినియోగదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు.ప్రభుత్వ 'వన్ స్టేట్-వన్ ఆర్ఆర్బీ' లక్ష్యంలో భాగంగా భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్) ఉత్తర్వు ద్వారా 2025 జనవరి 1 నుంచి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీవీబీ) తెలంగాణ గ్రామీణ బ్యాంకులో (టీజిబి) విలీనం చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని,ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీవీబీ) సంబందించిన 493 శాఖలు తెలంగాణ గ్రామీణ బ్యాంకు (టీజీబీ)లో విలీనం కానున్నాయి.ఈ ప్రక్రియలో తలెత్తే సాంకేతిక సమస్యల కారణంగా,మా బ్రాంచ్ ఆపరేషన్స్,ఆన్ లైన్ బ్యాంకింగ్ సర్వీసెస్ %ఖా×,ాువీ%, మొబైల్ బ్యాంకింగ్,ఇంటర్నెట్ బ్యాంకింగ్ మొదలైనవి మరియు అన్ని కస్టమర్ సర్వీస్ సెంటర్లు (%జుూా%) లావాదేవీలు తేదీ: 28-12-2024 నుండి 31-12-2024 వరకు అందుబాటులో ఉండవని వినియోగదారులు ఈ నెల 27వ తేదీలోగా తమ లావాదేవీలను పూర్తి చేసుకోవాలని,జనవరి 1,, 2025 నుంచి ఈ సర్వీసులు యథావిధిగా నడుస్తాయి.కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసర లేదని కస్టమర్లందరూ మాకు సహకరించి వారి ఆర్థిక లావాదేవీలను 27.12.2024 లోపు పూర్తి చేసుకోవాలని కస్టమర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ ప్రతాపరెడ్డి,రీజినల్ మేనేజర్ దయాకర్,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## చిల్పూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన..వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

హనుమకొండ డిసెంబర్ 20 ప్రజా కలం ప్రతినిధి
పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే రీతిలో స్టేషన్ అధికారులు వ్యహరించవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం చిల్పూర్ పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు.ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు.స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే పెండింగి కేసులు,నిందితుల అరెస్ట్,రౌడీ షీటర్ల వివరాలు,రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ కేసులు,వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు.అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన రోడ్డు మార్గంలో




రోడ్డు ప్రమాదాల నివారణ కై రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని,అలాగే ట్రాన్స్ఫార్మ్ దొంగతానాల నిర్వరణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని,పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి.ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలని,ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు నీజాయితీ తో పనిచేయాలన్నారు.ఈ తనిఖీల్లో ఎ.ఎస్పీ మానాన్ భట్, ఘన్పూర్ ఏసీపీ భీం శర్మ,సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్.ఐ నవీన్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవు.. సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా



హనుమకొండ డిసెంబర్ 20 ప్రజా కలం ప్రతినిధి వరంగల్ మహానగరంలో నేరాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని నిందితులు ఎంత వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని హనుమకొండ సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా అన్నారు.. శుక్రవారం హనుమకొండ లోని(సుబేదారి)హౌసింగ్ బోర్డ్ కాలనీలో హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి,ముగ్గురు ఇన్స్పెక్టర్లతో కలసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సైబర్ క్రైమ్,మైనర్ బాలురు వాహనాలు నడవటం, నేరాలు,అసాంఘిక కార్యకలాపాలు డ్రగ్స్,గంజాయి ఇతర నేరాలు జరుగుతున్నాయా,ఎవరైనా అనుమానం పట్ల కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చని స్థానిక కాలనీ వాసులకు అవగాహన కల్పించారు.కార్డెన్ సెర్చ్ లో సరైన పత్రాలు లేని వాహనాలు 20 టూ వీలర్స్,6 ఆటోలు సీజ్ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సుబేదారి ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి,హన్మకొండ ఇన్స్పెక్టర్ వై సతీష్,యూనివర్సిటీ ఇన్స్పెక్టర్ రవికుమార్ ,10సబ్ ఇన్స్పెక్టర్లు ,100 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ లో ఐ టీ ఎం యూనివర్సిటీ నుండి ప్రత్యేక అడ్మిషన్లకు ఆహ్వానం..

హనుమకొండ డిసెంబర్ 20 ప్రజా కలం ప్రతినిధి
స్మార్ట్ ఛాయిస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ వరంగల్ నుండి ఐ టీ ఎం యూనివర్సిటీ ప్రత్యేక దక్షిణ భారత దేశ అడ్మిషన్ భాగస్వామిగా స్మార్ట్ ఛాయిస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్,ఎస్ ఆర్ నగర్ హైదరాబాద్ లో అడ్మిషన్ 2025 -26 నిర్వహించడానికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం. ఐ టీ ఎం యూనివర్సిటీ 2025-26 అకాడమిక్ సంవత్సరం కోసం అండర్ గ్రాడ్యుయేట్,పోస్ట్ గ్రాడ్యుయేట్, డాకోరల్ ప్రోగ్రామ్స్ కోసం అడ్మిషన్స్ ప్రకటించడం కోసం చాలా ఉత్సాహంగా ఉంది.కాంతి వంతమైన మనస్సులను పెంపొందించే వారసత్వం కలిగిన ఐ టీ ఎం యూనివర్సిటీ విద్యార్థులను శక్తివంతమైన శిక్షణను అందిస్తున్నాం. అభ్యసించే



విద్యార్థులు,నైపుణ్యం, విష్కరణ,నాయకత్వం కోసం రూపొందించిన వివిధ రంగాలలో ఉన్న అకాడమిక్ కోర్సులను ఎంచుకోవచ్చు.ఈ కార్యక్రమంలో ఐ టీ ఎం యూనివర్సిటీ అడ్మిషన్ డైరెక్టర్ రవి శర్మ,స్మార్ట్ ఛాయిస్ ఎడ్యుకేషన్ సర్వీస్ ఎండి కృష్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

## గణిత ఉపాధ్యాయురాలు కే.అనితకు ప్రత్యేక అభినందనలు

**- జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి**

**- 3వ సారి రాష్ట్ర స్థాయి గణిత సెమినార్ కు జిల్లా ఉపాధ్యాయురాలి ఎంపిక**

పెద్దపల్లి,డిసెంబర్ 20:(ప్రజాకలం ప్రతినిధి)రాష్ట్రస్థాయిలో జరిగే గణిత సెమినార్ కు ఎంపికైన పెద్దపల్లి జిల్లా గణిత ఉపాధ్యాయురాలు కే.అనిత ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రాచీన వేద గణితం నుండి నేటి క్వాంటం కంప్యూటర్ ముఖ్య అంశముతో భాగంగా ప్రాచీన భారతీయ గణిత శాస్త్రవేత్తలు చేసిన కృషి వారు కనుగొన్న సూత్రాలు,నేటి తరగతి బోధనకు ఏ విధంగా అన్వయించాలి,విద్యార్థులను గణితము పట్ల ఏ విధంగా ఆసక్తి కలిగించి వారు గణితంలో ముందంజ ఉండేటట్లుగా చేసే విధానాలు అనే



అంశము పై కే.అనిత సెమినార్ పత్రము ఎంపిక కాబడిందని జిల్లా విద్యాధికారి తెలిపారు.వరుసగా రెండవ సారి పెద్దపల్లి జిల్లాకి చెందిన గణిత ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి గణిత సెమినార్ కు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఎంపిక కాబడిన గణిత ఉపాధ్యాయులు డిసెంబర్ 21న హైదరాబాద్ లోని రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ లోని గోదావరి భవన్ లో తమ సెమినార్ ప్రదర్శించాల్సి వస్తుందని అన్నారు.రామగుండం మండలం యుపిఎస్ దుర్గయ్యపల్లి లో డేపుటేషన్ పై తన విధులు నిర్వహిస్తున్న కే.అనిత నిరంతర గణిత విద్యార్థిగా వినూత్న గణితోపకరణాలు చేసే దిశగా ప్రత్యేకత సాధించారని,ఇటీవల జరిగిన జవహర్ లాల్ బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024 లో భాగంగా జిల్లా స్థాయిలో ప్రైమరీ విభాగంలో వీరి పాఠశాల నుండి గణిత మోడలింగ్ అండ్ కంప్యూటింగ్ లో ప్రథమ స్థానం గెలుచుకున్నారని,ప్రాథమిక దశ నుండే గణితం పట్ల ఆసక్తిని పెంపొందించే లాగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పరకాల ఎస్సీ కళాశాల బాలికలకు దుప్పట్లు పంపిణీ చేసిన ఏసిపి సతీష్ బాబు



డిసెంబర్ 20, ప్రజాకలం ప్రతినిధి, పరకాల. పరకాల పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులు చలి తీవ్రత ఎక్కువ అవడంతో ఇబ్బంది పడుతున్న విద్యార్థినుల సమస్యలను తెలుసుకొన్న స్వేరోస్ ఇంటర్నేషనల్, అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు శనిగరపు రాజేంద్ర ప్రసాద్, బొట్ల నరేష్ లు స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ, షైన్ విద్యాసంస్థల చైర్మన్ కుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లగా విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడానికి ముందుకు రావడం జరిగింది. ముఖ్య అతిథిగా వచ్చిన పరకాల ఏసిపి సతీష్ బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, కళాశాల వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీరించి అనుకున్న లక్ష్యం నెరవేర్చుకునే దిశగా ప్రయాణం కొనసాగించాలని అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్ విద్యార్థుల అవసరాల కోసం తన వంతుగా ప్రతి నెల 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ శనిగరపు సాంబయ్య, మంద మనోజ్, శనిగరపు సాజన్, దొగ్గేలా వినయ్, బొచ్చు రాజు, సతీష్, హాస్టల్ సంక్షేమ అధికారి ప్రశాంతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడుజిల్లాలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన

ఖమ్మం డిసెంబర్ 20( ప్రజా కలం న్యూస్ )ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో శనివారం పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి బయలుదేరి ఉదయం 9 గంటలకు కల్లూరు చేరుకుంటారు. అక్కడ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ పథకం మోడల్ ( నమూనా ) గృహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత జిల్లాలో పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరవుతారు. ఈ మేరకు ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి శుక్రవారం రాత్రి ఓ ప్రకటన వెలువడింది.క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ కొప్పుల.చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొర్రా.రాజశేఖర్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోసూరి.శ్రీనివాస్,భూక్యా.సురేష్ నాయక్ లబ్దిదారులకు చెక్కులను అందించారు. ఖమ్మం జిల్లా లో 50 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమామ్,రాధ కృష్ణ,రంజిత్ ,అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన పల్లెముల దానమ్మ వారి కుటుంబానికి కానిస్టేబుల్ సునీత సహాయం

మధిర డిసెంబర్ 20( ప్రజా కలం ప్రతినిధి) మధిర మండలం దెందుకూరు గ్రామవాసి పల్లెల దానమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబానికి దెందుకూరు జీవముగల దేవుని ప్రార్థన మందిరం పాస్టర్ వి నెల్సన్ కుమార్తె ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వి సునీత పల్లెముల వెంకటేశ్వర్లు కుటుంబానికి వారు వంతు సహాయంగా 5000 రూపాయలు పల్లెముల వెంకటేశ్వర్లు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కానిస్టేబుల్ సునీత మాట్లాడుతూ గత సంవత్సరం చర్చిలో ఇచ్చిన మాట ప్రకారంతన వంతు సహాయం దెందుకూరు ఎస్సీ కాలనీలో ఆర్థికంగా వెనకబడిన వారికి తన వంతు సహాయంఅందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లుగారు మరియు పగిడిపల్లిడేవిడ్ శ్రీనివాసరావు కందుకూరీ నాగబాబు కొనకాల అబ్రహం కొండూరి రాజేష్ నాగేశ్వరావు మణెమ్మ తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్త్ రఫ్ చేయాలి

### నవాబుపేట అంబేద్కర్ యువజన సంఘనాయకులు



వికారాబాద్ డిసెంబర్ 20(ప్రజాకలం ప్రతినిధి ): రాజ్యసభ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖమంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేసి,జాతికి బేషరతుగా మోడీ, అమిత్షాలు క్షమాపణ చెప్పాలని నవాబుపేట అంబేద్కర్ యువజన సంఘానాయకులు అన్నారు.శుక్రవారం నవాబ్ పేట్ మండల కేంద్రంలో మండల అంబేద్కర్ యువజన సంఘ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దళితుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా రాజ్యాంగ విలువలను ఉల్లంఘించడమే అన్నారు.దళితులు,అణగారిన వర్గాలకు అంబేద్కర్ పై ఉన్న అపారమైన గౌరవాన్ని తగ్గించేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ నాయకులు శామయ్య,ఏసు దాసు,సుధీర్,లక్ష్మణ్,రత్నం, నర్సిములు,పాండురంగం,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్లో యాప్స్‌లో పెట్టుబడి పెట్టొద్దు మోసపోవద్దు

ప్రజాకలం ప్రతినిధి బూర్గంపహాడ్ డిసెంబర్ 20: ఆన్లైన్ యాప్ లలో పెట్టుబడి పెట్టొద్దు మోసపోవద్దు అని బూర్గం పహాడ్ ఎస్ఐ రాజేష్ అన్నారు. ఈ మేరకు




శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా చాలామంది ఇటీవల కాలంలో ఆన్లైన్ యాప్ లలో పెట్టుబడి పెడుతున్నారని ఆ పెట్టుబడి పెట్టే క్రమంలో డబుల్ వస్తుందని అత్యాశ పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. ఎక్కువ డబ్బు ఆశ చూపించి మోసం చేసే అవకాశం ఉందని ఎవరు కూడా ఆ యాప్ లలో పెట్టుబడి పెట్టొద్దని సూచించారు సైబర్ నేరగాళ్లు ఈ రకమైన వివరాలను మీ ద్వారా వ్యక్తిగత వివరాలు సేకరించి తరువాత మీ ఖాతాల లోని డబ్బును మళ్లించే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన కోరారు. బ్యాంకు లింకుల తో కూడిన మెసేజ్లు వాట్సప్ ల లో వచ్చిన తొందరపడి ఆ లింకులు టచ్ చేయొద్దని అటువంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు సైబర్ నేరగాళ్లు పోలీస్ అధికారులమని చెప్పి మీరు ఆఫీస్ లో ఉన్నారు ఈ కేసులో ఉన్నారని బెదిరించిన డబ్బులు పంపించాలని బెదిరించిన అపరిచిత వ్యక్తులు ఫోన్ ద్వారా సమాచారాన్ని అడిగినట్లయితే అటువంటి వారి పట్ల చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా ప్రజాకవి కాళోజీ సినిమా ప్రదర్శన

### సినిమా డైరెక్టర్ ప్రభాకర్ జైనీ




ములుగు జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 20 ప్రజాకలం:– తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి సహకారం తో "ప్రజాకవి కాళోజీ " సినిమా ను ములుగు జిల్లా కేంద్రం లోని తిరుమల కళామందిరులో ఈ నెల 23 నుండి 29 వరకు ప్రతిరోజు ఉదయం సమయంలో విద్యార్థుల కోసం ఉచితంగా ప్రదర్శించబడుతుందని సినిమా డైరెక్టర్ ప్రభాకర్ జైనీ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులను విద్యాశాఖ డైరెక్టర్ ఈ వీ నర్సింహా రెడ్డి (ఐ.ఏ. యస్ ) ఇప్పటికే ములుగు జిల్లా డీఈఓ కు పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజాకవి కాళోజీ జీవితం చరిత్ర నేటి విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశ్యం తో ఆయన పేరు తో తీసిన ఈ సినిమా ను విద్యార్థుల కోసం ఉచిత ప్రదర్శన చేస్తున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు . జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు సైతం తమ తమ పాఠశాల విద్యార్థులకు ప్రజాకవి కాళోజీ సినిమా చూపించే విదంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు.

## ఖమ్మం ఏం పి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం డిసెంబర్ 20(ప్రజా కలం న్యూస్) ఖమ్మం ఏం పి క్యాంప్ కార్యాలయంలో శుక్రువారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ చెక్కులను ఏం పి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ కొప్పుల.చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొర్రా.రాజశేఖర్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోసూరి.శ్రీనివాస్,భూక్యా.సురేష్ నాయక్ లబ్దిదారులకు చెక్కులను అందించారు. ఖమ్మం జిల్లా లో 50 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమామ్,రాధ కృష్ణ,రంజిత్ ,ఆఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.



### సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు కోసం

## అసెంబ్లీలో చర్చించి అమలు చేయాలి

### - సిఐటియు మెండె శ్రీనివాస్, ఆర్జి 1, కార్యదర్శి

గోదావరిఖని : గోదావరిఖనిలోని ఏరియా వర్క్ షాప్ లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గోడ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది, మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ అసెంబ్లీ, సింగరేణి ఎన్నికలలో ఇప్పుడున్న పాలక ప్రభుత్వం సింగరేణి కార్మికులకు సొంతిల్లు అమలు చేస్తాం, అలవెన్సుపై ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తాం, మారుపేర్ల సమస్య పరిష్కరిస్తామని చెప్పి వాగ్దానం చేయడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ గెలిచి సంవత్సరం అయినా ఇప్పటివరకు పై సమస్యల మీద చర్చించకపోవడం దురదృష్ట కరమని, ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో కోల్డ్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు కార్మికుల చిరకాల కోరిక సొంతింటి పథకం అమలు కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి అమలకు చర్యలు తీసుకోవాలని సందర్భంగా డిమాండ్ చేశారు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన 30000 వేల కోట్ల పైచిలుకు బకాయిలను వెంటనే విడుదల చేసే విధంగా అసెంబ్లీలో ప్రకటన చేయాలని కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉన్నందున కోల్ బెల్ట్ ప్రాంత ఎంపీలు పార్లమెంట్లో కూడా సింగరేణికిరావలసిన బకాయిలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని, అలవెన్స్ లపై ఇన్కమ్ టాక్స్ కార్మికులకు తిరిగి చెల్లించాలని, మారుపేర్ల పెండింగ్ విజిలెన్స్ పేరుతో పెండింగ్లో పెట్టిన డిపెండెంట్ లను పూర్తిగా న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, పై సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే విధంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పోరాడుతుందని, ఆందోళన పోరాటంలో భాగంగా, ముఖ్యమంత్రికి ఇచ్చే వినతిపత్రంపై కార్మికుల సంతకాల సేకరణ కార్యక్రమం చేయడం జరుగుతుందని కార్మికులు అందరూ దీనిలో ప్రత్యక్షంగా పాలుపంచుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా రిటైర్డ్ అయినా మరియు అవబోతున్న కార్మికులు క్వార్టర్లు ఖాళీ చేయకుండా ఎవరికోటరు వారికే వస్తుందని ఆశగా ఎదురు చూస్తూ, గ్రాట్యూటి తీసుకోకుండా ఉండడం మూలంగా నష్టపోతున్నారని, మరికొందరైతే వచ్చిన డబ్బులతో ఇల్లు కూడా కట్టుకోలేకపోతున్నారని, మరియు కార్మికులు చివరి మూడు నెలలు ఆదాయపన్నుతో సగం జీతాలు ఐటీ వలన కోల్పోతున్నందున ఈ రెండు సమస్యలను సొంతింటి కలను నెరవేర్చడం ద్వారా మంగళం పాడవచ్చునని తెలిపారు. అలాగే మారుపేర్ల సమస్యను సైతం పరిష్కరించి విజిలెన్స్ పేరుతో పెండింగ్లో ఉన్న కేసులన్నింటికి ఉద్యోగాలు వచ్చేలా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా వర్క్ షాప్ పిట్ కార్యదర్శి నంది నారాయణ, సంతోష్, బాదే రవి, బొద్దుల ఓదెలు, బొద్దుపల్లి రవికార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,:

## అంబేద్కర్ వివాదం... పార్లమెంట్ లో ఆందోళనలు

న్యూఢిల్లీ : పార్లమెంటు ఆవరణలో ఘర్షణ కారణంగా గాయపడిన భారతీయ జనతా పార్టీ ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి, మరో పార్టీ ఎంపీ ముఖేష్ రాజ్‌పుత్‌ని ఢిల్లీలోని ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో చేర్చారు. ముగ్గురు కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, అర్జున్ రామ్ మేఘ్వాల్, పీయూష్ గోయల్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ దురుసు ప్రవర్తనతో గాయపడిన బీజేపీ ఎంపీ ప్రతాప్ సారంగి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సహా పలువురు సభ్యులతో కలిసి ఆర్ఎంఎల్ ఆసుపత్రిలో బీజేపీ ఎంపీలను పరామర్శించారు. బీజేపీ ఎంపీల ఆరోగ్యంపై ప్రహ్లాద్ జోషి ఆందోళన వ్యక్తం చేశారుఅసలే జరిగిందంటే, పార్లమెంటు ఆవరణలో విపక్ష నేతలంతా నిరసనలు చేపట్టారు. పార్లమెంట్ హౌస్‌లోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం కింద విపక్షాల ఎంపీలు నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ ప్రదర్శనలో రాహుల్ గాంధీ కూడా పాల్గొన్నారు. ఆ సమయంలోనే రాహుల్ పార్లమెంటులోకి వెళ్తూ తమపై దాడి చేశారని.. ఎంపీ సారంగి ఆరోపించారు. తనపై రాహుల్ గాంధీ దాడి చేయడంతో తలకు గాయమైందన్నారు. దీంతో ఈ వ్యవహారం సంచలనం రేపింది. ఈ గొడవలో బీజేపీ ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగితో పాటు మరో పార్టీ ఎంపీ ముఖేష్ రాజ్‌పుత్ కూడా గాయపడ్డారు. అతడి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆర్ఎంఎల్ ఆస్పత్రిలోని ఐసీయూలో ఉంచారు.కాగా, ఈ ఘటనపై ఖీఓఠ ఓా డాక్టర్ అజయ్ శుక్లా స్పందించారు ఇద్దరు ఎంపీలను ప్రతాప్ సారంగి, ముఖేష్ రాజ్‌పుత్ ఆరోగ్యం మెరుగుపరిచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మరిన్ని వైద్య పరీక్షలు చేయనున్నారు. ఇద్దరి తలకు గాయాలు కావడంతో ఐసీయూలో చేర్పించి చికిత్స అందిస్తున్నామన్నారు. ప్రతాప్ సారంగికి గట్టి దెబ్బ తగలడంతో తీవ్ర రక్తస్రావం అయిందని వైద్యులు తెలిపారు. అందుకే కుట్లు వేయాల్సి వచ్చింది. ముఖేష్ రాజ్‌పుత్ స్పృహ కోల్పోయారు. కానీ ఇప్పుడు అతను స్పృహలో ఉన్నాడు. అయితే రక్తపోటు పెరిగింది. దీంతో ఆయనకు మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు డాక్టర్ అజయ్ శుక్లా తెలిపారు.మరోవైప, ఈ ఘటనను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తీవ్రంగా ఖండించారు. ప్రతాప్ చంద్ర సారంగిని చూస్తే హృదయం చలించిపోయిందన్నారు. పార్లమెంటు చరిత్రలో ఇదో చీకటి రోజు. పార్లమెంటు గౌరవాన్ని తుంగలో తొక్కారన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చేస్తున్న గూండాయిజానికి మరో ఉదాహరణ అని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. ఇటువంటి ప్రవర్తన భారతదేశ సాంస్కృతిక చరిత్రలో ఇప్పటి వరకు కనిపించలేదన్నారు.

## క్యాన్సర్‌కు వ్యాక్సిన్..



మాస్కో: మారుతున్న జీవన శైలి.. ఉరుకుల పరుగుల జీవితం.. ఆహారంలో మార్పుల కారణంగా వ్యాధులు మనల్ని చుట్టుముడుతున్నాయి. కొత్త కొత్త వైరస్‌లు పుట్టుకొస్తున్నాయి. కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులతోపాటు క్యాన్సర్ చాపకింద నీరులా విస్తరిస్తోంది. ఒకప్పుడు ఇంటి పంట.. ఇంట్లో వండిన వంటను మాత్రమే తినేవారు. రసాయనాలు లేని పంటలు పండించేవారు. ఎలాంటి విషతుల్యం కాని పాలు తాగేవారు. నిల్వ చేయని మాంసం తినేవారు. దీంతో అనారోగ్య సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధులు తక్కువగా వచ్చేవి. కానీ, మారుతున్న కాలంతో జీవన శైలిలోనూ మార్పులు వస్తున్నాయి. వ్యవసాయంలో రసాయనాల వినియోగం విపరీతంగా పెరిగింది. పాలను రసాయనాలతో నిల్వ చేస్తున్నారు. వాటినే మనం తాగుతున్నాం. ఇక మాసం కూడా ఫ్రీజ్ చేసి అమ్ముతున్నారు. ఇలా అన్ని ఆహార పదార్థాలు కలుషితం అవుతున్నాయి. దీంతో దీర్ఘకాలిక వ్యాధులు మనల్ని చుట్టుముడుతున్నాయి. ఇందులో క్యాన్సర్ ఒకటి. ఇటీవలి కాలంలో క్యాన్సర్ వాధితులు గణనీయంగా పెరుగుతున్నారు. వ్యాధికి అత్యాధునిక వైద్యం అందుబాటులోకి వచ్చినా.. చాలా మంది వ్యాధితో మృతిచెందుతున్నారు. ఇందుకు కారణం.. వ్యాధిని తొలి దశలోనే గుర్తించకపోవడం. ఈ తరుణంలో వైద్యరంగంలో మరో అద్భుతం ఆవిష్కృతమైంది. ఇందుకు రష్యా కేంద్రంగా మారింది. క్యాన్సర్‌ను నయం చేసే వ్యాక్సిన్‌ను రూపొందించి ంది. అంతేకాదు.. దీనిని దేశంలోని రోగులకు ఉచితంగా అందిస్తామని ప్రకటించింది. ఎంఆర్ఎన్ఏ ఆధారితంగా రూపొందించిన ఈ వ్యాక్సిన్‌ను వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామని రష్యా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తరఫున రేడియాలజీ మెడికల్ రీసెర్చ్ సెంటర్ జనరల్ డైరెక్టర్ అంద్రే కప్రిన్ ప్రకటించారు.కరోనా నుంచి రక్షణ కోసం ప్రస్తుతం ఉపయోగిస్తున్న కొన్ని టీకాలు మెసెంజర్ ఆర్ఎన్ఏ (ఎంఆర్ఎన్ఏ) పోగుల ఆధారంగా పనిచేస్తాయి. అవి కరోనా వైరస్‌ను గుర్తించేలా మానవ రోగ నిరోధక వ్యవస్థకు శిక్షణ ఇస్తాయి. అలాగే రష్యా తయారు చేసిన క్యాన్సర్ వ్యాక్సిన్ కూడా ఇదే తరహాలో పనిచేస్తుంది. ఆర్ఎన్ఏ(రిబో న్యూక్లియర్) అనేది ఒక పాలిమెరిక్ అణువు. ఇది జీవ కణజాలంలో చాలా జీవ సంబంధమైన విధులకు అవసరం. మెసెంజర్ ఆర్ఎన్ఏ పీస్‌ను వ్యాక్సిన్ ద్వారా శరీరంలోకి ప్రవేశపెడతారు. తద్వారా కణాను ఒక నిర్దిష్టమైన ప్రొటీన్‌ను ఉత్పత్తి చేయడానికి ప్రేరేపిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థ ఈ ప్రొటీన్‌ను గుర్తిస్తుంది. దానితో పోరాడడానికి ప్రతినిరోధకాలను ఉత్పత్తి చేస్తుంది. అంటే క్యాన్సర్ కణాలను గుర్తించి దాడిచేస్తుంది.వ్యాక్సిన్ తయారీలో ఏఐ పాత్ర కూడా ఉంది. పర్సనలైజ్డ్ వ్యాక్సిన్లను రూపొందించడానికి ఏఐ ఆధారిత న్యూరల్ నెట్వర్క్ గణనలు అవసరమైన సమయాన్ని తగ్గించలవని, ఈ ప్రక్రియ కేవలం గంటలోపే పూర్తి చేయగలదని ప్రకటించారు.

## అమిత్ షా వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎందుకు మౌనం

హైదరాబాద్ : అంబేద్కర్ ని అవమాన పరిచిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేసారు. అయన అసెంబ్లీ మీడియాతో పాయింట్ దగ్గర మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అమిత్ షా మీద ఎస్సి ఎస్టీ కేసులు నమోదు చేయాలి . జాయింట్ పార్లమెంట్ కమిటీ మీద బీఆర్ఎస్ పార్టీ స్టాండ్ ఎంటి. రాజ్యసభ లో ఉన్న మీ ఎంపి లకు ఏం నిర్దేశ్యం చేశారో తెలంగాణ ప్రజలకు చెప్పాలి. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారిని బీజేపీ అవమాన పరిస్తే బీఆర్ఎస్ ఎందుకు మౌనంగా ఉంటుందో చెప్పాలని అన్నారు. దానిపైన ప్రతిపక్ష పార్టీగా సభలో తీర్మానం ప్రవేశపెట్టి అమిత్ షా ను భర్తరఫ్ చేయాలి అరెస్టు చేసి జైల్లో పెట్టాలి అనే మాట ఎందుకు చెప్పడం లేదు . డా,, బాబా సాహెబ్ అంబేద్కర్ మీద మాట్లాడిన అమిత్ షా పై తెలంగాణ వ్యాప్తంగా దళిత సంఘాలు పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేస్తాయి. అంబేద్కర్ గారిని అవమాన పరిచే విధంగా. దేవుడిని మొక్కితే ముక్తి దొరుకుతుంది అనే విధంగా జాతిని అవమానపరిచ్చినట్టే. బీజేపీ స్టాండ్ అంబేద్కర్ పై ఏముందో కిషన్ రెడ్డి బండి సంజయ్ మనస్మృత వాదులు చెప్పాలి. బీఆర్ఎస్ పార్టీ అమిత్ షా వ్యాఖ్యల పై స్పందించాలి. ముఖ్యమంత్రి చెప్పినట్టు ఆధాని పై మీ స్టాండ్ చెప్పాలి. ఢీల్లీ లో దోస్తీ గల్లీలో కుస్తీ . బీజేపీ ఆదాని కి మధ్య ఉన్న స్నేహం పై జేపీసీ వేయాలని చెప్పాం. బీఆర్ఎస్ స్టాండ్ ఎంటి. సభ లో అమిత్ షా అంబేద్కర్ మీద ఆరోపణలు చేస్తే బీఆర్ఎచస్ ఎందుకు మాట్లాడడం లేదు. బీజేపీ కి స్వాతంత్ర్య నిర్మాణం లో పాత్ర లేదు .. ఇంగ్లీష్ వాళ్ళకి తావేదారులుగా పని చేసిన పార్టీ. మీకు స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర కూడా లేదు. రాజ్యాంగ నిర్మాణంలో వారి పాత్ర లేదు. బి ఆర్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని రాయడంలో ఆయన జ్ఞాన సంపద తో ఆయనకు అవకాశం వచ్చింది. డా,, బి ఆర్ అంబేద్కర్ మాట ప్యాషన్ అయిందని అనడం తప్పు కాదా. బీజేపీ మీ స్టాండ్ చెప్పాలని అన్నారు.

## జేఎల్ ఎఫ్ కల్వరి కలకోట క్రిస్మస్ సెలబ్రేషన్ నూతన వస్త్రాల పంపిణీ



మధిర డిసెంబర్ 20( ప్రజా కలం ప్రతినిధి) జే ఎల్ ఎఫ్ కల్వరి కలకోట పాస్టర్ సుంకర యేసుబాబు ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ సెలబ్రేషన్స్ లో సంఘ పెద్దలతో కలిసి పాల్గొని నూతన వస్త్రాలు పంపిణీ చేసిన పైడిపల్లి కిషోర్ కుమార్ ఈ కార్యక్రమంలో క్రైస్తవ భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి అందరూ భగవంతుని దయతో సుఖశాంతులతో వర్ధిల్లాలని వారు ప్రసంగించినారు కల్వరి పాస్టర్ యేసు బాబు పిసిసి సభ్యులు పైడిపల్లి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఉన్నత పదవులు అధిరోహించాలని సంఘవిశ్వాసులతో ప్రార్ధనలు చేయించినారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెంగళ ఆనందరావు, కల్వరి పరిచారకులు పెద్దలు తోటపల్లి ఏసు, వెంగళ ప్రసాద్, దుంపల విజయరాజు, బండి షడ్రక్ పరిచారకులు వేముకిషోర్, యాకోబు యూత్ సభ్యులు మరియు సంఘ విశ్వాసులు, చిన్నపిల్లలు పాల్గొని సంతోషంగా సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్ జరిగించినారు కేక్ కటింగ్ ,క్యాండిల్ లైట్ సర్వీస్ ,వాగ్దానములు ప్రార్థన చేసి సంఘ కాపరి కల్వరి పాస్టర్ పంపిణీ చేసినారు

## పేదవాడికి అండగా సిఎం రిలీఫ్ ఫండ్

### - చేవెళ్ళ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్




వికారాబాద్ డిసెంబర్ 20(ప్రజాకలం ప్రతినిధి ) మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం చేవెళ్ళ నియోజకవర్గ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ అందజేశారు.మండలంలోని చించల్ పేట్,ఎల్లకొండ, అర్కతల,పులుమామిడి,ఎక్మామిడి, కర్చర్ల గ్రామాలకు సంబంధించిన వారికి 4లక్షల 22వేల ఐదు వందల రూపాయల చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు.రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గణపురం ప్రసాద్,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి శేఖర్,శంకర్ పల్లి మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి,మొయినాబాద్ మండల అధ్యక్షులు మాణయ్య, సత్యనారాయణ, వివిధ మండల సంబంధించిన మాజీ ఎంపిటిసి లు ,మాజీ సర్పంచ్ లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం డిసెంబర్ 20(ప్రజా కలం న్యూస్) ఖమ్మం నగరంలోని శుక్రవారం ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ ఎంఆర్ఎఫ్) చెక్కులను శుక్రవారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు అందజేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్లో గల క్యాంప్ ఆఫీసులో 54 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, బొర్రా రాజశేఖర్ పంపిణీ చేశారు. తద్వారా మొత్తం రూ. 13లక్షల 81,500 మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కొప్పుల చంద్రశేఖర్, బొర్రా



రాజశేఖర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల పక్షాన నిలుస్తోందని తెలిపారు. అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తోందని, ఆపత్కాలంలో అండగా నిలుస్తోందని అన్నారు. ఆరోగ్య భరోసానందిస్తూ.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను.. సకాలంలో లబ్ధిదారులకు అందేలా చూస్తోందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు.. మేలు జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో...: కాంగ్రెస్ ఏన్కూరు మండలాధ్యక్షులు స్వర్ణ నరేందర్, కూసుమంచి మండలాధ్యక్షులు మట్టె గురవయ్య, నాయకులు కోసూరి శ్రీను, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, చల్లా రామకృష్ణారెడ్డి, కన్నెబోయిన సీతారాములు, రాయల పుల్లయ్య, మోషే, ఎయిర్టెల్ నరసింహారావు, కాంపాటి రమేష్, బోడ శ్రావణ్, సురేష్ నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మెడిటేషన్ చేయడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుంది

### కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్వరా స్వామి.

వికారాబాద్ డిసెంబర్ 20(ప్రజాకలం ప్రతినిధి ): విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని మెడిటేషన్ ప్రక్రియ ద్వారా అధిగమించవచ్చని నవాబుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్వర స్వామి తెలిపారు. శుక్రవారం హార్ట్ ఫుల్ నెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షల ఒత్తిడిని ఆదిగమించే అంశం మార్గాల గురించి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్



సురేశ్వర స్వామి మాట్లాడుతూ విధ్యార్థులు ఎవరూ ఒత్తిడికి లోనుకావద్దని మెడిటేషన్ ద్వారా ఒత్తిడి నుండి ఆదిగమించ వచ్చునని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రా%శీ% అధికారి నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మెడిటేషన్ చేయడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. సీనియర్ ఫాకల్టీమెంబర్ మంజుల మాట్లాడుతూ మెడిటేషన్ ప్రక్రియను ప్రతిరోజు కనీసం అరగంట సాధన చేయాలన్నారు.ఉపన్యాసకుడలు రమేష్ మాట్లాడుతూ హార్ట్ ఫుల్ నెస్ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు. హార్ట్ ఫుల్ సంస్థ ప్రతినిధులు నీలిమ,సుజిత మాట్లాడుతూ మెడిటేషన్ ప్రక్రియ లను సాధన చేయడం ద్వారా పరీక్షల ఒత్తిడి నుండి ఉపశమనం లభిస్తుంది అన్నారు. వారు వివిధ మెడిటేషన్ ప్రక్రియలను విద్యార్థులతో, అధ్యాపకులతో సాధన చేయించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనాథ్,వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్ సందీప్ కుమార్,రికార్డు అసిస్టెంట్ కీర్తి శామ్యూల్ కళాశాల సిబ్బంది సురేష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అరెస్ట్ విషయంలో రక్షణ ఇవ్వలేం

హైదరాబాద్ : పోలీసులు అరెస్టు చేయకుండా ఉండేందుకు మంచు మోహన్ బాబు చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన జర్నలిస్టుపై చేసిన హత్యాయత్నం కేసులో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా జరిగిన విచారణలో కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రభుత్వం తరపు న్యాయవాది సమయం అడిగారు. దీంతో కేసును సోమవారానికి హైకోర్టు వాయిదా వేసింది. అయితే ఈ లోపు తన క్లయింట్ ను పోలీసులు అరెస్టు చేస్తారేమోనని అప్పటి వరకూ అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని మోహన్ బాబు న్యాయవాది కోరారు. కానీ ఇప్పటికిప్పుడు అలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని.. కౌంటర్ దాఖలు చేసిన తర్వాతనే విచారణ జరుపి నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. ఈ ప్రకారం మోహన్ బాబును పోలీసులు అరెస్టు చేయాలనుకుంటే అడ్డంకులు లేవని అనుకోవచ్చు. మంచు మనోజ్, మోహన్ బాబు మధ్య జరిగిన చిన్న ఘర్షణ వివాదం చినికి చినికి గాలివానగా మారింది. అది పోలీస్ స్టేషన్లు, కేసుల వరకూ వెళ్లింది. ఈ క్రమంలో ఈ విషయాలు రిపోర్టు చేయడానికి మీడియా జల్ పల్లిలోని మంచు ఇంటి ముందు పడిగాపులు పడింది. గొడవ జరిగిన రోజున మంచు మనోజ్ ఇంటి తలుపులు తోసుకుని లోపలికి వెళ్లిపోయారు. ఆ సమయంలో ఆయనతో పాటు వెళ్లిన మీడియాపై మోహన్ బాబు దాడికి దిగారు. ఓ టీవీ చానల్ జర్నలిస్టుకు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రిలో చేరారు. ఆయనకు ఆపరేషన్లు చేశారు. ఈ ఘటనలో మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు అయింది. అందకు ముందే ఆయనకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. గన్స్ సరెండర్ చేయాలని అందులో పేర్కొన్నారు. పోలీసుల ఎదుట హాజరు కాకుండా.. కోర్టుకు వెళ్లి ఊరట పొందిన ఆయన..గన్స్ మాత్రం పోలీసులు రెండు సార్లు వార్నింగ్ ఇచ్చిన తర్వాత సరెండర్ చేశారు. ఓ తుపాకీని చంద్రగిరిలో మరో తుపాకీని ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్ లో డిపాజిట్ చేశారు. ఇప్పుడు అదే కేసులో అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ కోసం.. హైకోర్టులో ప్రయత్నిస్తున్నారు. ఇటీవల మీడియాతో మాట్లాడిన రాచ కొండ సీపీ సుధీర్ .. మోహన్ బాబుకు కోర్టు ఇరవై నాలుగో తేదీ వరకు గడువు ఇచ్చిందన్నారు.ఆయననుఅరెస్టు చేయడంలో ఎలాంటి ఆలస్యం లేదన్నారు. అయితే పోలీసు ఎదుట హాజరు కాకుండా మాత్రమే హైకోర్టు చాన్స్ ఇచ్చింది. కానీ ఆ తర్వాత హత్యాయత్నం కేసు నమోదు అయింది. ఇప్పుడు హైకోర్టు అరెస్టు విషయంలో రక్షణ కల్పించేందుకు నిరాకరించడంతో ఆయనను పోలీసులు అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. ఇటీవల మోహన్ బాబు తన దాడిలో గాయపడిన టీవీ జర్నలిస్టును కూడా ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి వచ్చారు.

# 55 కోట్లు లెక్క గట్టిగా పట్టుకుంటోంది



హైదరాబాద్ : దమ్ముంటే అరెస్ట్ చేస్తే చేస్కోండి.. ఏమవుతుంది.. జైలుకెళ్లి యోగా చేసి స్లిమ్ అవుతా, ఫిట్ అయి వస్తా, పాదయాత్ర చేస్తా అంటున్నారు కేటీఆర్, నిజానికి ఆర్బీఐ అనుమతి తీసుకోకుండా మనీ ట్రాన్స్ ఫర్ చేయడం తప్పు అని మాజీ మంత్రికి తెలిసే ఇలా మాట్లాడుతున్నారా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. పైగా ఫార్ములా ఈ రేస్ లో అధికారులది ఏం తప్పు లేదు అంతా నాదే బాధ్యత అంటున్నారు. అంతే తప్ప అందులో ఎలాంటి తప్పు లేదని మాత్రం అంతే ధైర్యంగా చెప్పలేకపోతున్నారు. అప్పుడు నేనే గవర్నమెంట్, సంతకం పెట్టా.. ఫైసల్ రిలీజ్ చేయించా.. అయితే ఏంటి అని కేటీఆర్ ఎదురుప్రశ్నిస్తున్నారు. నిజానికి ఫార్ములా ఈ రేసింగ్ విషయంలో తప్పులు కచ్చితంగా జరిగాయి అని ఇప్పటికే చాలా మందికి అర్థమైంది. ఎందుకంటే ఆఘమేఘాల మీద ఆర్బీఐ అనుమతి లేకుండా, క్యాబినెట్ ను సంప్రదించకుండా, పైగా ఎన్నికల కోడ్ ఉండగా, 55 కోట్ల రూపాయలను ట్రాన్స్ ఫర్ చేయించారు. ఇందులో దాచడానికి ఏముందంటున్న కేటీఆర్.. ఇంత అర్జంట్ గా అదీ ఎన్నికల కోడ్ ఉండగా, ఆర్బీఐ, క్యాబినెట్ అనుమతి లేకుండా ఎందుకలా చేశావ్.. ఒక్కడివే మీదికి ఎందుకు తెచ్చుకున్నావ్ అంటే అట్నుంచి ఆన్సర్ లేదు.నిజానికి బయటి దేశపు సంస్థ, కంపెనీకి పెద్ద మొత్తంలో డబ్బులు పంపాలంటే ఆర్బీఐ అనుమతి తీసుకోవాలి. ట్యాక్స్ చెల్లించి పంపినా అందులో జరగాల్సిన ప్రాసెస్ చాలా ఉంటుంది. కానీ ఇవేవీ పట్టించుకోలేదు. ఈ విషయంలో అసలు ఏం జరిగింద న్నది బయటకు తేవాలనుకుంటోంది ప్రభుత్వం. అందుకే ఏసీబీ విచారణ కోసం గవర్నర్ అనుమతి కోరింది. తాజాగా గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఇందులో మతలబులు ఏం జరిగాయో పాలకు పాలు, నీళ్లకు నీళ్లు బయట పెట్టేందుకు రెడీ అవుతోంది ప్రభుత్వం. గత కొన్ని రోజులుగా కేటీఆర్ సీన్ ఆఫ్ యాక్షన్ ప్లాన్స్ చూస్తుంటే అర్జంటుగా జైలుకు వెళ్లాలన్న తాపత్రయమే కనిపిస్తోందన్నది చూసే వారెవరికైనా అర్థమయ్యే విషయమే. ఎందుకోసం ఈ ఆరాటం అన్న ప్రశ్నలకు రకరకాల ఆన్సర్లు వస్తున్నాయిఫార్ములా ఈ రేసింగ్ పై క్యాబినెట్ అనుమతి లేదు, ఒప్పందాలు లేవు.. సింపుల్ గా నిధులను సింగిల్ సిగ్నేచర్ తో ఈఖాకి ఇచ్చి పడేశారు కేటీఆర్. కానీ ఎలాంటి ఒప్పందాలు లేకుండా ఆ సొత్తును ఆర్బీఐ అనుమతి లేకుండానే 9 కోట్ల టాక్స్ తో ఎఫ్ఈవో కి చెల్లించడం చట్ట విరుద్ధం అని ప్రభుత్వం అంటోంది. ఎవరో నష్ట పోయారని అందుకు తెలంగాణ సందనను దోచిపెట్టడం ఏంటని కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం రేసింగ్ ను రద్దు చేస్తే.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పరువు పోయిందని, 700 కోట్లు నష్టమన్న వాదనను కేటీఆర్ వినిపించు కొచ్చారు. నిజానికి 2024 ఫిబ్రవరి 10న జరగాల్సిన రేస్ జరగకపోడంతో హెచ్ఎండీఏను సుమారు 200 కోట్ల నష్టాల బారి నుంచి తప్పించింది కాంగ్రెస్ సర్కార్. అయితే ఊఓఆం ఇండిపెండెంట్ బోర్డు అని, తాను వైస్ ఛైర్మన్ అని చెబుతూ.. ఎవరి అనుమతీ అక్కర్లేదం టూనే.. అరెస్ట్ గురించి కేటీఆర్ ఎందుకంత భయపడుతున్నారన్నదే అసలు పాయింట్.డిసెంబర్ 16న క్యాబినెట్ మీటింగ్ సందర్భంగా ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కేటీఆర్ను విచారించేందుకు గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులకు వివరించారు. ఇందులో జరిగిన అవినీతిపై ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయాన్ని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత ఇదే మ్యాటర్ పై మంత్రుల అభిప్రాయాన్ని కూడా సీఎం తెలుసుకున్నారు. ఈ కేసులో ఎక్కడా తప్పులకు ఆస్కారం లేకుండా, అన్నీ చట్టానికి లోబడి, చట్ట ప్రకారంగానే ముందుకెళ్లాలనుకుంటోంది కాంగ్రెస్ ప్రభుత్వం.అంతే కాదు.. ఇటీవలే సీఎం బర్త్ డే సందర్భంగా కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. ప్రభుత్వ ఏజెన్సీలు ఎప్పుడైనా రావొచ్చని, కావాలంటే కేక్ కట్ చేయించి.. చాయ్, ఉస్మానియా బిస్కెట్లు కూడా ఇచ్చి పంపుతానన్నారు. సో లేటెస్ట్ మ్యాటర్ ఏంటంటే.. ఏ క్షణమైనా కేటీఆర్కు ఏసీబీ నోటీసులు ఇచ్చే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటికే కేటీఆర్పై విచారణకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. ఎలాంటి ఎంక్వైరీకైనా రెడీ అని కేటీఆర్ అంటుంటే.. ఈ కేసులో ప్రభుత్వం ఎలాంటి స్టెప్ తీసుకుంటుందన్నది ఉత్కంఠగా మారుతోంది.మరోవైపు కేటీఆర్ చేసింది పెద్ద తప్పు అని, ఆయన జైలుకు వెళ్లక తప్పదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంటున్నారు. కేటీఆర్ ఏడేళ్ల దాకా జైల్లోనే ఉండాల్సి వస్తుందని, ఆయన చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదంటూ అసెంబ్లీ లాబీల్లో మాట్లాడారు. అంతర్జాతీయ చట్టాల ప్రకారం కేటీఆర్కు బెయిల్ వచ్చే ఛాన్స్ లేదని గుర్తు చేస్తున్నారు.ఓవైపు అరెస్ట్ చేస్తే చేస్కోండని కేటీఆర్ అంటుంటే.. ఇంకోవైపు బీఆర్ఎస్ లీడర్లు మాత్రం రాష్ట్రం అగ్ని గుండమే అని వార్నింగ్ లు ఇస్తున్నారు. ఈ రెండింటికీ అసలు మ్యాచ్ అవుతుందా అన్నది హస్తం నేతల ప్రశ్న. తప్పు చేస్తే చిన్నోళ్లైనా, పెద్దోళ్లైనా చట్టం అందరికీ సమానమే ఇప్పటికే రేవంత్ సర్కార్ స్ట్రాంగ్ సిగ్నల్స్ పంపింది. అలాంటిది ఆధారాలతో సహా తప్పులు తేలితే వదిలిపెడుతుందను కోవడం పొరపాటే.విద్యుత్ కొనుగోళ్లు, పవర్ ప్లాంట్ల నిర్మాణం విషయంలో మాజీ సీఎం కేసీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఇంకోవైపు ఫార్ములా ఈ రేస్ మనీ ట్రాన్సాక్షన్ ఇష్యూలో కేటీఆర్ కూడా ఇరుక్కునే పరిస్థితి వచ్చింది. ఈ రెండు ఇష్యూస్ లో ఏం జరిగిందో చూద్దాం. ఫస్ట్ కేసీఆర్ కరెంట్ డీలింగ్స్ పై జస్టిస్ మదన్ బి లోకూర్ ఇచ్చిన రిపోర్ట్, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇది వరకే అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విద్యుత్ పై వైట్ పేపర్ డిటైల్స్ చెక్ చేద్దాం. విద్యుత్ ఒప్పందాలు, కొనుగోళ్లపై కమిషన్ అక్టోబర్ లోనే ప్రభుత్వానికి రిపోర్ట్ సమర్పించింది. అయితే దాన్ని రేవంత్ ప్రభుత్వం రహస్యంగా ఉంచింది. కమిషన్ ఫైండింగ్స్ పై అన్ని విషయాలు అసెంబ్లీలో చర్చించి.. ఫైనల్ అవుట్ పుట్ తీసుకున్నాకే చర్యలు తీసుకోవాలన్న ఆలోచనతో ఉంది. సో ఇప్పుడు ఆ టైం వచ్చేసిందంటున్నారు. తదుపరి చర్యల దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది కూడా. కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టి, తాము ఏ చర్యలు తీసుకుంటున్నాం అనేది సభలోనే ప్రకటించాలన్నది ప్రభుత్వ ఆలోచనగా కనిపిస్తోందికేసీఆర్ హయాంలో పదేళ్లపాటు చేసుకున్న కరెంట్ ఒప్పందాలు, ప్లాంట్ల నిర్మాణంలో తప్పిదాలపై విచారణ జరిపిన జస్టిస్ మదన్ బి లోకూర్ కమిషన్ రిపోర్ట్ ను తెలంగాణ క్యాబినెట్ డిసెంబర్ 16న ఆమోదించింది. నివేదికపై సభలో చర్చించిన తర్వాతే మాజీ సీఎం కేసీఆర్పై తీసుకునే చర్యలకు సంబంధించి అసెంబ్లీ సాక్షిగానే ప్రకటన చేయాలనుకుంటోంది ప్రభుత్వం. దీని ఆధారంగా కేసీఆర్ సహా పలువురిపై కేసు నమోదు చేసే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తోంది. గత పదేళ్ల కాలంలో కేసీఆర్ డిస్కమ్లను ఆర్థికంగా కుప్పకూల్చారని, మెప్పు కోసం విద్యుత్ సంస్థలు మునుగుతున్నా అధికారులు పట్టించుకోలేదని, కరెంట్ కొనుగోళ్లు, పవర్ ప్లాంట్ల నిర్మాణంలో తీసుకున్న నిర్ణయాలతో 25 ఏళ్లపాటు తెలంగాణ సమాజం మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని శ్వేతపత్రం తేల్చింది.కాలం చెల్లిన టెక్నాలజీతో కట్టిన భద్రాద్రి పవర్ ప్లాంట్ కారణంగా రానున్న 25 ఏళ్లలో 9 వేల కోట్ల దాకా జనంపై భారం పడనుందంటున్నారు. నిజానికి ఎవరైనా అడ్వాన్స్ డ్ టెక్నాలజీతో పవర్ ప్లాంట్లు కడుతారు. ఇప్పుడు సూపర్ క్రిటికల్, అల్ట్రా క్రిటికల్, అడ్వాన్స్ డ్ అల్ట్రా క్రిటికల్ టెక్నాలజీ అని వచ్చాయి. కానీ కేసీఆర్ మాత్రం కేంద్రం వద్దని చెప్పినా పాత టెక్నాలజీకే మొగ్గు చూపారు. అటు ఛత్తీస్ గఢ్తో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందంతో 3,642 కోట్ల నష్టం, యూనిట్ ఏడు రూపాయలకు కొనాల్సిన పరిస్థితి రావడం, 1000 మెగావాట్ల కరెంట్ను తీసుకోవడానికి ఛత్తీస్ గఢ్తో ఒప్పందం చేసుకున్నా అది రాకపోవడం, బయట కొనడంతో 2 వేల కోట్ల అదనపు భారం పడడం ఇవన్నీ చర్చకు వస్తున్నాయివెయ్యి మెగావాట్ల తరలింపునకు పవర్ గ్రిడ్తో కారిడార్ బుక్ చేసుకుని, ఆ మేరకు తరలించకపోవడంతో 635 కోట్లు చార్జీలు కట్టి నష్టపోయిన పరిస్థితి. మరో 1000 మెగావాట్ల కారిడార్ను రద్దు చేసుకున్నందుకు నష్టపరిహారం కింద 261 కోట్లు పెనాల్టీ నోటీసు అందుకోవడం అలాగే బొగ్గు గనులకు దూరంగా యాదాద్రి పవర్ ప్లాంటు నిర్మించడం, బొగ్గు రవాణాకే ఎక్కువ ఖర్చు చేయడం ఇవన్నిటిపై క్యాబినెట్ చర్చించింది. విద్యుత్ కమిషన్ రిపోర్ట్ పై కథ చాలా దూరం వెళ్లిందంటున్నారు. నిజానికి దమ్ముంటే విద్యుత్ ఒప్పందాలపై విచారణ జరుపుకోండి అని బీఆర్ఎస్ నేతలు సవాళ్లు విసిరారు. దీంతో ప్రభుత్వం విద్యుత్ కమిషన్ ఏర్పాటు చేసింది.ఒక దశలో కమిషన్ నే రద్దు చేయాలని కేసీఆర్ సుప్రీందాకా వెళ్లారు. అయితే కోర్టు మాత్రం కమిషన్ ఛైర్మన్ ను మార్చాలనడంతో జస్టిస్ నరసింహారెడ్డి స్థానంలో జులై 29న మదన్ బి లోకూర్ కమిషన్ ఛైర్మన్ గా నియమించింది.

# మంచుదెబ్బకు మామిడి పూత ఎఫెక్ట్

నిజామాబాద్ : రాష్ట్రంలో అత్యల్ప ఉష్ణోగ్రతలతో మామిడి పూత కోతకు గురవుతుంది. దేశంలోని మామిడి ఉత్పత్తిలో రెండో స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్లో మంచు ప్రభావం రైతులపై పడుతోంది. ప్రస్తుతం మామిడి తోటలను మంచు దుప్పటి కప్పేస్తోంది. రాత్రి వేళల్లో కురుస్తున్న మంచుతో మామిడి పూతపై తీవ్ర ప్రభావం చూపుతోంది.రాష్ట్రంలోని మెట్ట ప్రాంతాల్లో మామిడి పంట సాగు అవుతోంది. సాగు విస్తీర్ణంలోనూ, దిగుబడిలోనూ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ కంటే ఉత్తరప్రదేశ్ మొదటి స్థానంలో ఉంటుంది. ఏపీ తరువాత స్థానాల్లో కర్ణాటక, తెలంగాణ, బీహార్, గుజరాత్ రాష్ట్రాలు ఉన్నాయి. అయితే రాష్ట్రంలో ప్రతి ఏటా మారుతున్న పరిస్థితులతో పాటు వాతావరణ అననుకూలత కారణంగా దిగుబడి తగ్గుతోంది. ప్రస్తుత లెక్కల ప్రకారం దేశ మామిడి ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ 16.07 శాతం ఉత్పత్తి అవుతోంది. తెలంగాణ నుంచి కేవలం 8.54 శాతం మామిడి ఉత్పత్తే వస్తోంది. అదే ఉత్తరప్రదేశ్లో అయితే 23.06 శాతం మామిడి ఉత్పత్తి వస్తోంది.ఏపీ ఉద్యానశాఖ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 4.03 లక్షల హెక్టార్లలో మామిడి పంట సాగులో ఉంది. దాని నుంచి 59.06 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి దిగుబడి జరుగుతోంది. రాష్ట్రంలో ఉద్యానవనం పరిధిలో వచ్చే అరటి తరువాత అత్యధిక దిగుబడి వచ్చే పంట మామిడే నిలిచింది. ఇటీవలి రాష్ట్ర ప్రభుత్వం మామిడి పంటకు కూడా బీమా అమలు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బీమా వర్తింప చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. 2024-25, 2025-26 సంవత్సరాల్లో పునర్వ్యవస్థీకరణ తర్వాత వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్డబ్ల్యూబీసీఐఎస్) అమలుకు ప్రభుత్వం పరిపాలనాపరమైన ఆమోదం తెలిపింది. ఖరీఫ్ సీజన్లో ఏడు పంటలు, రబీ సీజన్లో రెండు పంటలను ఈ బీమా కవర్ చేస్తుంది. రబీ సీజన్లో మామిడిని అదనపు పంటగా చేర్చడానికి పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మామిడి పంటకు పథకం అమలుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను నిర్దేశించిన విధానం ప్రకారం పూర్తి చేయాలని సూచించింది.అయితే సాధారణంగా రెండు విడతల్లో మామిడి పూత వస్తుంది. డిసెంబర్, జనవరి మధ్య పూత వచ్చి ఆ తరువాత పిందెలు రావాల్సి ఉంటుంది. ఈ సంవత్సరం ఇప్పటి వరకు ఎక్కడా పూత కనిపించడం లేదు. మొక్క తోటల్లో మాత్రమే అక్కడక్కడ పూత కనిపిస్తోంది. ఇది ఒకటి నుంచి రెండు శాతం కంటే ఎక్కువ ఉండదని రైతులు చెబుతున్నారు. మొదటి విడతలో పూత కనిపించకపోయినా వాతావరణంలో వచ్చే మార్పుతో రెండో విడతలో పూత విచ్చుకునే అవకాశం ఉందని ఉద్యాన శాఖ అధికారులు తెలుపుతున్నారు. చీడపీడలను నివారించి, మేలైన యాజమాన్య పద్ధతులు చేపడితే నాణ్యతగల మంచి దిగుబడి అభిస్తాయని ఉద్యానవన యూనివర్శిటీ అధ్యపకులు తెలిపారు.రాష్ట్రంలో ప్రధానంగా బంగినపల్లి, రసాలు, కొత్తపల్లి కొబ్బరి, సువర్ణరేఖ, తోతపూడి (కలెక్టర్), పండూరి మామిడి, ముంతమామిడి తదితర రకాల మామిడి పంట రైతులు పండిస్తున్నారు.

కొత్తపల్లి కొబ్బరి, పండూరి మామిడి పండ్లుకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. తోతపూడి రకం మామిడ పండ్లను జ్యూస్ తయారు చేసే కార్పొరేట్ కంపెనీలు సేకరిస్తుంటాయి. మామిడి తాండ్ర తయారీలోనూ కూడా అధికంగా వినియోగిస్తారు. ఇప్పటికే రైతులు చీడల నివారణకు అధిక మొత్తంలో ఖర్చు చేస్తున్నారు. కొంత మంది చిన్న, సన్నకారు మామిడి రైతులు గిట్టుబాటు రాక తోటలను ఎకరా రూ.12 వేల నుంచి రూ.15 వేలకు కౌలుకు ఇచ్చేస్తున్నారు. పూత కోత, చీడల నివారణకు ఉద్యానవన అధికారులను సంప్రదించి, వారు చెప్పిన పురుగు మందులను వాడాల్సి ఉంటుంది. అప్పుడే పూత కోత నివారణను, చీడల నివారణను అరికట్టగలుగుతారు.

# జయసుధపై క్రిమినల్ చర్యలు

కాకినాడ : ఏపీ మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి పేర్ని జయసుధ యజమానిగా ఉన్న జేఎస్ గోడౌన్ లో రేషన్ బియ్యం మాయం ఘటనలో పలు శాఖలు లోతుగా విచారణ జరుపుతున్నాయి. రేషన్ బియ్యాన్ని దారి మళ్లించి ఆధారాలను నాశనం చేయాలని చూశారు. మాయం చేసిన బియ్యానికి డబ్బు కడితే సరిపోతుందని భావిస్తున్నారు. కానీ క్రిమినల్ కేసులు నమోదు చేశాం. తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష తప్పదని ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. పోలీస్, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖలు అధికారులు రేషన్ బియ్యంపై చర్యలకు సిద్ధమని తెలిపారు. తెనాలిలోని క్యాంపు కార్యాలయంలో నాదెండ్ల మనోహర్ మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. 'పేర్ని జయసుధకు చెందిన గోడౌన్ లో 3 వేల బస్తాలు మాయం చేశారనుకున్నాం, కానీ 4840 బస్తాలు మాయం. గత ప్రభుత్వంలో పదవిలో ఉండి ప్రజలు అప్పగించిన బాధ్యత ఎంతో దారుణంగా నిర్వర్తించారో సాక్ష్యాధారాలతో ప్రజల ముందు పెడతాం. కూటమి ప్రభుత్వంలో ఎవరి మీద కక్ష సాధింపు చర్యలు ఉండవు. కానీ తప్పు చేసిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరు. అక్కడే ఉన్న రెండో గోదాములోనూ అక్రమాలు జరిగాయని అనుమానాలు ఉన్నాయి. పౌరసరఫరాల శాఖ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేశాక ఏపీలోని 1300 రైస్ మిల్లులకు అందించి బియ్యంగా మారుస్తాం. ఆ బియ్యాన్ని మొత్తం 104 గోడౌన్లలో భద్రపరుస్తాం. ఆ నిల్వ చేసిన బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు , అంగన్వాడీ కేంద్రాలకు, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ కు సరఫరా చేస్తాం. పౌరసరఫరాల శాఖలో సంస్కరణలు తీసుకురావాలని సివిల్ సప్లైస్ ఎండీ మనజీర్ నవంబర్ 26న "వేర్ హౌస్ మేనేజ్మెంట్ సిస్టమ్" అనే సాఫ్ట్ వేర్ తీసుకొచ్చారు. రాష్ట్రంలోని ఏ గోడౌన్ లో ఎంత స్టాక్ ఉంది? ఎక్కడ ఎంత స్టాక్ భద్రపరచాలి? వచ్చే సీజన్ లో ఎంత కొనుగోళ్లు చేయాలి? అనే సమాచారం పొందుపరిచేలా ఈ సాఫ్ట్ వేర్ రూపొందించారు. గోడౌన్ యాజమానులకు, వాళ్ల మేనేజర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆన్లైన్ వేదికగా ట్రైనింగ్ ఇచ్చారు. ఏ విధంగా తనిఖీలు చేసి కంప్యూటరీకరణ చేయాలో శిక్షణ ఇచ్చారు. నవంబర్ 27వ తేదీన తమ గోదాముల్లో స్టాక్స్ తక్కువగా చూపిస్తోందని, 3 వేల బ్యాగుల రేషన్ బియ్యం షార్టేజి అని వేబ్రిడ్జ్ లో పొరపాటు వల్ల ఇలా జరిగిందని జె.ఎస్. గోడౌన్ నుంచి లేఖ వచ్చింది. గోడౌన్ లో మాయమైన బియ్యానికి డబ్బులు చెల్లిస్తామని సైతం లేఖలో పేర్కొన్నారు' అని నాదెండ్ల మనోహర్ తెలిపారు.జేఎస్ గోడౌన్స్ లో స్టాక్ ఎంత ఉందనని స్టాక్ రిజిస్టర్ ప్రాథమిక సమాచారాన్ని జాయింట్ కలెక్టర్ నుంచి డిసెంబర్ 4న తెప్పించారు. దాని ప్రకారం మాయమైంది 3 వేల బస్తాలు కాదు 3708 బస్తాలు తగ్గాయని తెలిసింది. డిసెంబర్ 10న సివిల్ సప్లైస్ ఎండీ చట్టప్రకారం డబుల్ పెనాల్టీ వేయాలని, జేఎస్ గోడౌన్ ను బ్లాక్ లిస్టులో ఉంచాలని, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. మాయమైన రేషన్ బియ్యంపై విచారణ చేపట్టేందుకు ఆర్డీవో, సివిల్ సప్లైస్ మేనేజర్, లీగల్ మెట్రాలజీ విభాగం నుంచి అసిస్టెంట్ కంట్రోలర్ తో కమిటీ వేశారు.

# మరోసారి పార్టీ మారేందుకు అవంతి ప్లాన్

## 10 ఏళ్లలో నాలుగు పార్టీలు

విశాఖపట్టణం : పదేళ్లలో నాలుగు పార్టీలు.. ఇప్పుడు ఐదో పార్టీలోకి.. ఆ నేత ఎవరంటే? నేతలు పార్టీలు మారడం ఇప్పుడు సర్వసాధారణం. ఏ నాయకుడు.. ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియని పరిస్థితి. అధికారమే పరమావధిగా పావులు కదుపుతుంటారు చాలామంది నాయకులు.ఏపీ రాజకీయాల్లో అదృష్టవంతులైన నేతలు చాలామంది ఉన్నారు. అటువంటి వారిలో అవంతి శ్రీనివాసరావు ఒకరు. గంటా శ్రీనివాసరావు శిష్యుడుగా పేరు పొందిన ఈయన ఆయనను అనుసరించారు.అధికార పార్టీకి దగ్గరగా ఇట్టే చేరువవుతూ వచ్చారు.ఈ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయేసరికి ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు.త్వరలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరతారని ప్రచారం నడుస్తోంది.అందుకు తగ్గట్టుగానే పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.అవంతి విద్యాసంస్థల అధినేతగా ఉమ్మడి రాష్ట్రంలోనే ఆయన సుపరిచితం.ప్రజారాజ్యం పార్టీతో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన ఈయన..ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా వ్యవహరించారు. తనకు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకున్నారు. 2009 నుంచి 2024 వరకు ప్రజాప్రతినిధిగా కొనసాగారు.ఇప్పుడు చేతిలో పదవి లేకపోయేసరికి.. అధికార పార్టీని వెతుక్కుంటూ వెళ్తున్నారు2009లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటు చేశారు.ఆ ఎన్నికల్లో 18 సీట్లకు పరిమితమైంది పిఆర్పి.అయితే విశాఖ జిల్లా నుంచి నాలుగు స్థానాల్లో విజయం సాధించింది ప్రజారాజ్యం. ఆ పార్టీ తరపున భీమిలి నుంచి పోటీ చేసిన అవంతి శ్రీనివాసరావు గెలిచారు. మారిన రాజకీయ పరిణామాల క్రమంలో కాంగ్రెస్ పార్టీలో పిఆర్పిని విలీనం చేశారు చిరంజీవి. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు అవంతి. 2014లో తెలుగుదేశం పార్టీలోకి వెళ్లారు. అనకాపల్లి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి గెలిచారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచారు. ఎంపీ అయ్యారు. కానీ మంత్రి అవ్వాలన్న ఆలోచనతో ఎంపీగా ఉంటూనే వైసీపీకి టచ్ లోకి వెళ్లారు అవంతి. 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున భీమిలి నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు అవంతి శ్రీనివాసరావు. జగన్ క్యాబినెట్లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రెండున్నర సంవత్సరాల పాటు మంత్రిగా కొనసాగారు. ఈ ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు టిడిపిలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారుపది సంవత్సరాల కాలంలో నాలుగు పార్టీలను మార్చారు అవంతి శ్రీనివాసరావు.తొలుత ప్రజారాజ్యం, తరువాత కాంగ్రెస్, మళ్లీ టిడిపి, అక్కడ నుంచి వైసిపి.. ఇలా పార్టీల మీద పార్టీలు మార్చిన ఆయన ఇప్పుడు అధికారానికి దూరం కావడంతో టిడిపి వైపు వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. అవంతి శ్రీనివాసరావుకు భీమిలి నియోజకవర్గంలో విద్యాసంస్థలు ఉన్నాయి. ఆయన అధికార పార్టీలో చేరడానికి అదో కారణంగా తెలుస్తోంది. తొలుత గంటా శ్రీనివాసరావు ఆయన రాకను వ్యతిరేకిస్తున్నట్లు ప్రచారం నడిచింది. కానీ ఇప్పుడు గంటా శ్రీనివాసరావు కేవలం ఎమ్మెల్యే మాత్రమే. అందుకే టిడిపిలో ఉన్న పాత పరిచయాలను వినియోగించుకొని అవంతి శ్రీనివాస్ రావు సైకిల్ ఎక్కుతారని ప్రచారం నడుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# సిరిసిల్లలో పోలీస్ అక్కలు

కరీంనగర్ : సిరిసిల్ల జిల్లా పోలీసులు మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బాలికలు, మహిళల భద్రత కోసం 'పోలీస్ అక్క' వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా "పోలీస్ అక్క" పేరుతో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ కానిస్టేబుల్ ను ఎంపిక చేశారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రకటించారు.వినూత్న కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మహిళల రక్షణ కోసం 'పోలీసు అక్క' అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. షీ టీమ్ కు అదనంగా ప్రతి పోలీస్ స్టేషన్ కు "పోలీస్ అక్క" పేరుతో మహిళ కానిస్టేబుల్ ఎంపిక చేశారు. వారు పోక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్, మహిళ చట్టాలపై అవగాహన కల్పించనున్నారు. సిరిసిల్లలో షీ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన "పోలీస్ అక్కా" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించారు. జిల్లాలో మహిళా రక్షణకు ప్రథమ బాధ్యతగా తీసుకుంటూ మహిళ రక్షణయే దెయ్యంగా షీ టీమ్ ఆధ్వర్యంలో విన్నూత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే "పోలీస్ అక్క" పేరుతో జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ కానిస్టేబుల్ ఎంపిక చేయడం జరిగిందన్నారు. పోలీస్ అక్కగా ఎంపిక కాబడిన వారు షీ టీమ్ కి సహాయకంగా ఉంటారని ఎస్పీ పేర్కొన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని అన్ని పాఠశాలలు, కళాశాలలను సందర్శిస్తూ విద్యార్థులకు పోక్సో యాక్ట్, సెక్సువల్ హార్స్మెంట్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మహిళ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు వారు సంప్రదించే విధంగా షీ టీమ్, డయల్ 100, పోలీస్ అక్క నంబర్లు ఆయా పాఠశాలల్లో, కళాశాలల్లో ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని ఎస్పీ మహాజన్ సూచించారు. సోషల్ మీడియాలో వేదికగా విద్యార్థినుల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైతే నిర్భయంగా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

ఆటకట్టిస్తున్న షీ టీమ్?

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏర్పాటు చేసిన షీ టీమ్ సత్ఫలితాలు ఇస్తుందని ఎస్పీ తెలిపారు. విద్యార్థుల మహిళల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ ఈ సంవత్సరం 52 మంది ఆకతాయిలను రెండ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం మహిళలను, విద్యార్థులను వేధిస్తున్న వారిపై 60 పెట్టి కేసులు, 44 ఈఎఖీ లు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

×పిఎస్ ల వారిగా పోలీస్ అక్కలు...

సిరిసిల్ల టౌన్ - సరస్వతీ
తంగలపల్లి - సుజాత
మస్తాబాద - మంజుల
ఎల్లతకుంట -ప్రవలిక
ఎల్లారెడ్డిపేట - రోజా
గంభీరరావుపేట. శిరీష
వీరన్నపల్లి- స్వప్న.
వేములవాడ టౌన్ లత
వేములవాడ రూరల్ - రేణుకా
బోయినపల్లి. పినాకల్ యాదవ్
చందోర్తి . శ్రీవెన్నెల
కోనారావుపేట- సంధ్య
రుద్రాంగి. జి అమల

# 100 సంవత్సరాల మెదక్ చర్చి

మెదక్ : మెదక్ కేథడ్రల్.. దక్షిణ భారతదేశంలో అత్యధికంగా సందర్శించే చర్చిల్లో ఒకటి. దీనిని బ్రిటిష్ వెస్లియన్ మెథడిస్టులకు చెందిన చార్లెస్ వాకర్ పోస్నెట్ నిర్మించారు. 1914 - 1924 మధ్య దాదాపు 10 సంవత్సరాల నిర్మాణం తర్వాత.. డిసెంబర్ 25, 1924న దీన్ని ప్రారంభించారు.బ్రిటిష్ వెస్లియన్ మెథడిస్టులు మెదక్ చర్చిని నిర్మించారు, దీనిని డిసెంబర్ 25, 1924న పవిత్రం చేశారు. 1914లో కరువు సమయంలో.. ఈ ప్రాంతానికి సహాయం చేయడానికి.. పనికి ఆహారం కార్యక్రమంలో భాగంగా ఈ చర్చిని నిర్మించారు.మెదక్ చర్చిని గోతిక్ రివైవల్ శైలి కేథడ్రల్, ఎత్తైన స్తంభాలు, తడిసిన గాజు కిటికీలు, రాతి శిల్పాలతో నిర్మించారు. ఇది 100 అడుగుల వెడల్పు, 200 అడుగుల పొడవు ఉంటుంది. దాదాపు 5,000 మందికి వసతి కల్పించగలదు. చర్చి పైకప్పు బోలు స్పాంజ్ మెటీరియల్తో సౌండ్ప్రూఫ్తో నిర్మించారు. బెల్ టవర్ 175 అడుగుల ఎత్తులో ఉంటుంది.ఈ చర్చి తెలంగాణలోని మెదక్ జిల్లాలో ఉంది. దక్షిణ భారతదేశంలో అత్యధికంగా సందర్శించే చర్చిల్లో ఇది ఒకటి. మరో విశేషం ఏంటంటే.. భారతదేశంలో ఎక్కువ ఫొటోలు తీసింది ఈ చర్చినేమెదక్ చర్చి దక్షిణ భారతలో బిషప్ స్థానం దక్కించుకుంది. మెదక్ డయోసెస్ ఆసియాలో అతిపెద్దది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద డియోసెస్ ఇక్కడే ఉంది.మెదక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతాయి.

# జనం జేబులకు టోల్ చిల్లు

నెల్లూరు : ఆంధ్రప్రదేశ్‌లో టోల్ ఫీజులు జనం జేబులకు చిల్లు పెడుతున్నాయి. కొత్త నిబంధనలు అమల్లోకి రావడంతో సింగల్ ఎంట్రీ ఫీజులను వసూలు చేస్తున్నారు. దీంతో జనంపై భారీగా భారం పడుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని దాదాపె 65టోల్ గేట్లలో ఇదే రకమైన వసూళ్లు అమలవుతున్నాయి.ఆంధ్రప్రదేశ్ టోల్ ప్లాజాలలో భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ఫాస్ట్ ట్యాగ్ వినియోగంతో జనానికి అప్పటికప్పుడు ఎంత కోత పడుతుందో తెలియకపోయినా టోల్ వసూళ్లు లెక్క బయటపడేసరికి జనం గగ్గోలు పెడుతున్నారు. ప్రతి టోల్ గేట్ వద్ద సింగల్ ఎంట్రీని మాత్రమే అనుమతిస్తున్నారు. ప్రిపెయిడ్ తరహాలో ఫాస్ట్ ట్యాగ్‌లను వినియోగిస్తుండటంతో టోల్ ఫీజు ఎంత వసూలు చేస్తున్నారో వాహనాలకు అప్పటికప్పుడు తెలియడం లేదు.గత కొన్ని వారాలుగా ఒక రోజులో ఎన్నిసార్లు జాతీయ రహదారుల మీదుగా టోల్ ప్లాజాలను క్రాస్? చేస్తే అన్నిసార్లూ విడివిడిగా టోల్ ఫీజు చెల్లించాల్సి వస్తోంది. విజయవాడ- గుంటూరు మధ్య జాతీయ రహదారిపై పెదకాకాని- కాజా వద్ద ఉన్న టోల్ ప్లాజాలో ఒక్కసారి ప్రయాణిస్తే రూ.160 ఛార్జీ వసూలు చేస్తున్నారు. తిరుగు ప్రయాణంలో 24గంటల్లోపు అందులో సగమే వసూలు చేసేవారు.బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో నిర్మించిన జాతీయ రహదారుల గడువు ముగియడంతో కొత్త ధరలు అమల్లోకి వచ్చాయి. దీంతో అయా రహదారులపై వాహనం ఎన్నిసార్లు ప్రయాణిస్తే అన్నిసార్లు టోల్ ఫీజు చెల్లించాల్సి వస్తోంది. రాష్ట్రంలోని 65 టోల్ ప్లాజాలల్లో ఇదే పరిస్థితి ఉంది. వీటి నిర్మాణం, బీవోటీ గడువు ముగియడంతో అక్టోబరు నుంచి కొత్త నిబంధలన ప్రకారం టోల్ వసూలు చేస్తున్నారు.సెప్టెంబరు నెల వరకు జాతీయ రహదారులపై ప్రయాణించే కార్లకు ఒకవైపు ప్రయాణానికి రూ. 160 తిరుగు ప్రయాణంలో రూ.80 చెల్లిస్తే సరిపోయేది. 24 గంటల వ్యవధిలో ఆ కారు ప్రత్యేకంగా టోల్ ఫీజు చెల్లించాల్సిన అవసరం ఉండేది కాదు. అక్టోబరు నుంచి అమలులోకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనల ప్రకారం ఎన్నిసార్లు తిరిగితే అన్నిసార్లూ మొదటి వైపు ప్రయాణానికి ఒకవైపు పూర్తి ఫీజుతో పాటు రెండోసారి సగం ఫీజు చొప్పున వసూలు చేస్తున్నారు.విజయవాడ-గుంటూరు మధ్య నిత్యం వేల సంఖ్యలో ఉద్యోగులు వాహనాల్లో రాకపోకలు సాగిస్తుంటారు. తాజా నిబంధనతో వారిపై టోల్ రూపంలో తీవ్ర భారం పడుతోంది. టోల్ ఫీజుల మార్పులు గురించి ఎలాంటి ప్రకటన విడుదల చేయకుండా ఫాస్టాగ్‌లో వసూలు చేయడంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది.

# జీత్ కా విశ్వాస్

## సేల్స్ టీమ్‌లను ప్రేరేపించడానికి AI- జనరేటెడ్ థీమ్ సాంగ్ 'జీత్ కా విశ్వాస్'ని ఆవిష్కరించిన ICICI లాంబార్డ్ -మరొక ఇండస్ట్రీ ఫస్ట్ మార్కెటింగ్ ఇన్నోవేషన్, AI పాట అద్భుతమైన విజయాన్ని సాధించింది




**ముంబై, హైదరాబాద్, డిసెంబర్ 20 (ప్రజాకలం ప్రతినిధి):** మీరు, మీ ఉదయం-సాయంత్రం, రేడియో ప్రయాణంలో లేదా సోషల్ మీడియా స్క్రోల్ చేస్తున్నప్పుడు దీన్ని ఇప్పటికే విని ఉండవచ్చు. జీత్ కా విశ్వాస్ పాట రీల్స్ నుండి రేడియో వరకు సృష్టిస్తూ, భారతదేశం అంతటా శ్రోతల ఊహలను ఆకర్షిస్తోంది. సేల్స్ నిపుణుల కోసం ర్యాలీగా మారింది మరియు వారి అలుపెరగని స్ఫూర్తికి వేడుకగా మారింది. రహస్యం పరిష్కరించబడింది, మీరు రేడియోలో వింటున్న 'జీత్ కా విశ్వాస్' పాట మరియు అనేక రీల్స్ మరియు మీమ్‌లకు దారితీసిన గ్రామ్‌లో ట్రెండింగ్‌లో ఉంది, ఇది ఏ సినిమా నుండి లేదా ఏదైనా ప్లేబ్యాక్ ఆర్టిస్ట్ పాడిన పాట కాదు, దీనిని ICICI లాంబార్డ్ రూపొందించారు. ఈ హై-ఎనర్జీ పాట అభివృద్ధి చెందుతున్న ప్రతి వ్యాపారానికి వెన్నెముక వంటి సేల్స్ ఫోర్స్ కు నివాళి అర్పిస్తుందిముంబై, అనేది Gen AIని ఉపయోగించి పూర్తిగా అభివృద్ధి చేయబడిన భారతదేశపు మొట్టమొదటి పాట, ఇది ఆవిష్కరణ మరియు మార్కెటింగ్ శ్రేష్ఠత పట్ల ICICI లాంబార్డ్ నిబద్ధతను ప్రదర్శిస్తుంది. హింగ్లిష్, మలయాళం, తెలుగు మరియు తమిళ వెర్షన్లతో ఈ పాట సమ్మిళితతను జరుపుకుంటుంది, ఇది భారతదేశం యొక్క విభిన్న సాంస్కృతిక నిర్మాణంతో లోతుగా ప్రతిధ్వనిస్తుందని నిర్ధారిస్తుంది. ఆత్మవిశ్వాసాన్ని ప్రేరేపించే, జట్టుకృషిని జరుపుకునే సాహిత్యంతో, రాణించటానికి అలుపెరుగని ఉత్సాహాన్ని కలిగి ఉంటుంది"ప్రతి పిచ్‌ను కత్తిరించడం ద్వారా, మేము సంఖ్యలను దాటుతాము, పరిమితులను ఛేదిస్తాము"ఈ గీతం సేల్స్ ప్రొఫెషనల్స్ యొక్క నిరంతర స్ఫూర్తికి ఒక శక్తివంతమైన నివాళి. ఈ పాట ఏకీకృత శక్తిని హైలైట్ చేస్తుంది, ఇది ICICI లాంబార్డ్ తన విశ్వాసం మరియు ఆవిష్కరణల వారసత్వానికి కట్టుబడి ఉంటూనే దాని ప్రజలను గౌరవించడం మరియు సాధికారత కల్పించడంలో నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

అవకలన విధానం

వాట్సాప్ గ్రూపులు మరియు సోషల్ మీడియాలో సేల్స్ టీమ్ మరియు కంపెనీ ఉద్యోగులకు మొదటగా పరిచయం చేయబడిన ఈ పాట దేశవ్యాప్తంగా ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వడానికి విభిన్న ప్లాట్‌ఫారమ్‌లలో చేరే సేల్స్ ప్రొఫెషనల్స్ కోసం ఏకీకృత వాయిస్‌గా మారింది.

✓ ఇన్‌స్టాగ్రామ్ మీమ్స్ మరియు రీల్స్: దాని వైరల్‌ని విస్తరించడానికి, పాట ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రెండింగ్ ఆడియోగా క్రియేటివ్ మెమ్ మార్కెటింగ్ మరియు రీల్స్‌తో జత చేయబడి, పాట ద్వారా ప్రేరణ పొందిన వారి స్వంత కంటెంట్‌ను సృష్టించడానికి మరియు షేర్ చేయడానికి వినియోగదారులను ప్రోత్సహిస్తుంది.

✓ రేడియో ప్రచారం: ప్రముఖ రేడియో ఛానల్లలో ప్రసారమవుతున్న ఈ గీతం, ప్రాంతాల వారీగా ప్రసారమయ్యే ఆకాశవాణిలో శక్తిని నింపుతూ, దేశవ్యాప్తంగా శ్రోతలతో లయబద్ధమైన బంధాన్ని సృష్టిస్తోంది.✓ సోషల్ మీడియా విజయం: ICICI లాంబార్డ్ యొక్క అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో షేర్ చేయబడిన ఈ పాట అందరిని విశేషంగా ఆకట్టుకుంది, ఇది ప్రొఫెషనల్స్ మరియు అభిమానులలో వైరల్ హిట్‌గా దాని స్థానాన్ని పదిలపరుచుకుంది.

ఈ పాట ఇప్పటివరకు 10 మిలియన్ల మంది ప్రేక్షకులను చేరుకుంది.

"రంగం లేదా పరిశ్రమతో సంబంధం లేకుండా ప్రతి వ్యాపారానికి వెన్నెముకగా ఉండే సేల్స్ ప్రొఫెషనల్స్ యొక్క అచంచలమైన స్ఫూర్తిని జరుపుకోవడానికి ఈ గీతం రూపొందించబడింది" అని శ్రీమతి షీనా కపూర్, హెడ్ - మార్కెటింగ్, కార్పొరేట్ కమ్యూనికేషన్స్ & CSR, ICICI లాంబార్డ్ చెప్పారు. "వారి నిరంతర డ్రైవ్ మరియు అంకితభావం వ్యాపార విజయాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తాయి. మేము ఎల్లప్పుడూ వినూత్న మరియు గొప్ప మార్పును కలిగించే మార్కెటింగ్ వ్యూహాలలో ముందంజలో ఉన్నాము. పరిశ్రమ యొక్క మొదటి AI జనరేటెడ్ ప్రచారాన్ని సృష్టించడం నుండి, మా క్రెడిట్‌కు మరో పరిశ్రమ మొదటి AI జనరేటెడ్ పాటను మేము కలిగి ఉన్నాము.

"జీత్ కా విశ్వాస్ గీతం సిరీస్ ICICI లాంబార్డ్ యొక్క సేల్స్ & మార్కెటింగ్ టీమ్ యొక్క పూర్తి శక్తితో ప్రేరణ పొందింది మరియు మేము వారి పూర్తి సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడానికి జట్టును ప్రేరేపించడానికి ఆకర్షణీయమైన రాప్ సాహిత్యం మరియు సంగీతంతో వారి చేయగలిగిన వైఖరిని సంగ్రహించడానికి ప్రయత్నించాము" అని అర్జున్ కుమార్, సహ వ్యవస్థాపకుడు, కంటెంట్ చెప్పారు. ఈ పాట యొక్క విజయాన్ని కేవలం సంఖ్యలో మాత్రమే కాకుండా, ఐసిఐసిఐ లోంబార్డ్ యొక్క అమ్మకాల బృందాలు మరియు ఛానల్ భాగస్వాములలో ఐక్యత మరియు గర్వాన్ని పెంపొందించే సామర్థ్యంలో కొలుస్తారు. జీత్ కా విశ్వాస్ సేల్స్ ఇనిషియేటివ్‌లో భాగంగా, నిపుణులు తమ శ్రేష్ఠత కోసం పాటుపడేందుకు మరియు కలిసి తమ పరిమితులను అధిగమించేందుకు ఇది ఒక ర్యాలీ పాయింట్‌గా ఉపయోగపడుతుంది. దాని శక్తివంతమైన బీట్‌లు, వినూత్నమైన ఉత్పత్తి మరియు హృదయాన్ని కదిలించే సందేశంతో, ఇది కేవలం శ్రావ్యత కంటే ఎక్కువ-ఇది సంకల్పం, స్థితిస్థాపకత మరియు విజయం యొక్క ధ్వని. శ్రోతలు దాని రాగానికి అనుగుణంగా పాడుతున్నప్పుడు, ఐసిఐసిఐ లోంబార్డ్ తన ఉత్పత్తులకు మించి నిభాయే వాదే పట్ల తన నిబద్ధతను నిరూపిస్తూనే ఉంది-ఇది ఇవన్నీ జరిగేలా చేసే వ్యక్తులకు స్ఫూర్తినిస్తుంది.

# జనవరి 10 నుంచి వైకుంఠ దర్శనాలు

తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానం జనవరి 10, 2025 నుండి జనవరి 19, 2025 వరకు తిరుమలలో జరిగే పవిత్రమైన వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు సన్నాహాలు పారంభించింది. 10 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలపై టీటీడీ ఈవో జె.శ్యామలారావు, అదనపు ఈవో సిహెచ్.వెంకయ్య చౌదరి అధికారులతో కలిసి అన్నమయ్య భవన్‌లో ఏర్పాట్లు నిర్వహించి, సమీక్ష చేశారు. వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి ఈ నెల 23న ఉదయం 11 గంటలకు 10 రోజుల శ్రీవాణి టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారని ఈవో తెలిపారు. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు 10 రోజుల ఎస్‌ఈడీ టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారన్నారు.శ్రీవాణి ట్రస్ట్-లింక్డ్ వీఐపీ బ్రేక్ దర్శనం టిక్కెట్ల కోటాను డిసెంబరు 23న ఆలయ నిర్వాహకులు విడుదల చేస్తారని శ్యామలరావు చెప్పారు. ఉత్సవ కాలానికి సంబంధించిన రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటాను కూడా టీటీడీ విడుదల చేస్తుంది. టీటీడీ ఉత్సవాల్లో భాగంగా 10 రోజుల పాటు తిరుపతిలో ఎనిమిది టికెట్ కౌంటర్లు, తిరుమలలో ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేస్తుంది.టోకెన్లు లేదా టికెట్లు ఉన్న భక్తులు మాత్రమే శ్రీవారి దర్శనానికి అనుమతి ఉంటుంది. టోకెన్ లేని భక్తులు తిరుమలకు రావచ్చు గానీ వారికి దర్శనం లభించదు. టోకెన్లు లేదా టికెట్లు లేని భక్తులను క్యూ లైన్లలోకి అనుమతించరు. వైకుంఠ ఏకాదశి నాడు తెల్లవారుజామున 4:45 నిమిషాలకు ప్రొటోకాల్ దర్శనాలు ప్రారంభమౌతాయి. ఈ క్రమంలో వైకుంఠ ఏకాదశి రోజున వేదాశీర్వచనాలు కూడా రద్దవుతాయి. ఆ రోజున ఉదయం 9 నుండి 11 గంటలు వరకు స్వామివారు స్వర్ణ రథంపై ఊరేగుతారు. వైకుంఠ ద్వాదశి రోజున తెల్లవారు జామున 5:30 నుండి 6:30 వరకు శ్రీవారి పుష్కరిణిలో టీటీడీ అధికారులు చక్రస్నానం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.వైకుంఠ ఏకాదశి రోజు (జనవరి 10) దర్శనానికి ప్రోటోకాల్ వీఐపీలను మాత్రమే అనుమతిస్తామని టీటీడీ ప్రకటించింది. ఉత్సవాల కోసం భారీ యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, 10 రోజుల పండుగ కాలంలో తిరుమలలో వేదాశీర్వచనం, అన్ని రకాల విశేష దర్శనాలను ఆలయ సంస్థ రద్దు చేసింది. కాగా, సంప్రదాయం ప్రకారం, జనవరి 10న తిరుమలలో జరిగే స్వర్ణ రథోత్సవం, మరుసటి రోజు వైకుంఠ ద్వాదశి సందర్భంగా చక్రస్నానం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రోజుకు 3.5 లక్షల లడ్డూలను తయారు చేసి భక్తులకు పంపిణీ చేయడంతో పాటు 3.5 లక్షల లడ్డూలను టీటీడీ బఫర్ స్టాక్‌లో ఉంచనుంది.

టీటీడీ నిర్ణయాలివే..

వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి ఈ నెల 23న ఉదయం 11 గంటలకు 10 రోజుల శ్రీవాణి టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

ఈ నెల 24న ఉదయం 11 గంటలకు 10 రోజుల ఎస్‌ఈడీ టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

జనవరి 10 నుంచి 19 వరకూ 10 రోజులకు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి తిరుపతిలో 8 కేంద్రాలు, తిరుమలలోని ఒక కేంద్రంలో సర్వదర్శనం టోకెన్లు కేటాయిస్తారు.

తిరుపతిలోని ఎం.ఆర్.పల్లి, జీవకోన, రామానాయుడు స్కూల్, రామచంద్ర పుష్కరిణి, ఇందిరా మైదానం, శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్, తిరుమలలోని కౌస్తుభం విశ్రాంతి భవనంలో టోకెన్లు కేటాయిస్తారు. టోకెన్ జారీ కేంద్రాల వద్ద భక్తులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సీఈకి ఆదేశం. టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులకు మాత్రమే దర్శనాలకు అనుమతి ఇస్తారు. టోకెన్లు లేని భక్తులను దర్శన క్యూలైన్లలోకి అనుమతించరు.

వైకుంఠ ఏకాదశి రోజున ఉదయం 04:45 గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభం కాగా.. అధిక రద్దీ కారణంగా ఆ రోజున ఆలయంలో వేదాశీర్వచనం రద్దు చేశారు.

ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకూ స్వర్ణరథం, ఉదయం 5:30 నుంచి 6:30 వరకూ శ్రీవారి పుష్కరిణిలో చక్రస్నానం జరుగుతాయి. గోవిందమాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన సదుపాయం ఉండదు.

# దొంగతనం అంత ఈజీనా..

కాకినాడ : సులువుగా డబ్బులు ఎలా సంపాదించాలి అని వీడియోలు చూశాడో.. లేకపోతే దొంగతనం కేంద్రంసాగే మనీ హెయిస్ట్ లాంటి వెబ్ సిరీస్‌లు చూశాడో కానీ ఓ వ్యక్తి ఏకంగా ఓ కార్పొరేట్ గోల్డ్ షోరూంనే టార్గెట్ చేశాడు. కానీ ప్రాపర్ గా వర్కవుట్ చేయకపోవడం.. దోచుకున్న వరకే ప్లాన్ రెడీ చేసుకోవడం.. ఆ ఆ తర్వాత ఎక్కడికి వెళ్లాలో తెలియకపోవడంతో దొరికిపోయాడు. అది కూడా మామూలు పోలీసులకు కాదు.. ట్రాఫిక్ పోలీసులకు. కాకినాడ మెయిన్ రోడ్‌లో తనిష్క్ బంగారు ఆభరణాల షోరూం ఉంది. మధ్యాహ్నం సమయంలో కస్టమర్లు ఎవరూ లేరు. ఆ సమయలో ఓ యువకుడు వచ్చాడు. తనకు లావుపాటి గోల్డ్ చైన్ కావాలని చూపించమని అడిగాడు. సేల్స్ గర్ల్ ఆరేడు మోడల్స్ చూపించింది. అన్నింటిని తన చేతుల్లోకి తీసుకున్న ఆ వ్యక్తి వెంటనే జేబులో నుంచి తుపాకీ తీసి.. కదిలితే కాల్చేస్తానని హెచ్చరించాడు.దాంతో వచ్చిన వాడు దొంగ అని తెలిసి ఆ సేల్స్ గర్ల్ వణికిపోయింది. తర్వాత అతను ఆ నగలు తీసుకుని పరారయ్యాడు. చేతిలోతుపాకీ కూడా ఉండటంతో సెక్యూరిటీ కూడా ఆపలేదు. ఆ దొంగ అలా రోడ్డు మీదకు పరుగులు పెట్టిన వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెంటనే సిటీ బయటకు అనుమానాస్పద వ్యక్తులు వెళ్లకుండా తనిఖీలు చేయమని ఆదేశాలిచ్చి షోరూంను పరిశీలించేందుకు వచ్చారు. అయితే కాసేపటికే ఫారెస్ట్ ఆఫీసు దగ్గర ఓ యువకుడ్ని పోలీసులు పట్టుకున్నారని అతని వద్ద చాలా బంగారు ఆభరణాలు ఉన్నాయని కంట్రోల్ రూమ్ కు ఫోన్ వచ్చింది. వెంటనే వెళ్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ వ్యక్తి తుపాకీ చూపించి గోల్డ్ కొట్టేసి బయటకు వచ్చాడు కానీ.. ఎటు పోవాలో అర్థం కాలేదు. ఫారెస్ట్ ఆఫీస్ సెంటర్ దగ్గర అనుమానాస్పదంగా ప్రవర్తిస్తూండటంతో ఏమైందని ట్రాఫిక్ కానిస్టేబుల్ ప్రశ్నించాడు. అప్పటికే దొంగతనం చేశానన్న ఆందోళనతో.. ?ందరూ తననే వెంటాడుతున్నారన్న భయంతో వణికిపోతున్న ఆ యువకుడు పారిపోయే ప్రయత్నం చేశాడు. తేడాగా ఉండటంతో ట్రాఫిక్ పోలీసులు అతడిని పట్టుకున్నాడు. అతని జేబుల్లో వెదికితే బంగారం లభించింది. వెంటనే కంట్రోల్ రూంకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న గన్ స్వాధీనం చేసుకున్నారు. అది నిజమైన గన్ కాదని.. టాయ్ గన్ అని తేలింది. ఆ యువకుడ్ని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అతను ప్రొఫెషనల్ దొంగ కాదని.. అలా అయితే.. పకడ్బందీగా దోపిడీ చేసి పారిపోయేందుకు కూడా ఏర్పాట్లు చేసుకుని ఉండేవాడని పోలీసులు భావిస్తున్నారు.

# పార్టీకి తలనొప్పిగా మారిన కొలికపూడి



విజయవాడ : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీకి తలనొప్పిగా తయారైన ఎమ్మెల్యేల్లో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఒకరు. పార్టీ నేతలతో వివాదాలు, కర్ర పెత్తనం, దూషణలతో తీరు మార్చుకోమని పార్టీ పెద్దలు పదేపదే చెబుతున్నా ఆయనలో మాత్రం మార్పు రావడం లేదు.ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివానరావు మంగళవారం బెల్ట్‌షాపులపై దాడుల పేరుతో చేసిన హడావుడితో టీడీపీ ఇరకాటంలో పడింది. రాష్ట్రంలో ఎక్కడా బెల్ట్‌షాపులే లేవని ఓ పక్కన ఎక్సైజ్ మంత్రి మొదలుకుని ముఖ్యమంత్రి వరకు గొప్పలు చెబుతుంటే అధికార పార్టీ ఎమ్మెల్యే రోడ్లపై పరుగులు తీస్తూ బెల్టు దుకాణాల్లో తనిఖీలు చేస్తూ, అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని పట్టుకోవడం కలకలం రేపింది. ఎమ్మెల్యే ఇలా ఎందుకు చేశారనే దానిపై రకరకాల వాదనలు ఉన్నా టీడీపీ నేతలు మాత్రం ఎమ్మెల్యే తీరును తప్పు పడుతున్నారు. అధికారంలోకి వచ్చిన ఆర్నెల్లలోనే కొలికపూడి కంట్రవర్సీకి కేరాఫ్ అడ్రస్ అయ్యారు.అధ్యాపక వృత్తి నుంచి అమరావతి ఉద్యమంలోకి అడుగుపెట్టిన కొలికపూడి శ్రీనివాస రావును ఎన్టీఆర్ జిల్లా తిరువూరు రిజర్వుడు నియోజక వర్గం నుంచి పోటీ చేసే అవకాశం లభించింది. కూటమి ప్రభంజనంలో సునాయసం గానే గెలిచారు. గెలిచిన తర్వాత ఎమ్మెల్యే తీరులో ఒక్కసారిగా మార్పు వచ్చింది. నియోజక వర్గం మొత్తం తన చెప్పు చేతల్లో ఉండాలనే ధోరణిలో ఉండటంతో స్థానికంగా విభేదాలు మొదల య్యాయి. దీనికి తోడు స్థానికంగా ఉండే కుల, వర్గ రాజకీయాలు కూడా ఎమ్మె ల్యేకు మింగుడు పడలేదు. తిరు వూరులో ఉండే కుల ఆధిపత్య ధోరణు లు కూడా ఎమ్మెల్యే వైఖరికి కారణమనే ప్రచారం కూడా ఉంది.ఎమ్మెల్యేగా ఎన్నికైన నెలరోజుల్లోనే.. ఈ ఏడాది జూలైలో ఎ.కొండూరు మండలం కంభంపాడులో వైసీపీ నాయ కుడు పంచాయతీ స్థలం ఆక్రమించి, భవనం నిర్మిస్తు న్నాడని ఆరోపిస్తూ ఆ భవనం వద్దకు వెళ్లి జేసీబీతో దానిని పడగొట్టాల్సిందేనని ఆందోళనకు దిగారు. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటా మని అధికారులు చెప్పినా వినకుండా అక్కడే బైఠాయించారు. ఈ ఘటన సంచలనం కావడంతో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఉండవల్లి పిలిపించుకుని మందలించారు.ఆ తర్వాత పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నా రనే నెపంతో టీడీపీ ప్రజాప్రతినిధిని అందరి ముందు బట్టలిప్పి కొడతానం టూ బెదిరించడంతో అతని భార్య ఆత్మహత్యా యత్నం చేసింది. దీంతో అతని వర్గం నాయకులు విజయవాడలో ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగడం కలకలం రేపింది. తిరువూరులో మట్టి తరలింపుపై మీడియాలో వార్తలు రావడంతో వారిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ఎమ్మెల్యేపై స్థానిక నాయకులు టీడీపీ పెద్దలకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికార పార్టీ ఎమ్మెల్యే ఉండగానే నియోజక వర్గానికి మరో ఇన్‌ఛార్జిని నియమించారు. పార్టీలో ఇతర నేతలు జోక్యం చేసుకుని సర్ది చెప్పడంతో తీరు మార్చుకుంటానని బహిరంగంగా ప్రకటించారు మళ్లీ కొలికపూడి చెలరేగిపోయారు. వీధుల్లో పరుగులు తీస్తూ మద్యం దుకాణాల వద్ద హంగామా చేశారు. ఉదయాన్నే మద్యం షాపులకు వెళ్లి బెల్టు షాపులు నిర్వహిస్తున్నారంటూ షాపులకు తాళాలు వేయిం చారు. షాపు తాళాలు తీస్తే ఊరుకోనంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరువూరు పట్టణంలో ఉన్న షాపుల్ని పట్టణ శివార్లలో పెట్టుకోవాలని, బెల్టు షాపుల్ని తొలగించకపోతే తానే తొలగిస్తానంటూ మండిపడ్డారు.తిరువూరు నియోజక వర్గంలో ఉన్న 16 మద్యం షాపుల్లో తిరువూరు పట్టణంలో 4, రూరల్‌లో 2, గంపలగూడెంలో 4, ఎ.కొండూరులో 2, విస్సన్నపేటలో 4 షాపులు ఉన్నాయి. మద్యం వ్యాపారంపై ఎమ్మెల్యే జోక్యం చేసుకోవడం దుకాణాలు మూయించడంపై నిర్వాహకులు బిత్తరపోతున్నారు. ఎమ్మెల్యే వేధింపులపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని యోచిస్తున్నారు.

# జగన్ కు దూరమౌతున్న కాపు వర్గం



విజయవాడ : ఏపీలో అతి బలమైన ఓటు బ్యాంకు ఉన్న కాపు సామాజిక వర్గం వైసీపీ అధినేత జగన్‌ను వదిలి పెడుతోందా..? ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో ఈ చర్చ ఎక్కువగా జరుగుతోంది. ఆ మధ్య ఒకేసారి మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ రాజీనామా చేయడం తో ఈ చర్చ మరింత ఎక్కువైంది. 2024 ఎన్నికల్లో వైసిపి ఓటమి చెందిన తర్వాత కాపు సామాజిక వర్గ నేతలు వరుసగా ఆ పార్టీకి దూరం అవుతున్నారు. ముందుగా కిలారు రోశయ్య, సామినేని ఉదయభాను లాంటి నేతలు పార్టీకి రాజీనామా చేస్తే ఆ తర్వాత జగన్‌కు అత్యంత నమ్మకమైన స్నేహితుడిగా ఉన్న ఆళ్లనాని కూడా పార్టీకి రాజీనామా చేశారు. ఇది వైసిపినే కాకుండా రాష్ట్ర రాజకీయాలను కూడా షాక్‌కు గురి చేసింది. నిజానికి తొలి విడతలోనే ఆళ్ల నానిని మంత్రిని చేశారు జగన్మోహన్ రెడ్డి. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో మంత్రి పదవి కోల్పోయినప్పుడు నుంచి ఆయన ముభావంగానే ఉంటూ వచ్చారు. పార్టీ అధికారం కోల్పోగానే జగన్‌కు బై బై చెప్పేశారు. భీమవరంలో గ్రంధి శ్రీనివాస్‌ది కూడా అదే దారి. ఏకంగా 2019లో జనసేన అధినేత పవన్‌ను ఓడించి జయింట్ కిల్లర్‌గా పేరుపొందిన గ్రంధి శ్రీనివాస్‌కు కనీసం రెండో విడతలోనన్నా మంత్రి పదవి గ్యారెంటీ అని భావించారు. కానీ పలు సమీకరణల దృష్ట్యా జగన్ ఆయనపై దృష్టి పెట్టలేదు. దీనితో తనకు సరైన గుర్తింపు దక్కలేదని ఎప్పటినుంచో భావిస్తున్న గ్రంధి శ్రీనివాస్ ఎన్నికల తర్వాత పార్టీని వదిలేసారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అటు వైపు వెళ్ళిపోతారన్న విమర్శలు ఎదుర్కొనే అవంతి శ్రీనివాస్ కూడా వైసిపి నుంచి బయటికి వచ్చేసారు. జగన్ హయంలో ఆయన మంత్రిగా కూడా పనిచేశారు. ప్రస్తుతానికి వీరు మాత్రమే కాకుండా మరికొందరు కాపు నేతలు కూడా వైసీపీని వీడే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం.ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో జనసేన కాపులను, కాపులు జనసేన ను ఓన్ చేసుకుంటున్నారు. పవన్‌ను ఒక సీరియస్ పొలిటిషన్‌గా వారు గుర్తించడానికి కొంత టైం పట్టింది. ఎప్పటికైనా ఏపీలో కాపు సామాజిక వర్గం నుంచి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉన్న వ్యక్తిగా పవన్ని చూస్తున్నారు. దాని ఫలితమే 2024 ఎన్నికల్లో జనసేన సాధించిన 100% విజయం. ఇలాంటి పరిస్థితుల్లో వేరే పార్టీల్లో ఉండటం కన్నా జనసేనకు షిఫ్ట్ కావడమే మంచిదనే ఆలోచనలో కాపు సామాజిక వర్గానికి చెందిన నేతలు భావిస్తున్నారు. వీలైతే జనసేన లోనికో లేకుంటే కనీసం కూటమిలోని ఇతర పార్టీల్లోకో వెళ్లడం ప్రస్తుతానికి బెటరనే ఆలోచనలు వీళ్లు ఉన్నారు.విజయవాడ నుంచి ఉత్తరాంధ్ర వరకు కాపు సామాజిక వర్గం దాని అనుబంధ కులాల లీడర్లు ఎక్కువగా ఉన్నారు. ఓటర్లపరంగా కూడా వారి ప్రభావం ఈ ప్రాంతాల్లో ఉంటుంది.

# కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

- మోర్తాడ్ లో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు





మోర్తాడ్,( ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 20:

మోర్తాడ్ మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ పైన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం పై ఒక పక్క చర్చ జరుపుతూనే మేము రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నమంటునే అదే రాజ్యాంగ నిర్మాత అయినటువంటి డా,, బాబా సాహెబ్ అంబేడ్కర్ పై రాజ్యసభలో అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత దిగ్భ్రాంతికరం,ఇది వారి మనువాద దృక్పథానికి నిదర్శనం. ఇదేశంలో తరతరాలుగా అణచివేయబడిన జాతులకు తలెత్తి నిలబడేలా హక్కులు సాధించి వారి జీవితాలలో వెలుగు రేఖలు నింపిన నిజమైన దేవుడు డా,, బాబా సాహెబ్ అంబేడ్కర్ అన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా దేవుని పేరును పదే పదే జపించినంత మాత్రాన ఎవరు స్వర్గానికి పోరు, విశ్వంలో ఉన్న ప్రాణులన్నిటిపై సోదర భావం, సమానత్వ భావం కలిగి ఉండడమే మీరు అనుకుంటున్న స్వర్గానికి బాటలు వేస్తుంది అంతే గానీ మీలాంటి విద్వేషపరులు పదే పదే కాదు కోటి సార్లు జపించిన జరగదు.ఇలాంటి సంకుచిత, విద్వేష పూరిత మనస్తత్వం గల మీకు రాజ్యాంగ బద్ధమైన ఎలాంటి పదవిలో కొనసాగే అర్హత లేదు. డా,,బాబా సాహెబ్ అంబేద్కర్ గారిపై రాజ్యసభలో అమిత్ షా అనుచిత వాఖ్యలు చేసిన అమిత్ షా ని వెంటనే మంత్రివర్గం నుండి మరియు పార్లమెంట్ సభ్యత్వం నుండి భర్తరఫ్ చేసి మోడీ,బిజెపి పార్టీ తమకు రాజ్యాంగం పై గల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మోర్తాడ్ దళిత సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి, అమిత్ షా పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఇట్టి విషయమై మోర్తాడ్ ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు.

## రాంసాగర్ రైతులకు పామ్ ఆయిల్ పంటపై అవగాహన సదస్సు

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి డిసెంబర్ 20.

రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామ పరిధిలో ఆయిల్ పామ్ పంట సాగు పై వరి కొయ్యకాల్లు కాల్చటం వలన కలిగే నష్టాలపై అవగహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ సహాయ సంచాలకులు బాబు నాయక్, సిద్దిపేట ఆయిల్ ఫెడ్ జిల్లా ఇన్చార్జి అనిల్ మాట్లాడుతూ కొత్తగా ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు 90 శాతం సబ్సిడీ, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% సబ్సిడీ డ్రిప్ మరియు మొక్కలకి ఇవ్వడం జరుగుతుంది రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చు అన్నారు. పామాయిల్ చెట్లు నాటిన 14 నెలలకు పూత ప్రారంభమవుతుంది మొక్క 30 నేలలు వయసు వచ్చేవరకు లేత దశలో మగ, ఆడ పుష్పాలన తప్పనిసరిగా తొలగించాలి. చెట్టు యొక్క మొదలు భాగం ఊరుతుంది. 36 నెలల వయసులో గెలల బరువు బాగా వస్తుంది, ఎకరానికి నికరంగా ప్రతి సంవత్సరం 10 టన్నుల పామాయిల్ దిగుబడిని పొందవచ్చు ఐదు సంవత్సరాల తర్వాత ఆయిల్ పాములో కోకో పంట కూడా వేసుకోవచ్చు దీనివలన అధిక లాభాలు నికరంగా ఎకరానికి లక్ష వరకు ఆదాయం పొందవచ్చు తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలోనే మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తాము గేలలు ఫ్యాక్టరీ కి సరఫరా చేసిన మూడు రోజుల్లో నగదు రైతు ఖాతాల్లో జమవుతుంది. 2025 జూన్ నాటికి నంగునూరులో మండలంలో ఫ్యాక్టరీ అందుబాటులోకి రానుంది సిద్దిపేట జిల్లాలో ఇప్పటివరకు 11 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగులో ఉంది. ఆయిల్ ఫామ్ తోటలో మూడు సంవత్సరాల వరకు అంతర పంటలు



వేసుకోవచ్చు మొక్కజొన్న వేరుసెనగ పప్పు ధనియాల వంటి అనేక పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేష్, గ్రామ రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X@SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును
PUB/1257/24
ఇ-టెండరు ఆహ్వానిస్తూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)
ఈ దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరు, నిర్మాణం, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు రెండు ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.
క్ర.సం.: 01 ఎన్ఐటి నెం.: ఇ29సిటిఆర్‌డిఎస్‌సి-41-2024-25ఇపిసి3 తేది: 18-12-2024. పని పేరు: టెండరు నెం.ఇ20సిటిఆర్‌డి ఎస్‌సి-41-2024-25ఇపి సి3 తేది 18.12.2024 దక్షిణ మధ్య రైల్వేలోని నాందేడ్ డివిజన్‌లో అకోలా - అకోట్ & అమ్లాఖుర్ద్ - ఖాండ్వా సెక్షన్‌లో సివిల్ ఇంజనీరింగ్ మరియు ఎలక్ట్రికల్ జనరల్ పనులతో సహా ఇపిసి విధానంపై 2X25 కెవి ఎటి ఫీడింగ్ సిస్టం (ఒహెచ్ఇ & పిఎస్ఐ) డిజైన్, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పని చేయించుట కోసం ప్రతిపాదనలకు అభ్యర్థన. (ఆర్ఎఫ్‌పి) వివరాలు: అంచనా వ్యయం: రూ. 144,52,78,114.00/-. ఇఎండి/బిడ్ సెక్యూరిటీ: రూ. 72,26,400/-. డాక్యుమెంట్ ధర: ఆన్‌లైన్‌లో టెండరు డాక్యుమెంట్లను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. పూర్తి చేయు కాలం: 18 నెలలు. ముగింపు తేది:17-03-2025న 15.00 గం.ల వరకు.
1. బిడ్ డాక్యుమెంట్లు మరియు ఇతర వివరాల కోసం వెబ్‌సైట్ http://ireps.gov.inకు లాగిన్ చేయండి.
2. పాటదారు బిడ్ సెక్యూరిటీని ireps.gov.in ద్వారా ఏర్పాటు చేయాలి లేదా షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి బ్యాంక్ గ్యారంటీ బాండ్లుగా దాఖలు చేయాలి. బ్యాంక్ గ్యారంటీ బాండ్లు అనుబంధం -VII ప్రకారం ఉండాలి. అది బిడ్ చెల్లుబాటు కాలం నుండి 90 రోజుల కాలానికి చెల్లుబాటు ఉండాలి. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్స్ చెక్, డిపాజిట్ రశీదులు, ఎఫ్‌డిఆర్ మొదలైన వాటి ద్వారా మాన్యువల్ చెల్లింపులు అనుమతించబడవు.
3.టెండరుదారు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో టెండరు దాఖలు కాలంలో దాఖలు చేయవచ్చును. ఇది టెండరు ముగింపునకు పదిహేను రోజుల కాలం ఉంటుంది.
4. టెండరుదారు ఏదేని సవరణ కోసం (ఆన్‌లైన్‌లో జారీ చేయబడినవి మాత్రమే) టెండరు దాఖలు కాలం ప్రారంభ తేదీ వరకు గమనించవలెను.
డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరు-II, నిర్మాణం/సికింద్రాబాద్
PUB/1261/24
ఓపెన్ ఇ-టెండర్ నోటీస్ నెం. N/E.29/TrD/ Tender/18/2024-25, తేది: 18-12-2024 & N/E.29/TrD/Tender/19/2024-25, తేది: 18-12-2024
దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకం దారు సీల్డ్ టెండర్లు కోరుచున్నారు.
క్ర.సం.01.టెండర్ నెం:N/E.29/TrD/Tender/18/2024-25, పని వివరణ:పూర్ణ-అకోల లైన్ నుండి మన్మాడ్-సికింద్రాబాద్ లైన్ వరకు కనెక్ట్ చేయుటకు పూర్ణ జంక్షన్ వద్ద బైపాస్ లైన్ కొరకు ప్రస్తుతమున్న SCADA మోడిఫికేషన్‌తో సహా కొత్త SSP ఏర్పాటుతో కలిపి 25 KV AC OHE డిజైన్, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పనిచేయించుట. పూర్తిచేయు కాలం: 1 సంవత్సరం, సుమారు విలువ: రూ. 3,11,87,811.36, బిడ్ సెక్యూరిటీ: రూ. 3,05,900/-.
క్ర.సం.02. టెండర్ నెం: N/E.29/TrD/Tender/19/2024-25, పని వివరణ:NSL-TR స్టేషన్ల మధ్య కి.మీ. 30/1-2 వద్ద కాపలా గల LC No.11 & కి.మీ. 32/0-1 వద్ద LC No.13కు బదులుగా RUB ప్రతిపాదిత నిర్మాణం. పూర్తిచేయు కాలం: 6 నెలలు, సుమారు విలువ: రూ.16,13,638.00/-, బిడ్ సెక్యూరిటీ: రూ.32,280.00.
ముగింపు తేది: 15-01-2025 న 15.00 గం.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/టిఆర్/నాందెడ్
A1616
తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.


### మాజీ డి.ఇ.ఓ కనుసన్నల్లో

# విద్యాశాఖ నడుస్తుందా?

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) డిసెంబర్ 20:

నూతనంగా బాధ్యతలు చేపట్టిన విద్యాశాఖ అధికారికి సూచనలు సలహాలు ఇస్తూ సమస్యలను తప్పుదారి పట్టిస్తున్న వైనం జిల్లా విద్యాశాఖలో కండ్లకు అద్దినట్టుగా కనబడుతుంది. గతంలో మాజీ విద్యాశాఖ అధికారి చేసిన తప్పులను కప్పిపుచ్చుకోడానికి ప్రతిరోజు జిల్లా విద్యాశాఖలోని కొందరు సెక్షన్ క్లర్కులను,అధికారులను ఫోన్ లో సంభాషిస్తూ , మాజీ డిఇఓ హయాంలో ఇచ్చిన డిప్యూటేషన్లు మరియు ఇతర ఫైళ్ళలో జరిగిన అవినీతి బయటకు రాకుండా గైడ్ చేస్తున్నట్టు వినికిడి. అంతే కాదండి నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఈఓ ను సైతం న్యాయ సలహాలు ఇస్తానని లీగల్ గా ఏ విషయమైనా సమస్య రాకుండా చేస్తానని హామీ ఇచ్చినట్లు, తాను చేసిన గతంలో తప్పులను తెరపైకి రాకుండా చూడాలని ఒప్పందం కుదిరినట్టు వినికిడి. అందులో భాగంగా జిల్లా విద్యాశాఖలో పనిచేసే సిబ్బంది సెలవు పై ఉన్న సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ కు మూడు నెలల జీతం చేయడం,అనేక వార్త పత్రికల్లో ఈ వార్త రావడం వల్ల నామమాత్రపు దిద్దుబాటు చర్యలు తీసుకున్న గత డి.ఇ.ఓ. ఉపాధ్యాయ వర్గం నుండి ఏ చిన్న తప్పు జరిగిన, ఇంక్వైరీరిపోర్టు లేకున్నా ప్రతిదానికి సస్పెండ్ చేసి, ఆదాయ వనరుగా వాడుకున్న గత విద్యాశాఖ అధికారి. డి ఇ ఓ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది సెలవులో ఉన్నా కాలానికి జీతం చెల్లించడం, లీవ్ లెటర్ ను పోగొట్టడం మల్లి దొరికిందని చెప్పడం, పాత తేదీలలో మళ్ళీ రాయించుకోవడం విచిత్రం. డి.డి.ఓ బాధ్యతలు నిర్వహిస్తున్న ఏ.డి. మూడు నెలల జీతం కళ్ళు మూసుకొని చేసిన ఆ అధికారి పై ఏ విధమైన చర్యలు తీసుకోలేదు ప్రతిరోజూ అకౌంట్స్ చూస్తున్న సూపరిండెంట్, డి.డి.ఓ గా ఉన్న ఏ.డి, బి-4 సెక్షన్ సీనియర్ అసిస్టెంట్లు కళ్ళు మూసుకొని మూడు నెలల జీతం చేయడం, వార్తాపత్రికల్లో వచ్చిన తర్వాత తీసుకున్న జీతాన్ని చాలన్ రూపంలో కట్టించడం. చర్యలు లేకుండానే సమస్యను పక్క దారి పట్టించడం. సదరు ఉద్యోగి విధుల్లో చేరిన తర్వాతనే ఆ ఉద్యోగి జీతం చెల్లించాలి. కానీ నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ తనకు తాను కొత్త రూల్స్ రూపొందించుకున్నది. విద్యా శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ కోసం సమాన హోదా ఉన్న అధికారి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ చేత విచారణ చేయించి సమస్యను కప్పి పుచ్చడానికి సర్వ ప్రయత్నం చేశారు కానీ చివరికి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ నా వల్ల విచారణ చేయడం కుదరదని డి ఈ ఓ గారి ఆదేశాలను తిరస్కరించడం జరిగింది. ప్రస్తుతం ఆర్విఎం లో పనిచేస్తున్న జి.సి.డి.ఓ చేత విచారణ చేపట్టడానికి డిఇఓ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. తన కార్యాలయ సిబ్బంది చేతనే విచారణ జరిపి సమస్యను కప్పి వేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ విధంగా కార్యాలయ సిబ్బందితో విచారణ చేపట్టడం పలు అనుమానాలకు దారితీస్తుంది. ఈ విధమైన ఆలోచనలు గత డి ఈ ఓ యొక్క సూచనలు సలహాల మేరకు విద్యాశాఖ నడవడం, డిప్యూటేషన్లు మరియు ప్రమోషన్లకు సంబంధించిన విషయాల ఫైళ్లను ఇవ్వకుండా దాచిపెట్టడం అనేక అనుమానాలకు దారితీస్తుంది. ఆర్.టి.ఐ కింద అడిగిన కామ్ స్కాం పదోన్నతులకు సంబంధించిన సమాచారం డి ఎస్ ఈ నుండి పూర్తి ఆదేశాలు ఇచ్చిన ఇప్పటివరకు కామ్ స్కాం సమాచారం కూడా ఇవ్వకుండా ఆపడం వలన పలు అనుమానాలకు తెరలేపుతుంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు, జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి మూడు నెలలు పని చేయని కాలానికి కళ్ళు మూసుకొని జీతం చేసిన డి.డి.ఓ (సాలరీ డిస్బర్సింగ్ ఆఫీసర్) పై, క్యాంప్స్ కాం కింద అడిగిన సమాచారాన్ని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. డీఈఓ కార్యాలయంలో ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. ఇప్పటివరకు విద్యాశాఖ పై సమగ్ర విచారణ చేపట్టిన దాఖలాలు లేవు. అవినీతిలో పేరుకుపోయిన విద్యాశాఖను తక్షణమే ప్రక్షాళన చేయాలి.

## గాడ్గేబాబాకు రాజ్యాంగ ప్రియంబుల్ తో ఘననివాళి

ముంబై, ( ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 20:

మూడనమ్మకాల నిర్మూలన సంఘం (ఎంఎన్ఎస్), దోబీఘాట్ తెలుగు రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ముంబై మహాలక్ష్మి స్టేషన్ సమీపంలోగల సంత్ గాడ్గేబాబా విగ్రహం వద్ద ఆయన మహాపరినిర్వాన్ (వర్ధంతి) కార్యక్రమం నిర్వహించారు. ఆరంభంలో దేబుజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళార్పించారు. ఈ సందర్భంగా ఎంఎన్ఎస్ ముంబై



గౌరవాధ్యక్షులు బాలబోయిన రాంప్రసాద్ మాట్లాడుతూ దేశంలో గాడ్గేబాబా మూఢనమ్మకాలకు విరుద్ధంగా ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చారన్నారు. తాను చదువుకున్న వ్యక్తి కాకపోయిన తర్కించేతత్వం, హేతుబద్ధ ఆలోచన, ప్రశ్నించే తత్వాలను తన కీర్తనల ద్వారా సామాన్య జనంలో నూరి పోశారని అన్నారు. బాబాసాహెబ్ మరియు దేబుజి ల మధ్యగల హేతువాద ఉద్యమ సంబంధాల్ని రాంప్రసాద్ చక్కగా విశ్లేషించారు. రజక సంఘం నేత తడకపల్లి నరేష్ రజక్ మాట్లాడుతూ గాడ్గేబాబా తన జీవితాంతం ప్రచారం చేసిన దానిని డాక్టర్ అంబేడ్కర్ రాజ్యాంగంలో "హేతువాదాన్ని" పొందుపర్చారన్న సత్యాన్ని జ్ఞాపకం చేశారు. సీనియర్ అంబేడ్కరిస్ట్ వడ్డి సూర్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల రాజ్యాంగ నిర్మాతను అవమాన పర్చిన కేంద్ర హోంమంత్రి వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ, అమిత్ షా దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. చివర్లో కార్యకర్తలందరు భారత రాజ్యాంగ "ప్రియంబుల్" ను సామూహికంగా చదివారు. ఇందులో ముత్యాల రవీందర్, చౌవల్ రమేష్, కల్లూరి మల్లేష్, ప్రవీణ్ కన్రాజ్, ఏడపల్లి రమేష్, కల్లూరి లక్ష్మణ్, మూలనివాసి మాలజీ తదితర్లు పాల్గొన్నారు.

### చేయుత్తిన చోట

## ఆపని పల్లెవెలుగు బస్సులు:

నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 20 :

రిక్వెస్ట్ స్టాప్ సమస్యపై ప్రయాణికుల ఆవేదన పట్టించుకోని జిల్లా అధికారులు



నిజామాబాద్ జిల్లాలో పల్లెవెలుగు బస్సులు రిక్వెస్ట్ స్టాపుల్లో ఆగకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ గమ్యస్థానాలకు చేరుకోవడంలో సమస్యలు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు ఆర్టీసీ డిపో మేనేజర్లకు సమస్యను తెలియజేసినా, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రత్యేకంగా డిపో 1 మరియు డిపో 2 మేనేజర్ల స్పందన లేకపోవడం పట్ల ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రిక్వెస్ట్ స్టాపుల్లో బస్సులు ఆగకపోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానికులు, ప్రయాణికులు తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఉన్నతాధికారులను తక్షణమే ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్య పరిష్కారం కావడం లేదు.బాధ్యత గల అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరిస్తాను

నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 20 :

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని పరిష్కరిస్తానని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హామీ ఇచ్చారు.



తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా అధ్యక్షులు కే .రామ్మోహన్రావు ఆధ్వర్యంలో కమిటీ కలిసింది. డిసెంబర్ 17 పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులను ఆయన అభినందించారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని , సీనియర్ సిటిజన్స్ యొక్క అనుభవం కుటుంబానికి, సమాజానికి ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రతినిధులు కలెక్టర్ ని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా నాయకులు రామ్మోహన్ రావు, హమీద్దీన్, ఈవీఎల్ నారాయణ , ప్రసాదు, జీవన్ రావు, లక్ష్మీనారాయణ, బాబా గౌడ్, రైసుద్దీన్, బాలస్వామి తదితరులు ఉన్నారు.

## కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ గా నియమించాలి

హన్మకొండ : వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు, ఈసీఎఎన్ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్.ఆర్డి ఏఎన్ఎంలు ఇతర అన్ని రకాల ఏఎన్ఎంలను రాత పరీక్ష లేకుండా యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం వరంగల్ లోని డిఎంహెచ్ఓ కార్యాలయాల ముందు 48 గంటల నిరసన కార్యక్రమం చేపట్టారు. హనుమకొండ,వరంగల్ జిల్లాల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినట్లు వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నేత, తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ తెలిపారు. గురువారం తెలంగాణ వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు వరంగల్ లోని డి ఎంహెచ్ఓ కార్యాలయం ముందు జరిగిన 48 గంటల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న యాద నాయక్, జే సుధాకర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏ.ఎన్.ఎంలు 24 సంవత్సరాల నుండి రెగ్యులర్ కాకపోవడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. గత 24 సంవత్సరాలుగా సమస్యల పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు,నిరవధిక సమ్మెలు చేసిన ప్రభుత్వం నేటికీ రెగ్యులర్ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో సమ్మె సందర్భంగా ఏఎన్ఎంల న్యాయమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం

తేది:02-09-2023న ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిందని ఈ కమిటీ ఏఎన్ఎంలతో చర్చించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలని ఉన్న ఆ కమిటీ రిపోర్ట్ లేకుండ రాత పరీక్ష తేదీ ప్రకటించడం వెనుకాల ఉన్న అంతర్యామేమిటని అన్నారు. రాత పరీక్షను వాయిదా వేయాలని రాష్ట్రవ్యాప్తంగాకాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్న 6,500 మంది ఏఎన్ఎంలు డిమాండ్ చేస్తున్నారని అందులో భాగంగానే ఈరోజు



రాష్ట్రంలోని 33 జిల్లాల ముందు 48 గంటల నిరసన కార్యక్రమాలు జయప్రదంగా జరుగుతున్నట్లు యాద నాయక్ తెలిపారు. ప్రభుత్వం బేషజాలకు పోకుండా వెంటనే రాత పరీక్షను వాయిదా వేయాలని లేనియెడల నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నాయకులు జే సుధాకర్, శ్రీనివాస్, సుజాత,సరోజ చంద్రకళ,ప్రభావతి, సాంబలక్ష్మి,మంజుల,పుష్పలత,విజయ కవిత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా.. రాజీనామా చేయాలి

### -దళితులంటే ఆయనకు చిన్నచూపు
### - టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి
### -అందుకే వారి మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడ్తున్నడు
### -కామెంట్లను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్.

హైదరాబాద్, డిసెంబర్ 20 (ప్రజాకలం ప్రతినిధి):

అంబేద్కర్ పైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని దళితులకు క్షమాపణ చె ప్పాలని, పదవికి రాజీనామా చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం నంగునూర్ లో విలేకర్ల తో



మాట్లాడారు.దళితుల మీద కక్షతోనే అమిత్ షా ఇలాంటి వ్యా ఖ్యలు చేస్తున్నారని, దళితులంటే ఆయనకు చిన్న చూపు అని మండిపడ్డారు. అంబేద్కర్ పైన అమిత్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సభ్య సమాజం పైన చేసినట్టే నన్నారు అమిత్ ష మాటలను చూస్తుంటే ఆయనకు దళిత కులాల మీద వివక్ష కొట్టొచ్చి నట్లు కనిపిస్తున్నది. వివక్ష పోవాలనే అంబేద్కర్ పోరాటం చేసి ఆత్మగౌరవం కల్పించారని గుర్తు చేశారు. అలాంటి అంబేద్కర్ పై అమిత్ షా ఇష్టమున్నట్లు మాట్లాడడం ఏమిటి? వెంటనే పదవికి రాజీనామా చేయాలి" అని డిమాండ్ చేశారు. అభివృద్ధికి దూరంగా ఉన్న దళితు లను ఎలా అభివృద్ధిచేయాలి.. ఎలా ప్రోత్సహించాలి అనే ఆలోచన చేయకుండా, మనోభావాలు దెబ్బతీసే విధంగా అమిత్ షా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యా ఖ్యలను వెనక్కి తీసుకొని.. బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. హెచ్చరిం చారు. ఈ కార్యక్రమం లో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చెలికాని యాదగిరి, ఎ స్సీ సెల్ జిల్లా కన్వీనర్ ముస్త్యాల యాదగిరి,బీసీ సెల్ మండల అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనెపల్లి శివ గౌడ్, నంగునూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అనరాజు నాగరాజు, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, భాస్వరాజు రాములు,దేవులపల్లి చింటూ, ముక్కెర లింగం యాదవ్,పాల్గొన్నారు.

## క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించాలి:కొలన్



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపలి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జిహెచ్ఎంసి పరిధిలో ఉన్నటువంటి అన్ని డివిజన్లలో జరగబోయే ఈనెల క్రిస్మస్ సెలబ్రేషన్స్ నిమిత్తమై డివిజన్లో వారీగా ఎంపిక చేసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పాస్టర్లకు అందజేసి సెలబ్రేషన్స్ కి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ ఇంచార్జి కోఆర్డినేటర్ కల్లోజి రవికుమార్, పృథ్వి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ పాస్టర్స్ చైర్మన్ గోడి శేఖర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కు పాల్పడిన ఇద్దరు దొంగలు అరెస్ట్

శామీర్ పేట/ డిసెంబర్ 20 ( ప్రజా కలం ప్రతినిధి ) :




జల్సాలకు అలవాటు పడి ఈజీ మనీ కోసం చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన ఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శుక్రవారం శామీర్ పేట పోలీస్ స్టేషన్లో పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈనెల 10వ తేదీన మూడు చింతలపల్లి గ్రామంలో ఓ వృద్ధురాలి మెడలో నుంచి బంగారు పుస్తెల తాడులో కొద్ది భాగం చైన్ స్నాచింగ్ ప్రయత్నించిన విషయం విధితమే. దీన్ని ఛాలెంజ్ గా తీసుకున్న శామీర్ పేట పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో దాదాపు 70 సీసీ కెమెరాలను పరిశీలించి బండ్లగూడకి చెందిన అంజి రెడ్డి, బోలి గూడెంకు చెందిన నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేశారు. వీరిద్దరూ ఐటీ కంపెనీలో క్యాబ్ డ్రైవర్లుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈజీ మనీకోసం అలవాటు పడి నగర శివారు మూడు చింతల పల్లిలో చైన్ స్నాచింగుకు పాల్పడ్డారు. వీరిని కోర్టుకు తరలించి రిమాండ్ చేసి తగిన శిక్ష పడేటట్లు చేస్తామని తెలిపారు. అనంతరం శామీర్ పేట ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ..... నేర రహిత సమాజంలో భాగస్వాములవ్వడానికి ప్రజలందరూ సీసీ కేమోరాలు విధిగా ఏర్పాటు చేసుకోని పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటేక్టీవ్ ఇన్స్పెక్టర్ గంగాధర్, సి ఎస్ నాయుడు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆస్థిని దుర్వినియోగం చేస్తే సహించేది లేదు:కూన శ్రీశైలంగౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి కొంపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రక్కన ప్రజల తాగు నీటి కోసం 2017లో నిర్మించిన వాటర్ ట్యాంకులను ఎలాంటి సమాచారం అందించకుండా కాంట్రాక్టర్ కూలగొట్టిన తీరును కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ తీవ్రంగా ఖండించారు. అనంతరం కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిత తనిఖీ చేసి విద్యార్థులకు మరుగుదోడ్లు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని హెడ్మాస్టర్ కి సూచించారు. ప్రభుత్వ ఆస్థిని దుర్వినియోగం చేస్తే సహించేది లేదన్నారు. ఈకార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కావాలి గోపాల్, పూర్ణచంద్రరావు, అశోక్ రెడ్డి, దశరథ్, ఆంజనేయులు ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, ఖదీర్, నవీన్ ముదిరాజ్, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అమిత్ షా వాఖ్యలను ఖండిస్తున్నాం

### :ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన అధ్యక్షులు డాక్టర్ ఏ జేమ్స్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కించపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాలాన్నియు కీర్తించుచుండగా మనదేశంలో ఆయనపై అవమానకర వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన అధ్యక్షులు డాక్టర్ ఏ జేమ్స్ పేర్కొన్నారు.



పార్లమెంటులో అత్యున్నత స్థానంలో ఉండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పదేపదే స్మరించు కోవడం కాదని దేవుడిని మొక్కుతే ఏడు తరాలపాటు మోక్షం జరుగుతుందని చెప్పటం ఆయన అహంకారానికి నిదర్శనమని కొందరికి అంబేద్కర్ పేరు అంటే నచ్చకపోవచ్చు కానీ ప్రస్తుత స్వతంత్ర స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్న ప్రతి భారతీయుడు ఆరాధించే ఆయన అంబేద్కర్ పేరు పలకడానికి గుండె పెదవులు కూడా ఎంతో సంతోషిస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు గట్టు అశోక్, విజయభాస్కర్, మంచింటి అంజన్న, జిజే రత్నం, తదితరులు పాల్గొన్నారు.



## సభా మర్యాదలు పాటించని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

### కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి


సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి డిసెంబర్20.

దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అగౌరవ పర్చిన ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయాలని దౌల్తాబాద్ మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి అన్నారు. ఓ స్పీకర్ ను అవమానించిన వారి సభ్యత్వం రద్దుకు డమాండ్ చేస్తున్నామన్నారు. దళిత వ్యక్తి సభాపతి అయినందునే ఎమ్మెల్యేలు పేపర్లు చింపి విసిరారన్నారు. వారి ప్రవర్తన దురహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. గతంలో సంపత్ కుమార్ పేపర్ విసిరేస్తే అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని స్పీకర్ కోరుతున్నామన్నారు. నిన్న ఔటర్ స్కాంలో కేటీఆర్ ని ఇరికించినందుకు కవర్ చేసుకునే పనిలో హరీష్ రావు ఉన్నారని కేటీఆర్, కేసిఆర్ మెప్పుకోసం స్పీకర్ ముందు విన్యాసాలు చేస్తున్నాడని మండిపడ్డారు.

## ప్రజలను పక్కదారి పట్టించేందుకే ఆక్రమ కేసులు - మాధవరం రంగారావు

కూకట్ పల్లి, డిసెంబర్ 20, ప్రజా కలం ప్రతినిధి:

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టించిన అక్రమ కేసును ఖండించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తన స్వార్థం కోసం తన కుటుంబ స్వార్థం కోసం చేస్తున్న అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి అడ్డు తలుగుతున్నందుకు కేటీఆర్ ను ఏదో ఒక విధంగా కేసులు పెట్టి జైల్లో వేయాలని చూస్తున్నాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీల మీద ఎప్పుడైనా రివ్యూ మీటింగ్ పెట్టిన దాఖలాలు లేవని, కానీ కేటీఆర్ ను ఏ విధంగానైనా జైల్లో వేయాలని పోలీస్ శాఖ మరియు తోటి మంత్రులను కూర్చోబెట్టుకొని ప్లాన్ చేయడం తన కక్షపూరిత వ్యక్తిత్వానికి నిదర్శనమని అన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా నిన్నటి వరకి రేవంత్ మీద పోటీ చేసిన పట్నం నరేందర్ రెడ్డి ని అక్రమ కేసు బనాయించి జైల్లో ఉంచారని, ఇప్పుడు కేటీఆర్ పై అక్రమ కేసు బనయించి జైల్లో వేయాలని చూస్తున్నారని, ఎంత చేసిన భయపడే వాళ్ళు ఎవరూ లేరని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో కచ్చితంగా మీకు బుద్ధి చెప్తారని అన్నారు.



## గ్యార్వీ షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న జగదీశ్వర గౌడ్



కూకట్ పల్లి, డిసెంబర్ 20, ప్రజా కలం ప్రతినిధి:

ప్రతి సంవత్సరం ముస్లిం మాసాల ప్రకారం రబ్బీసాని మాసంలో దర్గ వద్ద గ్యార్మీ పండుగను, హిందువులు, ముస్లింలు మమేకంగా ఘనంగా జరుపుకుంటారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గ్యార్మి పండుగ పురస్కరించుకుని అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈద్గా నందు నిర్వహించిన ఉత్సవాల్లో స్థానిక కార్పొరేటర్ శ్రీ.దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పాల్గొన్ని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఒకరి ఇంటి వద్ద నుండి సందల్ ఊరేగింపుతో దర్గా వద్దకు చేరుకుని ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుండి జెండా దర్గా వద్దకు తీసుకువచ్చి దర్గా వద్ద నిలుపుతారని అన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూన సత్యం గౌడ్, కావూరి ప్రసాద్, వాసు, నవీన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, నవాజ్, కైజర్, సయ్యద్, రెహ్మాన్, సుల్తాన్, అబ్దుల్, కలీల్, అలహాబాక్ష, ముస్తఫా, షఫీ, సోయల్ తదితరులు పాల్గొన్నారు.



## రామ, శివ నామ లిఖిత మహాయజ్ఞంలో పాల్గొనండి - రామకోటి రామరాజు

గజ్వేల్:20 డిసెంబర్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

రామ, శివ నామ లిఖిత మహా యజ్ఞంలో పాల్గొని దేవదేవుల ఆశీర్వాదం పొందాలని రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షుడు రామకోటి రామరాజు అన్నారు.

శుక్రవారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో రామకోటి రామరాజు ఆధ్వర్యంలో రామ, శివ లిఖిత పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ నామస్మరణ చేయాలని రామ, శివ లిఖిత మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ 20 వార్డు అధ్యక్షుడు రాచకొండ శ్రీనివాస్, కృష్ణ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి డిసెంబర్ 20.

బతుకుదెరువు కోసం హైదరాబాద్ వలస వెళ్లి అప్పుజేసి ఆటో కొనుగోలు చేసి ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తూ, అప్పు తీర్చలేక పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పంగ యాదగిరి (48) ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. గతంలోనే కుటుంబంతో కలిసి బతుకుదెరువు కోసం హైదరాబాద్ వలస వెళ్లాడు. ఖైరతాబాద్ లో నివాసం ఉంటూ జీవనోపాధి కోసం ప్రైవేట్ ఫైనాన్స్ లో అప్పుజేసి ఆటో కొనుగోలు చేశాడు. ఆటో ద్వారా ఉపాధి లేకపోవడంతో అప్పులు కట్టలేని పరిస్థితి తలెత్తింది. ఈనెల 14వ తేదీన ఉదయం సొంత గ్రామం కొత్తపల్లికి ఆటోలో వచ్చారు. అప్పులు తీర్చే మార్గం కనబడక, జీవితం పై విరక్తి చెంది పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. హైదరాబాదులో చికిత్స పొందుతూ గురువారం రాత్రి 11:00 గంటలకు యాదగిరి మృతి చెందాడు. మృతుడి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఏఎస్ఐ దేవయ్య తెలిపారు.




# లోపించిన కలెక్టర్ ఆజమాయిషి



నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 20: లేబర్ కమిషన్ ఆఫీస్ పై కలెక్టర్ అజమాయిషీ ఉండదా? వారు వచ్చిందే వేళ!

నిజామాబాద్ జిల్లా లేబర్ కమిషన్ ఆఫీస్ అధికారులు కార్యాలయానికి వచ్చిందే వేళగా మారింది. అధికారులు సమయపాలన పాటించకపోవడం వల్ల కార్యాలయానికి వచ్చిన కార్మికులకు తిప్పలు తప్పడం లేదు. శుక్రవారం లేబ ర్ కమిషన్ ఆఫీస్ అధికారులు 11 గంటలు దాటిన ఒక్కరు హాజరు కాలేదు. అధికారుల సమయానికి రాకపోవడంతో కుర్చీలు ఖాళీగా ఉన్నాయి. లేబర్ కమిషన్ ఆఫీస్ అధికారులు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వహించాలి. వేళ,పాల లేకుండా వచ్చిందే వేళ,పోయిందే వేళ గా తయారయ్యారు. అధికారులు ఏ సమయానికి వస్తారో, అటెండర్లకు ముందే తెలిసిపోవడంతో 11 గంటలు దాటిన తర్వాత గదులను ఊడ్చుతున్నారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి విధులకు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# విశాఖ గైడ్‌లైన్స్ అమలు జరిగేలా చర్యలు చేపట్టాలి

## - మహిళా జర్నలిస్టుల సమస్యలపై కమిషనర్ కు వినతిపత్రం

## - టీయు డబ్ల్యూజే మహిళా విభాగం జర్నలిస్టుల వినతి



హైదరాబాద్, డిసెంబర్ 20 (ప్రజాకలం ప్రతినిధి): మీడియా సంస్థల్లో వృత్తి పరంగా మహిళా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించాలని కోరుతూ సమాచార శాఖ కమిషనర్ ఎస్. హరీష్, ఐఏఎస్‌కి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) మహిళా సంక్షేమ కమిటీ విజ్ఞప్తి చేసింది. శుక్రవారం నాడు సచివాలయంలో ఆయన ను కలిసిన ప్రతినిధి బృందం, మహిళా జర్నలిస్టుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. మహిళా జర్నలిస్టులకు తమ వాటా ప్రకారం అక్రెడిటేషన్లు ఇచ్చే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని వారు కోరారు. ప్రతి మీడియా సంస్థలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఉండాలనే నిబంధన ఉన్నప్పటికీ అది కూడా అమలు కావడం లేదని వారు విచారం వ్యక్తం చేశారు. విశాఖ గైడ్‌లైన్స్ ప్రకారం ప్రతి మీడియా సంస్థలోనూ జెండర్ సెన్సిటివిటీ వర్క్ షాప్స్ జరగాలనే నిబంధన కూడా కాగితాలకే పరిమితమైందన్నారు. ఇప్పటినుంచైనా విశాఖ గైడ్‌లైన్స్ ప్రతిచోటా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఐసీసీ గైడ్‌లైన్స్ పాటించని సంస్థలకు అక్రెడిటేషన్లు ఇవ్వరాదనే నిబంధనను తీసుకురావాలని వారు కోరారు. ఐసీసీలో ఇచ్చే ప్రతి కంప్లైంట్ మీడియా అకాడమీ దృష్టికి కూడా తీసుకువచ్చేలా అకాడమీ ఆవరణలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. తమ సంస్థలో పని చేస్తున్న మహిళా ఉద్యోగుల జాబితాను ప్రతి మీడియా సంస్థ కచ్చితంగా ఆరు నెలలకోసారి మీడియా అకాడమీకి సమర్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్ల స్థలాల కేటాయింపులో మహిళా జర్నలిస్టులకు 33 శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని, అక్రెడిటేషన్ లతో సంబంధం లేకుండా మహిళా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు మంజూరీ చేయాలన్నారు. ఆయా మీడియా సంస్థలు పూర్తి స్థాయి మాస్టర్ హెల్త్ చెకప్ క్యాంపును ఆరు నెలలకోసారి నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. మీడియా సంస్థల్లో పనిచేసే మహిళ ఉద్యోగులకు రాత్రివేళల్లో తప్పనిసరిగా రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు, ఇబ్బందులు, మహిళా జర్నలిస్టుల భద్రత, ఇతర సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతినిధి బృందం కోరింది. పైఅంశాలపై ప్రభుత్వంతో చర్చించి, విధివిధానాలను రూపొందించి, మహిళా జర్నలిస్టుల సంక్షేమానికి తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కమిషనర్ గారు హామి ఇచ్చారు. మహిళా జర్నలిస్టుల సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే మహిళా సంక్షేమ కమిటీ బాధ్యులు కళ్యాణం రాజేశ్వరీ, యశోద, ప్రతిభ, వాకా మంజుల, యన్ రాజేశ్వరి, తరుణ, సాజిదా బేగంలు ఉన్నారు.

# జిహెచ్ఎంసి కమిషనర్ కు వినతి పత్రం అందించిన కార్పొరేటర్

మల్కాజిగిరి,డిసెంబర్ 20, (ప్రజా కలం ప్రతినిధి)



జిహెచ్ఎంసి కమిషనర్ ను వారి కార్యాలయంలో శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేసినట్లు మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని విష్ణుపురి ఎక్స్టెన్షన్ నాలా, సఫిల్గుడా వినాయకుని నిమజ్జనం చేసే ప్రదేశం లోతు విస్తరణకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు నిధులు వచ్చేలా చూడాలని వారికి మెమోరాండం అందించామని వారు దానికి స్పందించి త్వరలోనే మంజూరు చేసేందుకు హామీ ఇచ్చినట్లు చెప్పారు.

# గౌతమ్ నగర్ డివిజన్ లో నీటి ఎద్దడిని నివారించాలని జలమండలి ఎండి అశోక్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే,కార్పొరేటర్

మల్కాజిగిరి,డిసెంబర్20, (ప్రజా కలం ప్రతినిధి)



గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న మంచినీటి ఎద్దడి నివారించాలని కోరుతూ ఖైరతాబాద్ జలమండలి ఎండి అశోక్ రెడ్డిని మల్కాజిగిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి,గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్,జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, న్యూ వెంకటేశ్వర నగర్, బిహారి బస్తి తదితర ప్రాంతాలలో మహేంద్ర హిల్స్ రిజర్వాయర్ నుండి 2 మి: నీటిని రోజు విడిచి రోజు సరఫరా చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి నీటి సరఫరా మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## బోర్డు ఆధాయానికి గండి కొడుతున్న

# అక్రమ నిర్మాణాలు

## - పట్టించుకోని అధికారులు,అభివృద్ధికి తిరోధకాలు





హైదరాబాద్, డిసెంబర్ 20 (ప్రజాకలం ప్రతినిధి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో జోరుగా అక్రమ నిర్మాణాలు వెలుగుచూస్తున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడం నిర్మాణదారులు ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టారు. మరోవైపు బోర్డు నియమాలను తుంగలో తొక్కి బ్యాక్ లేకుండానే భవనాలు నిర్మిస్తున్నారు. నియోజికవర్గంలోని పలు కాలనీలో యదేశ్చగా నిర్మాణాలు సాగిస్తున్నా అధికారులు మాత్రం తమకేం పట్టనట్లు వ్యవహిస్తున్నారని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు.స్థానిక మహేంద్ర హిల్స్ లో వివిధ ప్రాంతాలు, కాలనీలు ,బలం రాయి సొసైటీ, శాంతినికేతన్ కాలనీ, రవి కోఆపరేటివ్ సొసైటీ,మారేడుపల్లోని పలు కాలనీలో అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయని అధికారులు గుర్తించినా కేవలం నోటీసులతో మాత్రమే సరిపెట్టుతున్నారు ప్రజలు చర్చించుకుంటున్నారు. నోటీలు జారీ చేసిన అధికారులు తమ పని పూర్తి చేసినట్లు సంబరాలు చేసుకుంటున్నారు. అంతకు మించి,ఏం చేయలేము అని చేతులెత్తేయంతో అక్రమ నిర్మాణదారులు తమపని తాము చేసుకుంటూ పోతున్నారు. ఇంత జరిగినా బోర్డు సీఈఓకు ఈ అక్రమ నిర్మాణాల పై అసలు సమాచారం ఉందా లేదా అన్న అనుమానం తలెత్తుతోంది. అధికారుల తీరు అలా ఉంటే అక్రమ నిర్మాణదారులు మాత్రం అధికారులు ఇచ్చిన నోటీస్ కి సమాధానం ఇస్తామని, లేదా కోర్టుకు వెల్లుతామని మొండిగా వ్యవహారిస్తున్నారు. వీటికి భిన్నంగా మరికొందరు అధికారులతో సంప్రదింపులు చేసుకొని రాజీ కుదుర్చుకుని నిర్మాణ ఫనులు యదావిదిగా సాగిస్తున్నారు.నిబంధనలు మీరి సెల్లార్లు ,పెంట్ హౌస్ లు , రోడ్లను ఆక్రమించి బాల్కానీలు నిర్మాణం చేయడంలో స్థానికంగా పెద్ద చర్చ సాగుతోంది. మహీంద్రా హిల్స్ , మారేడుపల్లో తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు నిమ్మకు నీరు ఎత్తకుండా వ్యవహిస్తున్నారని స్థానికులు చెప్పుకుంటున్నారు. ధనలక్ష్మి కాలనీ, బాలం రాయి కాలనీ, బలం రాయి సొసైటీ , త్రిమూర్తి కాలనీ, రవి కాలనీల్లో అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారిందని స్థానికులు ఆరోపించారు.భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే అధికారులు ఈ అక్రమ నిర్మాణాల పై కొరడాజులుపుతారా లేదా? బోర్డుకు రావల్సిన ఆధాయం అందేలా చూడాల్సిన బాధ్యతు వారి పై ఉందన్న బాధ్యతను మరిచిపోతే భవిష్యత్తులో బోర్డు పరిధిలో అభివృద్ధి సాగడం గండంగా మారనుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోర్డుకు ఆధాయంపెరిగిలా చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉంది.

# కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని టిపిటిఎఫ్ ప్రాతినిధ్యం

హైదరాబాద్, డిసెంబర్ 20 (ప్రజాకలం ప్రతినిధి): గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల సీఆర్టీలు తమ డిమాండ్ల కోసం నిరవధిక ధర్నాలు చేస్తున్నారు. వారి డిమాండ్ల సత్వర పరిష్కారానికై ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ ఈ రోజు డా బీ ఆర్ అంబేద్కర్ సచివాలయం లో శ్రీమతి ఎస్.లక్ష్మీబాయి ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి ,గిరిజన సంక్షేమ శాఖ గారికీ ప్రాతినిధ్యం చేయడం జరిగిందనీ టీ పీ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్ అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు వై. అశోక్ కుమార్, ఇంజమూరి రఘునందన్ లు పాల్గొన్నారు.

టిపిటిఎఫ్








Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com